Published from Kadapa PRGI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి:01 Vol.No.01 | సంచిక:290 Issue No.290 | గురువారం Thursday | అక్టోబరు 09, 2025 09 October 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :12 Pages 12 | వెల: 3 రూ Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

# ముందే చెప్పిన ప్రజాభూమి...

## పశ్చిమ నియోజకవర్గంలో పచ్చిగా దోచుకున్నారంటూ..




⌘ప్లాన్ ల ముసుగులో పైసలు దండుకున్నారనేది నిజమేనా ..?
⌘వీరి అవినీతి చూసి ఆ ఎమ్మెల్యే అవాక్కయ్యడా...!⌘వీరితోనే ప్రక్షాళన జరిగినట్లే నా...?
⌘ఏసిబి దాడుల కు భయపడి అర్ధరాత్రి ఆఫీస్ కు వచ్చే అధికారికి అంతా మాములేనా...!⌘ఈ ఇద్దరూ సరే..ఆ .ముగ్గురూ కరెక్ట్ నా ..
⌘బ్రోకర్ ల చేతిలో ప్లానింగ్ లు ఇక లేనట్లేనా...⌘అసత్యపు, అబద్ధాల వాయిస్ ల ఆటలు అడ్డు కట్ట పడతాయా...⌘
బదిలీ సరే అక్రమ నిర్మాణాల సంగతేమిటో...
⌘కార్పొరేటర్ కాసుల రెడ్డికి కాలం కలిసి రానట్లేనా...⌘డీసీపీ బోస్ నిర్లక్ష్యమే కారణమా...⌘కోట్లు కొల్లగొట్టినట్లు వస్తున్న ఆరోపణలలో నిజమెంత...⌘నిజాలు నిగ్గు తేల్చుతారా...నేల పాలు చేస్తారా....⌘మేడం... మేడమేనా...నేతాజీ దంతా నీతి గానే ఉన్నాయా..⌘ప్రసాదాల ప్రదీప్ పక్కాగా ప్లాన్ అమలు చేశాడా...⌘పిజిఆర్ ఎస్ ఫిర్యాదులు కూడా లెక్కచేయని వైనం..⌘వాట్సాఫ్ మెసేజ్ లతో ముగింపు సరిపోతుందా...⌘
ఫిర్యాదుల పై కమిషనర్ కలవర పడ్డట్లేనా...⌘చీఫ్ సిటీ ప్లానర్ చిర్రెత్తి పోయి నట్లేనా...
⌘దసరా మాముళ్ల దెబ్బ బాగా తగిలినట్లే నా...
⌘పూర్తి స్థాయి ప్రక్షాళన ఉంటుందా లేదా...?

(రామమోహన్ రెడ్డి)

"నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గి తోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్నిమారదు లోకం మారదు కాలందేవుడు దిగిరాని ఎవ్వరు ఏమయిపోని మారదు లోకం మారదు కాలం"అని సిరివెన్నెల సీతారామశాస్త్రి ఏనాడో చెప్పిన విదంగా ఒకసారి కాదు అనేక మార్లు అవినీతి అధికారులపై స్పందన పిర్యాదు చేసిన కూడా స్పందించని పట్టణ ప్రణాళిక శాఖ అధికారులకు ప్రజాగ్రహం ఎదురవ్వడం తో విధిలేని పరిస్థితులలో అవినీతి ని కప్పిపుచ్చుకునేందుకే ఓ రెండు అవినీతి తిమింగలాలను బదిలీ వేటు వేసి కంటి తుడుపు చర్యలు తీసుకున్నారు.ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం? నర జాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం! అన్నట్లు గా పట్టణ ప్రణాలిక విభాగంలో కొంత మంది అధికారుల అవినీతి కోకొల్లలు గా ఉందనే బహిరంగ విమర్శలు లేక పోలేదు. ఎల్పీసీ లేకుండా ఒక అవినీతి అనకొండ నాటి టీపీఓ గంధం ప్రసాద్ కు పవర్ ఫుల్ బాధ్యతలు కట్టబెట్టిన ఘన చరిత్ర ఉన్న బెజవాడ కార్పోరేషన్ పై ఎంత చెప్పిన అతిశయోక్తి కాదని పిస్తుంది.

కొంపలు కొల్లగొట్టి కోట్లు దోచుకున్నారనే బోలెడు విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో చీఫ్ సిటీ ప్లానర్ ప్రసాద్ పై ఓ ఎమ్మెల్యే పిర్యాదు తో బదిలీ వేటు వేశారు.గంధం అందరికీ అన్ని గోడలకు గంధం పూసి తనకు అండగా ఉన్న బ్రోకర్లకు బాగానే

మిగతా 2లో









## రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ పురస్కారం

స్టాకహోం : రసాయనశాస్త్రంలో మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్సలో పరిశోధనలకు గాను ఈ ఏడాది ముగ్గురికి నోబెల్ పురస్కారం వరించింది. సుసుము కిటగావా, రిచర్డ్ రాబ్సన్ మరియు ఒమర్ ఎం.యాఘికి నోబెల్ బహుమతిని ప్రదానం చేస్తున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ బుధవారం ప్రకటించింది. నోబెల్ బహుమతి గ్రహీతలు వాయువులు, ఇతర రసాయనాలు ప్రవహించే అతిపెద్ద ఖాళీలతో పరమాణు నిర్మాణాలను సృష్టించారు. ఈ మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స ఎడారిగాలి నుండి నీటిని సేకరించడానికి, కార్బన్‌డయాక్సైడ్‌ను సంగ్రహించడానికి, విషవాయువులను నిల్వ చేయడానికి లేదా రసాయన ప్రతిచర్యలను ఉత్ప్రేరీకరించేందుకు వినియోగించవచ్చు.


# బాసు... బాసే...

⌘నేరస్తుల గుండెల్లో సింహ స్వప్నం లా..⌘నేరస్థులూ.... తస్మాత్ జాగ్రత్తంటూ..⌘నేరం చేసాడా.. తప్పించుకోవాలనుకుంటే తుస్సే...⌘ఓ వైపు సి.సి.కెమెరాల నిడివి ఆధారంగా ⌘మరోవైపు సాంకేతిక పరిజ్ఞానం... సీఐ ల చురుకుతనం
⌘అతి తక్కువ సమయంలో ఎటువంటి ఆధారాలు లేని హత్య కేసును చేధించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు
⌘ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ అంటే భద్రత కాదు... భరోసా అంటూ..⌘కాదు కాదు నిరంతర పర్యవేక్షణ కూడా అంటూ...⌘అందుకే మొదటి సారి నగరాల నుండి గ్రామాల వరకు 100 శాతం సి.సి.కెమెరాల కవరేజ్ చేస్తూ..
⌘కీలక కేసును చేదించిన సిబ్బందికి ప్రశంసలలంటూ..
సీపీ ఎస్.వి.రాజ శేఖర బాబు



ప్రజాభూమి ప్రతినిధి ,విజయవాడ(క్రైం) బాసంటే బాసే... అప్రమత్తపై అలుపెరుగని పోరాటం.. అనుక్షణం ప్రజల భద్రత, నేరగాళ్ల పాలిట సింహ స్వప్నం లా...తప్పు చేసిన వాడు ఎవరైన సరే శిక్ష తప్పదంటూ వెకిలి నకిలీ గాళ్ల వెన్నులో వణుకు పుట్టిస్తూ ,సోషియల్ మీడియా వేదిక సభ్య సమాజానికి హానీ చేసే వారి పై సంకెళ్ళు పడతాయనే భయం కలిగిస్తూ శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతూ ఎన్నో క్లిష్టమైన కేసులని ఛేదించిన బెజవాడ సీపీ సాబ్ కి సలాం అంటున్నారు స్థానిక ప్రజలు..ఎస్.వి.రాజ శేఖర బాబు ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ప్రజల భద్రతను బలోపేతం చేయడం, ప్రజలలో పోలీసులపై విశ్వాసాన్ని పెంపొందించడం, మరియు ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించి శాంతి భద్రతలను పరిరక్షించడం మొదలైనవి ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ యొక్క ప్రధాన లక్ష్యంగా, ప్రజల మేలును ఎల్లప్పుడూ ప్రాధాన్యంగా తీసుకొని, సురక్షితమైన మరియు శాంతిమయమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలనే సదుద్దేశంతో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ పలు కీలకమైన సంస్కరణలు చేసినారు.

మిగతా 2లో



# దేశ చరిత్రలో ఏపీకి అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఆకర్షించింది. అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా లిమిటెడ్ విశాఖలో ఏర్పాటు చేయనుంది.

మిగతా 2లో

⌘రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటు
⌘రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు 11వ ఎస్ఐపీబీ ఆమోదం⌘26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు⌘మెగా ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారులను నియమించాలని నిర్ణయం⌘
సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు
⌘ఇప్పటి వరకూ 11 ఎస్ఐపీబీల ద్వారా రూ.7.07 లక్షల కోట్లు పెట్టుబడులు
⌘6.20 లక్షల ఉద్యోగ అవకాశాలు



## దేశంలో 1GB డేటా ఖరీదు ఒక కప్పు ఛాయ్ కంటే తక్కువ: ప్రధాని మోదీ

దేశంలో మొబైల్ తయారీ రంగం దశాబ్ద కాలం నుంచి ప్రత్యక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. మొబైల్ ఫోన్ల తయారీలో 28రెట్లు, ఎగుమతుల్లో 127 రెట్లు వృద్ధి నమోదైనట్లు చెప్పారు. దిల్లీలో ఇండియా మొబైల్ కాంగ్రెస్‌ను ప్రారంభించిన అనంతరం ప్రసంగించిన ప్రధాని మోదీ, దేశంలో 1GB వైర్‌లెస్ డేటా ఖరీదు ఒక కప్పు తేనీరు కంటే తక్కువ అని చెప్పారు. ఎలక్ట్రానిక్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి, నవీకరణకు, మేక్ ఇన్ ఇండియాకు ఇదే మంచి తరుణమని ప్రధాని మోదీ పెట్టుబడిదారులకు పిలుపు నిచ్చారు. పెట్టుబడులకు అనుకూల దేశమనే పేరు రావటానికి సులభతర వాణిజ్య విధానాలు దోహదం చేశాయని ప్రధాని మోదీ చెప్పారు.

మిగతా 2లో




# తిరుపతిలో మద్యం మోత...

### తిరుపతి బస్టాండ్ ఎదుటే 24/7 యాలమూరి బార్‌లో విచ్చలవిడిగా మద్యం విందు

### యువత కత్తులు తిప్పుతున్న దుస్థితి

తురక అమర్నాథ్,ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి

తిరుపతి... దేవతల నగరం పుణ్యక్షేత్రం... ఇక్కడ భక్తి సువాసన పరచుకోవాలి కానీ ఇప్పుడు మద్యం వాసన దుర్వాసనగా మారుతోంది భక్తి నగరం పాపాల పుట్టగా మారిపోతుందన్న వాస్తవం ప్రజల్లో ఆందోళన రేపుతోంది.

**బస్టాండ్ ఎదుటే బార్...**

తిరుపతి బస్టాండ్ గుండె ప్రాంతంలో ఉన్న యాలమూరి బార్ అండ్ రెస్టారెంట్ (24/7) లో మద్యం విక్రయాలు 24 గంటలూ సాగుతున్నాయి.సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకూ కాకుండా, ఇప్పుడు ఉదయం నుంచే గ్లాసులు మోగుతున్నాయి.ఎవరూ ప్రశ్నించని స్వేచ్ఛ, ఎటువంటి ఆంక్షలు లేని వాతావరణం తిరుపతిలో మద్యం విందుకు కొత్త ఊపిరినిచ్చింది.

తాగిన యువకుల అల్లర్లు ... ప్రజలకు భయం బార్ చుట్టుపక్కల ప్రతి సాయంత్రం యువకులు గుంపులుగా చేరి తాగుతున్నారు.తాగి రోడ్డుపై గొడవలు, దుర్వచనాలు, కత్తులు తిప్పడం వంటి ఘటనలు పెరిగిపోతున్నాయి.

మిగతా 2లో





# అనకాపల్లిలోని గౌరీ గ్రంథాలయంలో సీబీసీ

- విశాఖపట్నం ఆధ్వర్యంలో "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి, అనకాపల్లి: అనకాపల్లిలోని గౌరీ గ్రంథాలయంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ – విశాఖపట్నం ఫీల్డ్ ఆఫీస్ "స్వచ్ఛత హీ సేవ-2025" అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించింది. "స్వచ్ఛోత్సవ్" థీమ్‌కు అనుగుణంగా చేపట్టిన ఈ కార్యక్రమం స్వచ్ఛ భారత్ మిషన్ను ప్రోత్సహిస్తూ, జీరో-వేస్ట్ అలవాట్లు, సామూహిక శానిటేషన్ పై అవగాహన కల్పించింది.గౌరీ గ్రంథాలయాన్ని సందర్శించే పాఠకులు, సభ్యులను ఉద్దేశించి సిబిసి డైరెక్టర్ పి. రత్నాకర్ మాట్లాడారు. "స్వచ్ఛత హి సేవ కేవలం ఒక ప్రచారం కాదు, ఇది మన భవిష్యత్తు తరాలకు శుభ్రమైన, పచ్చదనంతో కూడిన దేశాన్ని అందించే ఒక ప్రమాణం. అనకాపల్లిలో జరిగే ఈ విధమైన కార్యక్రమాలు, ప్రతి చిన్న శుభ్రతా చర్య కూడా స్వచ్ఛ భారత్

మిగతా 2లో

# ప్రజాభూమి

గురువారం ,అక్టోబరు 09, 2025




# సంపాదకీయం

## జూబ్లీహిల్స్ టీడీపీ ఓటర్లు ఎవరికి జైకొడతారు?

తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయకూడదని టీడీపీ నిర్ణయించడంతో సరికొత్త చర్చ మొదలైంది. ఈ నియోజకవర్గంలో టీడీపీ ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపుతారనేది ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగుతోంది. వచ్చే నెల 11న జరిగే ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని తెలంగాణ టీడీపీ తొలుత ఉత్సాహం ప్రదర్శించింది. అయితే కేడర్ సన్నద్ధంగా లేరన్న కారణంగా ఈ ఎన్నికకు దూరంగా ఉండాలని టీడీపీ అధినేత చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మంగళవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో తెలంగాణ టీడీపీ నేతలు సమావేశమయ్యారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో పట్టుకోల్పోతూ వస్తున్న టీడీపీ.. మళ్లీ పుంజుకోవాలనే ఆలోచనపై పెద్దగా ఆసక్తి చూపడం లేదని తాజా నిర్ణయంతో స్పష్టమైందని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఇప్పటికీ రాష్ట్రంలో టీడీపీకి బలమైన కేడర్ ఉంది. ఆ పార్టీ సానుభూతిపరుల ఓట్లు కొన్ని నియోజకవర్గాల్లో గెలుపోటములను ప్రభావితం చేస్తాయన్న అంచనాలు ఉన్నాయి. అయితే టీడీపీ సొంతంగా పోటీ చేసి గెలిచే పరిస్థితి లేకపోవడం, ఆ పార్టీతో పొత్తు పెట్టుకోడానికి ఇతర పార్టీలు సాహసించలేని పరిస్థితులు ఉండటంతో ఒంటరి పోటీ సరైన నిర్ణయం కాదని టీడీపీ అధినేత చంద్రబాబు డిసైడ్ అయ్యారని అంటున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ సానుభూతిపరుల ఓట్లు ఎటువైపు మళ్లుతాయనే చర్చ ప్రధానంగా జరుగుతోంది.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో టీడీపీకి బలమైన ఓటు బ్యాంకు ఉన్నట్లు గత ఎన్నికలు నిరూపిస్తున్నాయి. 2014లో జరిగిన ఎన్నికల్లో ఈ స్థానాన్ని బీజేపీ మద్దతుతో టీడీపీ గెలుచుకుంది. ఆ తర్వాత పరిణామాలతో టీడీపీ రాష్ట్రవ్యాప్తంగా బలహీనపడగా, జూబ్లీహిల్స్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



బీఆర్ఎస్ లో చేరిపోయారు. ఇక 2018, 2023 ఎన్నికల్లో ఆయన బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలిచారు. అయితే మాగంటి గోపీనాథ్ మూడుసార్లు ఈ నియోజకవర్గం నుంచి గెలవడానికి టీడీపీ సానుభూతిపరుల ఓట్లు, కమ్మ సామాజికవర్గం మద్దతు కీలకంగా చెబుతున్నారు. టీడీపీకి వెన్నుదన్నుగా నిలిచే కమ్మ సామాజికవర్గం ఈ నియోజకవర్గంలో ప్రభావం చూపే సంఖ్యలో ఉండటంతో వీరి ఓట్లు ఇప్పుడు నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం ఉందంటున్నారు.

టీడీపీ పోటీ చేయకపోవడం, తమ అభిమాన నేత మాగంటి గోపీనాథ్ మరణంతో వారి ఓట్లు ఎటు మళ్లుతాయనేది ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. మాగంటి భార్య సునీత బీఆర్ఎస్ అభ్యర్థిగడా పోటీ చేస్తుండటంతో సానుభూతితో ఆమెకు మద్దతుగా నిలుస్తారా? లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉన్న సానుకూలతతో అటు వైపు మొగ్గుతారా? అన్న సందిగ్ధత నెలకొంది. ఏపీలో బీజేపీ తో పొత్తు ఉండటం వల్ల చివరి నిమిషంలో బీజేపీ అభ్యర్థికి పార్టీ మద్దతు ప్రకటిస్తే అటు వైపు నిలిచే అవకాశం ఉందా? అన్న చర్చ జరుగుతోంది.

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటిలానే టీడీపీ పోటీకి దూరంగా ఉండిపోయింది. ఎన్నికల ప్రచారంలో ఎక్కడా కనిపించని ఆ పార్టీ జెండాలు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయోత్సవంలో రెపరెపలాడాయి. జూబ్లీహిల్స్ లో రేవంత్ రెడ్డి నివాసం నుంచి గాంధీ భవన్ వరకు జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ జెండాలతోపాటు టీడీపీ పతాకం రెపరెపలాడింది. దీంతో ఈ ఎన్నికల్లో టీడీపీ ఓటర్లు ఎటువైపు అన్న ప్రశ్న అందరినీ తొలిచేస్తోంది.

## అనకాపల్లిలోని గౌరీ గ్రంథాలయంలో సీబీసీ

మొదటిపేజీ తరువాయి

లక్ష్యానికి ఎంత ఉపయోగకరమో గుర్తు చేస్తాయి." అని అన్నారు. గ్రంథాలయం పరిసరాలను శుభ్రంగా ఉంచి సానుకూల వాతావరణాన్ని సృష్టించమని పాఠకులకు, సభ్యులకు పిలుపునిచ్చారు. పుస్తక పఠనం లాగా, శుభ్రత, పరిశుభ్రమైన అలవాట్లు.. శారీరక, మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని తెలిపారు. సెక్రటరీ కే. వెంకట రమణ, గౌరీ గ్రంథాలయం సాధారణ పౌరులకు, విద్యార్థులకు అందించే సేవలను వివరించారు.ప్రెసిడెంట్ బి. రమణాజీ; స్థానిక టీచర్ ఎ. వెంకట రామచంద్రరావ్, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు ఈ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. సిబిసి సీఎఫ్ ఓ శ్రీరామ్ మూర్తి కండాలా గ్రంథాలయం పాఠకులు, విద్యార్థులతో స్వచ్ఛత ప్రమాణం చేయించారు. తర్వాత సిబిసి అధికారులు, వాలంటీర్లు గ్రంథాలయం పరిసరాల్లో చెత్తను తొలగించడం, వ్యర్థాలను వేరు చేయడం, ప్రాంగణాన్ని సుందరీకరించడం వంటి శుభ్రత కార్యకలాపాలను నిర్వహించారు. అలాగే, సిబిసి అధికారులు విశాఖపట్నం ఆల్ ఇండియా రేడియో కార్యాలయ ప్రాంగణంలో "అమ్మ పేరుతో ఒక చెట్టు" కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.

## ముందే చెప్పిన ప్రజాభూమి...

మొదటిపేజీ తరువాయి

సరిపెట్టి కార్పొరేటర్ కిరికిరి రెడ్డి తో కాసుల బేరం కుదుర్చుకుని చివరికి కండువా కప్పుకుని పదవి విరమణ చేయగా ఆ స్థానంలో ఆ గంధం అత్యంత ప్రియ శిష్యుడుగా అనోట ఈ నోట చెప్పుకుంటున్న మురళీగౌడ్ ను తాడిగడప మున్సిపాలిటి తట్టుకోలేక బెజవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోకి బదిలీ చేసింది ప్రభుత్వం. ఇంకేముంది నీవు నేర్పిన విద్యేగా నీరజాక్ష అని పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న కొత్త గోడలకు పాత గోడలకు గురువు మిగిల్చిన గంధం పూస్తూ వసంతం తో వసంతాలు జరుపుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గురువు శిష్యుడు కలిసి ఓ మేడ పక్కన మేడ కు అనుమతుల విషయం లో అక్ష రాల లక్షలు దోచుకుని దాచుకుని చివరికి ఆ బిల్డింగ్ యాజమాని ఎందుకురా ఈ కట్టడమని కన్నీరు మున్నీరు కారుస్తుంటే ఓ కార్పొరేటర్ పేరు చెప్పి బ్రోకర్ భార్గవ్ గాడు లచ్చలు దండుకుని దాచిపెట్టుకున్న సంగతి ఆలస్యంగా వెలుగుచూసింది. ఇలా ఒకటి కాదు రెండు కాదు దర్గా భూముల్లో షేడ్ ల నిర్మాణాల లో కార్పొరేటర్ కిరికిరి రెడ్డి ఓ వైపు ఈ నీతిలేని అధికారులు ఓ వైపు ఐరన్ యార్డ్ లలో సహా ఇంటి యజమానులను పీల్చిపిప్పి చేస్తుండ డంతో చిర్రెత్తి న ప్రజలు స్పందనకు క్యూ కట్టడం,స్థానిక ఎమ్మెల్యే సుజనా, ఎమ్మెల్యే కార్యాల కార్యదర్శి శ్రీధర్ కు పెద్ద సమస్య గా మారినట్లు ఉండటం తో ఇక వీరిపై చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.అయితే ఈ అవినీతి అధికారుల తీరు ఎండగట్టే ప్రయత్నం ఎవరూ చేసిన నాలుగో స్తంభానికి నిలువెత్తు నిదర్శనం అన్నట్టు అసత్యపు,అబద్ధాల వాయిస్ లు అట్లే ఎగిసిపడి సిగ్గులేని రాతలు నిస్సిగ్గుగా రాసి పైశాచిక ఆనందం పొందుతూ బ్రోకర్ భార్గవ్ గాడి పంచన చేరి పనికిరాని పనులు చేసే ఒక ప్రత్యేక వ్యవస్థ కూడా అక్కడ ఏర్పాటు చేసుకోవడం జరిగిందనేది జగమేరిగిన సత్యం. ఇవన్నీ చూసి చూసి విసిగి వేసారిన కూటమి నాయకులు మురళీ గౌడ్ అనే అధికారి పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తూ అనేక నిర్మాణాలు వద్ద కోట్ల రూపాయలు వసూళ్ళు చేశారని కూటమి ఎమ్మెల్యే దృష్టిలో పెట్టగా ఎమ్మెల్యే సైతం తన నియోజకవర్గంలో అవినీతికి పాల్పడితే ఊరుకునేది లేదని కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులకు వివరించినట్లు సమాచారం. తన నియోజకవర్గంలో టౌన్ ప్లానింగ్ అధికారులు గా పనిచేస్తున్న బిల్డింగు ఇన్స్పెక్టర్ మురళి గౌడ్, ఇన్చార్జి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ వసంత్ ఇద్దరు వ్యక్తులు కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడ్డారని ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారని నియోజకవర్గంలో ప్రచారం జరుగుతోంది. స్థానిక ఎమ్మెల్యే అయితే అక్రమాలు సహించేదే లేదని టౌన్ ప్లానింగ్ అధికారులకు వివరించారు, దీంతో మురళి గౌడ్, వసంత్ లపై ఎమ్మెల్యే అసంతృప్తిగా ఉన్నారని కూటమి నేతలు సైతం డిసిపి బోస్ కు ఫిర్యాదు చేశారు. డిసిపి బోస్ వారిపై చర్యలు తీసుకోకుండా ఈ వ్యవహారంలో మౌనంగా ఉండిపోయారని కూటమి నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారుల కు వారిపై చర్యలు తీసుకోనేల గట్టిగానే చెప్పినట్లు సమాచారం. కూటమి నాయకుల అసంతృప్తితో పశ్చిమ నియోజకవర్గంలో ప్రక్షాళన మొదలై బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మురళి గౌడ్, ఇన్చార్జి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ వసంత్ లపై వేటు వేశారని కూటమి ఎమ్మెల్యే సుజనాచౌదరి కి,ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి శ్రీధర్ కి అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వీరితో పాటు డీసీపీ బోస్, ఇంకొంత మంది కింది స్థాయి అధికారులపై బదిలీ వేటునా లేక అంత కంటే ఎక్కువ చర్యలు ఉంటాయా అన్నది ఆ నియోజకవర్గ పరిధిలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది

## బాసు... బాసే...

మొదటిపేజీ తరువాయి

ఈ కృషిలో భాగంగా ...... 1. E-Pahara, 2. Cyber citizens, 3. AsTram, 4. Victim compensation, 5. Cloud Petrol's, 6. Traffic Ambassadors, 7. Falcon, 8. Cheruva, 9. సురక్షా, 10. సురక్షా డివైస్ మొదలగు కార్యక్రమాలతో ప్రజలకు విశేష సేవలనిస్తుంది ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్. ఈ క్రమంలో నగరంలో ప్రజల భద్రత కోసం "సురక్షా" అనే పేరుతో, ఫర్ సేఫ్ నెయిబర్‌హుడ్ అనే కమ్యూనిటీ పోలీసింగ్ ఏర్పాటు చేసి ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ పరిధిలో 321 గ్రామాలు, 20 మండలాలు, 4 మునిసిపాలిటీలు, ఒక నగరపాలక సంస్థ, 64 వార్డులు మొత్తం 1211 చ.కిలోమీటర్లు అంతా నిరంతర సి.సి.కెమెరాల పర్యవేక్షణ అయ్యేవిధంగా సుమారు 10 వేల సి.సి.కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మధ్య కాలంలో జరిగిన పలు నేరాలను అతి తక్కువ సమయంలో సి.సి. కెమెరాల నిడివి ద్వారా వారిని గుర్తించి ఆధునిక టెక్నాలజీ ఆదరంగా చేసుకుని వారి కధలికలపై నిఘా ఏర్పాటు చేసి అదుపులోనికి తీసుకుని అరెస్టు చేయడం జరుగు తుంది. ఈ క్రమంలో ఈ నెల ఒకటవ తేదీ సాయంత్రం 04:00 గంటల సమయం లోగొల్లపూడిలోని బొమ్మసాని సుబ్బారావు నగర్ వద్ద మురుగునీటిలో రెండు చేతులు, రెండు కాళ్లు, తల లేని కేవలం ఒక మొండెం భాగం మాత్రమే ఉన్న మహిళ మృతదేహం ఉన్నదని సమాచా రంపై భవానిపురం పోలీసు వారు అనుమానాస్పద మృతి క్రింద కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించారు. సదరు ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసు కమిషనర్ పశ్చిమ జోన్ ఏ.డి.సి.పి. గుణ్ణం రామకృష్ణ మరియు ఏ.సి.పి. దుర్గా రావు పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించి, చుట్టుపక్కల విచారించారు. ఈ క్రమంలో పొత్తూరి విజయ లక్ష్మి (వయసు 70 సం.), చిట్టినగర్‌లోని సాయిరాం థియేటర్ సమీపంలోని వాసవి కళ్యాణ మండపం నకు వెళ్ళి ఇంటికి తిరిగి రాలేదని వచ్చిన సమాచారం మేరకు అక్కడ పోలీసు వారు ఏర్పాటు చేసిన సి.సి.కెమెరాలను పరిశీలించి సదరు మహిళను ఒక వ్యక్తి బైక్ పై తీసుకు వెళ్ళినట్లు గుర్తించి సదరు వ్యక్తి ఇంటి సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలించగా, మృతురాలిని 30.09.2025 తేదీ సాయంత్రం 04.00 గంటల సమ యంలో ఇంటి లోపలికి తీసుకువెళ్లినట్లు, అప్పటి నుండి మృతురాలు తిరిగి రానట్లు, తరువాత ముద్దాయిలు వంకధార హను మాన్ జి సుబ్రహ్మణ్యం మరియు అతని కుమారుడు వంకధార లక్ష్మీ నరసింహస్వామి పలుమార్లు ఇంటి నుండి బ్యాగులతో బయటకు వచ్చి బండిపై వెళ్ళినట్టు గుర్తించి వారిని అదుపులోనికి తీసుకుని విచారించి వారిని అరెస్టు చేయడం జరిగింది. అతి తక్కువ సమయంలో నేరస్థుడు తప్పించుకోకుండా పక్కా ఆధారాలతో ఈ హత్య కేసును ఛేధించడంలో కీలకంగా వ్యవహరించిన అధికారులను మరియు సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అభినంధించారు. ఈ సంధర్భంగా నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ... నగరంలో నేరం చేసి తప్పించుకోలేరు. ఎవ్వరూ చూడటం లేదుకదా నేరం చేసేశాము తప్పించుకున్నాము అంటే పొరపాటే, నగరంలో ప్రతి వీధిలో సి.సి.కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. సి.సి.కెమెరాలు చూస్తూనే ఉంటాయి, నేరస్తులు ఎవ్వరినీ వదిలేది లేదని, అదునాతన టెక్నాలజీని ఉపయోగించి స్మార్ట్ గా వ్యవహరిస్తూ పక్కా ఆధారాలతో నేరాలను ఛేధించి నిందితులను అరెస్టు చేసి శిక్ష పడే విధంగా చేయడం జరుగుతుంది. ప్రజల పట్ల పూర్తి బాధ్యత తో పోలీసు శాఖ పని చేస్తుందని పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు సీపీ తెలియజేశారు.

## తిరుపతిలో మద్యం మోత...

మొదటిపేజీ తరువాయి

మేము సాయంత్రం తర్వాత బయటకి రావడానికి కూడా భయపడిపోతున్నాం అని పక్కదుకాణాల యజమానులు వాపోతున్నారు.భక్తులతో నిండిపోవాల్సిన నగరం ఇప్పుడు మద్యం మత్తుతో ముంచెత్తబడుతోంది.

**ఈస్ట్ పోలీస్ స్టేషన్ కళ్లముందే...?:**అతి విచిత్రమేమిటంటే ఆ బార్‌కు అతి దగ్గరలోనే ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఉందిఅయినా పోలీసులు తెలిసి తెలియనట్టు, నిమ్మకు నీరు ఎత్తినట్టు.ప్రవర్తిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రజలు ఆశ్చర్యపోతున్నారు ఇంత బహిరంగంగా జరిగే అక్రమాలకు పోలీసులు ఎందుకు మౌనంగా ఉన్నారు అని ప్రశ్నిస్తున్నారు .

**అధికారుల నిర్లక్ష్యం, భక్తుల ఆవేదన:**తిరుపతి పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులే ఇప్పుడు నిర్లక్ష్య వైఖరిచూపుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు.భక్తుల ఆశ్రయం అయిన తిరుపతిలో ఇలా అక్రమ బార్ కార్యకలాపాలు సాగడం ఆందోళన కలిగిస్తోంది. ఇది దేవాలయ నగరమా లేక మద్యం మయం నగరమా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

**తిరుపతి పవిత్రతను కాపాడండి :** ప్రజల విజ్ఞప్తిప్రజలు ఒక్కసారిగా మేల్కొంటున్నారు.పవిత్ర నగర ప్రతిష్టను నిలబెట్టడానికి బార్లపై చర్యలు తీసుకోవాలని, అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.. తిరుపతి పవిత్రతను కాపాడండి... దేవాలయ నగర గౌరవాన్ని కాపాడండి అని ప్రజల కేకలు మార్మోగుతున్నాయి.

## దేశంలో 1GB డేటా ఖరీదు ఒక కప్పు ఛాయ్ కంటే తక్కువ

మొదటిపేజీ తరువాయి

"ప్రభుత్వ మద్దతుతో భారత్‌లోని పరిశ్రమలు, స్టార్టప్‌లు అనేక రంగాల్లో కలిసి పనిచేస్తున్నాయి. ప్రతి రంగంలోనూ భారత్ దూసుకుపోతోంది. అభివృద్ధి, ఇన్నోవేషన్‌కు భారత్ వేదికగా నిలిచింది. భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి, నవీకరణకు, మేక్ ఇన్ ఇండియాకు ఇదే మంచి తరుణం. సెమీకండక్టర్ల ఉత్పత్తి, మొబైల్ టెక్నాలజీ, స్టార్టప్ ఇలా ప్రతి రంగంలో భారత్ ముందుకుపోతోంది. కొన్ని రోజుల క్రితం భారత్‌లో రూపొందించిన 4జీ టెక్నాలజీని లాంచ్ చేశాం. ఫలితంగా ఈ సాంకేతికత కలిగిన ప్రపంచంలోని ఐదు దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచింది. ఆత్మ నిర్భరత, సాంకేతిక స్వాతంత్ర్యం దిశగా అడుగులు వేశాం. 4జీ, 5జీ సాంకేతికతతో దేశంలోని ప్రతి ఒక్కరికి నిరంతరాయ ఇంటర్నెట్ కనెక్టివిటీని అందిస్తాం" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## దేశ చరిత్రలో ఏపీకి అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి

మొదటిపేజీ తరువాయి

రూ.87,520 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ డేటా సెంటర్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన 11వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. విశాఖలోని తర్లువాడ, అడవివరం, అచ్యుతాపురం సమీపంలోని రాంబిల్లి వద్ద మూడు క్యాంపస్‌లలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. విశాఖకు రానున్న కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు అనుసంధా నంగా ఈ క్యాంపస్‌లు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్టుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల ద్వారా రూ.1, 14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 67,218 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. దాదాపు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశం..ఇంధన రంగంతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఏరో స్పేస్, ఆటోమొబైల్ మాన్యుఫాక్చరింగ్ రంగాలతో పాటు పర్యాటకానికి ఊతం ఇచ్చేలా ఆతిథ్య రంగానికి చెందిన ప్రాజెక్టులకు ఆమోదాన్ని తెలియచేసింది. రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ద్వారా దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఏపీకి సాధించటంపై ఐటీ శాఖామంత్రి నారా లోకేష్‌కు ముఖ్య మంత్రి, మంత్రులు అభినందనలు తెలియచేశారు. క్వాంటం వ్యాలీ తరహాలోనే డేటా సెంటర్లు ఏపీకి టెక్నాలజీ గేమ్ ఛేంజర్‌గా మారతాయని అన్నారు. కేవలం 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తు న్నాయని సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. డేటా సెంటర్లతో ఓ ఎకో సిస్టం వస్తోందని.. విశాఖ నగరం తదుపరి స్థాయి ఏఐ సిటీగా మారుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యుత్ తక్కువ ధరకు అందిస్తే ఐటీ రంగానికి మేలు జరుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకూ జరిగిన 11 ఎస్ఐపీబీల ద్వారా రూ.7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 6.20 లక్షల మందికి నేరుగా ఉద్యోగాలు దక్కనున్నాయి.

ప్రాంతాల వారీగా పారిశ్రామిక ప్రాజెక్టుల అభివృద్ధి

క్వాంటం వ్యాలీ తరహాలోనే రాష్ట్రానికి వస్తున్న ఈ డేటా సెంటర్లు టెక్నాలజీ రంగంలో కీలక మలుపు అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. విశాఖ పారిశ్రామిక అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎకనమిక్ కారిడార్ తరహాలోనే రాయలసీమకూ ఓ ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందని ఐటీ శాఖ మంత్రి లోకేష్ ప్రతిపాదించారు. ఆమేరకు మూడు ప్రాంతాలను పారిశ్రామిక జోన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. తూర్పు గోదావరి నుంచి శ్రీకాకుళం వరకూ విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను ఏర్పాటు చేస్తున్నామని అదే తరహాలో అమరావతి కేంద్రంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి నుంచి ప్రకాశం వరకూ ఒక ఆర్ధిక ప్రగతి రీజియన్‌ను, నెల్లూరు, రాయలసీమ జిల్లాలతో మరో ఎకనామిక్ డెవలప్మెంట్ రీజియన్లను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. ప్రస్తుతం రాయలసీమ ప్రాంతంలో ఏరో స్పేస్, ఎలక్ట్రా నిక్స్ , డ్రోన్ సిటీలతో పాటు ఆటోమొబైల్ కారి డా ర్లు అభివృద్ధి అవుతున్నాయని సీఎం అన్నారు. వీటితో పాటు ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉన్న రాయలసీమ ఆగ్రో ప్రాసెసింగ్ హబ్‌గా మారుతోందని త్వరలోనే ప్రపంచ ప్రసిద్ధి చెందిన కేంద్రంగా ఈ ప్రాంతం మారు తుం దని అన్నారు. అమరావతి రాజధాని నగ రం క్వాంటం వ్యాలీతో నాలెడ్జి ఎకానమీ కేంద్రంగా మారుతుందని సీఎం అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లును కూడా అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా తయారు చేయాలని.. దీని కోసం ల్యాండ్ బ్యాంక్‌ను సిద్ధం చేసుకుని ప్రాజెక్టులను ఆహ్వానించాలని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు వచ్చినా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అభివృద్ధిని ఎవరు అడ్డుకున్నా ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక ప్రాజెక్టులను రైల్వే లైన్‌కు కూడా అనుసంధానిస్తే లాజిస్టిక్స్ వ్యయం తగ్గి ఆయా ప్రాజె క్టులకు ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో విలువ జోడింపుపైనా దృష్టి పెట్టాలని అన్నారు. అలాగే ఆతిథ్య రంగానికి చెందిన ప్రాజెక్టుల పైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టి పర్యాటకులకు నాణ్య మైన వసతి లభించేలా చూడాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న వివిధ కేటగిరీల హోటళ్లకు అనుబంధంగా ఎకో సిస్టం కూడా వచ్చేలా చూడాలని సూచించారు. తిరుపతిలో ఉన్న కలినరీ ఇనిస్టిట్యూట్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా హోదా పెంచి వివిధ సంస్థలను అనుసంధానించాలని పేర్కొన్నారు. కూచిపూడి, థింసా లాంటి సంప్రదాయాలతో పాటు వివిధ ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేసే అంశంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటీవల విజయం సాధించిన విజయవాడ ఉత్సవ్ తరహాలోనే విశాఖ, రాజమహేంద్రవరం లాంటి చోట్ల కూడా ఉత్సవ ్లను నిర్వహించాలని సూచించారు.

మెగా పారిశ్రామిక ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు

అమెరికాలో వర్జీనియా నగరం డేటా వ్యాలీగా ఉందని.. ప్రస్తుతం విశాఖ కూడా రైడెన్, గూగుల్ ప్రాజెక్టులతో డేటా వ్యాలీగా రూపొందుతుందని ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి వివరించారు. టీసీఎస్ సంస్థ కూడా ఇక్కడ త్వరలోనే క్యాంపస్‌ను ప్రారంభించనుందని.. ఒక్క విశాఖ నగరం లోనే 5 లక్షల మందికి ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం.. ఐటీ సంస్థల్లు, అందులో పనిచేసే ఉద్యోగులకు హౌసింగ్‌తో పాటు రహదారులు, ఇతర మౌలిక వసతులు ఉండేలా ప్రణాళికలు చేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్‌తో స్థానిక టౌన్ షిప్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. అనకాపల్లి నుంచి విజయనగరం వరకూ ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. వీటితో పాటు 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఉద్యోగాలు చేసుకునే అవకాశం కల్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రామాయపట్నం సమీపంలో వస్తున్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీతో పాటు ఆర్సెలార్ మిట్టల్, రైడెన్ డేటా సెంటర్ లాంటి భారీ ప్రాజెక్టులు ప్రారంభం అయ్యే వరకూ పర్యవేక్షణ చేసేలా ప్రత్యేక అధికారులను నియమించాలని అన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులకు లాజిస్టిక్స్‌ను ఇంటిగ్రేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని పారిశ్రామిక ప్రాంతాలు, నీటి సరఫరా, వినియోగం లాంటి అంశాలపై మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. 2028 నాటికల్లా జిందాల్ స్టీల్ ప్లాంట్ పూర్తి చేసేలా చూడాలని సీఎం పరిశ్రమల శాఖను ఆదేశించారు. ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, అనగాని సత్యప్రసాద్‌తో పాటు సీఎస్ కె.విజయానంద్, పరిశ్రమలు, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పర్యాటకం, ఆర్థికశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు

## ముదునూరి ప్రసాదరాజు కుమారుడి వివాహ వేడుకకు హాజరైన వైయస్ జగన్



భీమవరం ప్రజా భూమి బ్యూరో

నరసాపురం వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు కుమారుడి వివాహ వేడుకకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు.భీమవరం పెదఅమిరం శ్రీ రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు దివ్య, కృష్ణంరాజులకు వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. నిడదవోలు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి

ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డిఎస్పి కెవివిఎస్వి ప్రసాద్ యొక్క ఆదేశాలపై పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ యొక్క ఆధ్వర్యంలో పెదపాడు ఎస్ఐ కట్టా శారదా సతీష్,సిబ్బంది తో కలిసి పెదపాడు గవర్నమెంట్ హై స్కూల్ లో చట్టల పట్ల, సైబర్ నేరాలకు శక్తి యాప్ ను గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమును నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెదపాడు ఎస్ఐ కట్టా శారద సతీష్ మాట్లాడుతూ మారుతున్న చట్టాలను గురించి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ కలిగి ఉండడం వలన సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్న విధానాలను గురించి ప్రజలకు అవగాహనను కల్పించి ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి ఫోన్ చేసి సమాచారం తెలియజేసిన యెడల ప్రజలకు సహాయ సహకారాలనుఅందిస్తారని తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా అపరిచిత వ్యక్తులతో పరిచయాలు మంచివి కాదని ఎదుటివారిని వద్ద నుండి వచ్చే లింకులను గాని మెసేజ్లను గాని ఓపెన్ చేయరాదన్నారు.గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ను గురించి విద్యార్థినిలకు అవగాహనను కలిపి కల్పించారు.ఆపద సమయంలో డయల్ 112 కు సమాచారం అందించాలని సమాచారం అందించిన 10 నిమిషాల వ్యవధిలో పోలీసు వారి యొక్క సహాయ సహకారాలు అందిస్తారని, విద్యార్థులు వారి చుట్టూ ప్రక్కల జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు గురించి ఏలూరు కంట్రోల్ రూమ్ 8332959175 కు గాని 9550351100 వాట్స్ అప్ నెంబరు సమాచారాన్ని తెలియ చేయాలని తెలిపిన పెదపాడు ఎస్ఐ కట్టా శారద సతీష్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల ధ్రువీకరణ కోసం చిన్నారి నిరవధిక నిరాహార దీక్ష

### రెండవ రోజుకి చేరుకున్నకుంజా ప్రణీత్ నిరాహార దీక్ష.




ప్రజాభూమి, బుట్టాయగూడెం:

తాను ఏ కులానికి చెందుతానో తెలియక, సమాజంలో తన ఉనికి, గుర్తింపు కోసం ఒక చిన్నారి బాలుడు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టడం పలువురి హృదయాలను కదిలించింది. మండలంలోని అచ్చయ్య పాలెంకు చెందిన కుంజా ప్రవీణ్ తనను ఎస్టీగా గుర్తించి కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని రెండు రోజులుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టాడు. ఈ సందర్భంగా ప్రణీత్, అతని కుటుంబ సభ్యులు బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ షెడ్యూల్ కులానికి చెందిన ప్రణీత్ తల్లికి విద్యార్థి దశలోనే షెడ్యూల్ తెగకు చెందిన ఒకఉపాధ్యాయుని కారణంగా జరిగిన అన్యాయం మూలంగా ప్రణీత్ కు జన్మనిచ్చింది. ఆ ఉపాధ్యాయుని నేరం రుజువు కావడంతో న్యాయస్థానం అతనికి జైలు శిక్ష విధించింది. ప్రణీత్ తల్లి వద్దే పెరుగుతున్నాడు. కానీ ఇప్పటివరకు ప్రవీణ్ ఉనికి, గుర్తింపుకు ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు పొందలేకపోయాడు. కనీసం రేషన్ కార్డులో స్థానం కూడా దక్కలేదని వాపోతున్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కుల ధ్రువీకరణ పత్రాల కోసం తిరిగిన ఎటువంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో విద్యాభ్యాసానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని వేడుకుంటున్నట్లు చెప్పారు. గత కొన్నేళ్లు గా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేకపోవడంతో, నిస్సహాయ స్థితిలో నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై సంబంధిత అధికారులను వివరణ కోరగా ప్రణీత్ కు కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేసేందుకు గల అవకాశాలను పరిశీలిస్తున్న ట్లు తెలిపారు.ఈ దీక్షకు మాజీ ఎంపీటీసీ ఎ.ఫ్రాన్సిస్,సంఘీభావం తెలియజేశారు.

## ఆశ్రమ పాఠశాలలను సందర్శించిన ఐటీడీఏ పీవో



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోట రామచంద్రపురం, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్ పలు ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. ఈ క్రమంలో ప్రాజెక్ట్ అధికారి బుధవారం జి టి డబ్ల్యూ ఆశ్రమ పాఠశాల (బాలుర), నూతిరామన్నపాలెం, జి టి డబ్ల్యూ ఆశ్రమ పాఠశాల (బాలికల), రాజనగరం, ఏపీ టీ డబ్ల్యూ ఆర్ పాఠశాల (బాలుర), కె.ఆర్.పురం, మరియు ఏపీ టీ డబ్ల్యూ జూనియర్ కాలేజీ (బాలుర), కె.ఆర్.పురం పాఠశాలలను సందర్శించినారు. ఈసందర్భన సందర్భంగా ఆయా పాఠశాలలలోని స్నానపు గదులు, మరుగుదొడ్లు, వంటగది, వాటర్ ట్యాంక్‌లు, తదితర మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న బోర్‌వెల్ నీటి నమూనాను పరీక్షార్థం ఆర్డబ్ల్యూఎస్ శాఖకు పంపించినట్లు చెప్పారు. పిఓ వెంట పలువవు రు అధికారులు ఉన్నారు.

## కోకో నాణ్యతపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లాలో కోకోప్రాసెసింగు యూనిట్లు స్థాపనకు రైతులు ముందుకు వస్తే అన్ని సౌకర్యాలు కల్పిస్తాము.:కలెక్టర్ కె.వెట్రిసెల్వి.



ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో బుధవారం" కోకో సాగు మరియు పంటకోత తర్వాత నిర్వహణలో ఆధునిక పద్ధతులపై ఒక రోజు వర్క్‌షాప్ లో " జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, నాణ్యమైన కోకో మంచి ధర పలుకుతుందని, దేశంలోనే ఏలూరు జిల్లా కోకో సాగులో మొదటి స్థానంలో ఉందని, , అదే స్ఫూర్తితో నాణ్యమైన కోకో సాగు చేసేలా రైతులు దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో 18 మండలాలు 13 వేల మంది రైతులు 36,150 ఏకరాలు కోకో సాగు జరుగుతుందని, ఈ ఏడు అదనంగా మరో 3 వేలు ఏకరాలు పెంచుటకు అధికారులు ప్రత్యేక దృష్టి, రైతులు ముందుకు రావాలన్నారు. జిల్లాలో ఎక్కువగా టి.నరసాపురం, పెదవేగి, జంగారెడ్డిగూడెం, చింతలపూడి కామవరపుకోట, ద్వారకాతిరుమల ఆరు మండలాల్లో కోకో పంట ఎక్కువగా సాగు చెయ్యడం శుభ పరిణామం, అదే స్థాయిలో మిగతా మండలాలు రైతులను ప్రోత్సహించాలని అన్నారు. కొబ్బరి లోనే కాదు, ఆయిల్ పామ్, కోకో పంటలు సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. పండిన పంటలు పులియ పెట్టడం, ఎండబెట్టడం, కోకో నాణ్యత పెంచడానికి ఆధునిక పరికరాలు కోసం రూ 12 కోట్లతో ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని తెలిపారు. రైతులకు ఇంకేమైనా కావాలన్నా, వీటిపై అవగాహన సదస్సు నిర్వహించి, రైతులు నుండి సలహాలు,సూచనలు తీసుకోవాలన్నారు.జిల్లా జిడిపిని పెంచేలా, కోకో ప్రాసెసింగు యూనిట్లు స్థాపనకు రైతులు ముందుకు వస్తే సకల సౌకర్యాలు కల్పిస్తాము....జిల్లా కలెక్టర్.వ్యవసాయ, అనుబంధ రంగాలలో పాటు కోకో ప్రాసెసింగు యూనిట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఏలూరు జిల్లా జీడిపిని పెంచేందుకు రైతులు ముందుకు అడుగులు వెయ్యాలని, జిల్లాలో ఏన్ని కావాలంటే అన్ని ప్రాసెసింగు యూనిట్లు స్థాపనకు అని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.. కోకో నాణ్యత గల విత్తనాలు, సాగు, మార్కెటింగు పలు సందేహాలను రైతులు అడగగా, అధికారులు, శాస్త్రవేత్తలు నివృత్తి చేయడంతో రైతులు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపియఫ్ పియస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు డా.జి.శేఖర్ బాబు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె. షాజా నాయక్, ఏపి యంఐపి పిడి డా.యస్. రామ్మోహన్, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు, యల్ డియం డి.నీలాద్రి, ఏపి ఫుడ్ ప్రాసెసింగు సొసైటీ పియంయఫ్ యంఇ జోనల్ మేనేజరు కె.జె మారుతి, ఏలూరు జోనల్ మేనేజరు సాయి శ్రీనివాసు, డిఆర్ పిపి హిమవాణి, శాస్త్రవేత్తలు డా.పి.మాధవీలత, డా.కె. రామచంద్రుడు, మండల ఉద్యాన శాఖ అధికారులు, కోకోశాల ఫౌండరు చాక్ లేటు స్పెషలిస్టు నితిన్ కార్డియా, మోండలీజ్ కోకో కంపెనీ ప్రతినిధులు, కోకో రైతులు, జిల్లా ఉద్యాన శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ చొరవతో ఆర్వోబీ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు

### ఆర్వోబీలు నిర్మించే ప్రాంతాలను పరిశీలించిన అధికారులు, నేతలు.

### వట్లూరు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్ఓబి) కి కూడా త్వరలో గ్రీన్ సిగ్నల్!





ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి

ఆర్వోబీలు నిర్మించ తలపెట్టిన పూళ్ల, కైకరం, పి.కన్నాపురం రైల్వే గేట్ల ప్రాంతాలను బుధవారం ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, అప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, రైల్వే, నేషనల్ హైవే అథారిటీ, రెవెన్యూ అధికారులు, కలిసి సందర్శించారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో పలు రైల్వే గేట్ల వద్ద ట్రాఫిక్ వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్రంతో మాట్లాడి ఇటీవల 13 ఆర్వోబీలు మంజూరు చేయించిన సంగతి తెలిసిందే. అయితే ఆర్వోబీలు నిర్మించ తలపెట్టిన కొన్ని రైల్వే గేట్లకు సంబంధించి కొత్త విజ్ఞప్తులతో కొంతమంది ప్రజానీకం ఇటీవల ఎంపీను కలవటం జరిగింది. ప్రజల నుంచి అందిన విజ్ఞప్తులపై రైల్వే, నేషనల్ హైవే అథారిటీ, రెవెన్యూ అధికారులతో మాట్లాడారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఆయా రైల్వే గేట్ల ప్రాంతాలను స్వయంగా సందర్శించి ఆర్వోబీల అలైన్మెంట్ లలో మార్పులు చేయాల్సిందిగా కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించారు. ఎంపీ ఆదేశాల మేరకు బుధవారం రైల్వే అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఆర్డీవో సహా రెవెన్యూ అధికారులు పూళ్ల, కైకరం, పి.కన్నాపురం గ్రామాల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించబోయే ప్రాంతాలను సందర్శించారు. పి.కన్నాపురం వద్ద ఆర్వోబీ నిర్మించే సందర్భంగా రైల్వే లెవెల్ క్రాసింగ్ గేటు మూసివేస్తే, అక్కడ ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. రెండు హైవేలను కలుపుతూ 8 గ్రామాల మీదుగా వెళ్ళే ఈ రహదారి ప్రాధాన్యతను గ్రామాల ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా కైకరం గేటు వద్ద నిర్మించే ఆర్వోబీ వల్ల కొన్ని నివాస గృహాలకు నష్టం జరుగుతున్న దృష్ట్యా ఆర్వోబీ అలైన్మెంట్ మార్చాలని స్థానికులు కోరారు. వీటితోపాటు పూళ్ళ రైల్వే గేట్ ప్రాంతాన్ని కూడా అధికారులు, నేతలు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై, మార్పులు, చేర్పుల సాధ్యాసాధ్యాలపై చర్చించారు. బుధవారం సందర్శించిన ప్రాంతాలతో పాటు, ప్రజల నుంచి విజ్ఞప్తులు అందిన మరికొన్ని ఆర్వోబీ ప్రతిపాదిత ప్రాంతాలను కూడా మరో రోజు సందర్శించి సాధ్యమైనంత సానుకూలంగా, ప్రజల కోరిక మేరకు మార్పులు చేస్తామని రైల్వే అధికారులు హామీ ఇచ్చారు. వట్లూరు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి( ఆర్ఓబి) కోసం కేంద్రంలో రైల్వే మంత్రి, అధికారులతో మాట్లాడుతున్నానని, త్వరలో వట్లూరు (ఆర్ఓబి) అనుమతులు రానున్నాయని ఈ సందర్భంగా ఎంపీ తెలిపారని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు చెప్పారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన స్థానిక ప్రజలు పలువురు మాట్లాడుతూ.. ఆర్వోబీలకు కేంద్రం నుంచీ అనుమతులు తేవడమే కాకుండా, స్థానిక సమస్యలను కూడా పరిష్కరించేందుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీసుకుంటున్న చొరవ పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మరాజుతో పాటు, ఎన్ హెచ్ ఏ ఐ, రైల్వే, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నిరోదించుటకు తక్షణచర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి:



రోడ్డు ప్రమాదాలను నివారించుటకు గుర్తించిన ప్రదేశాలలో అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మధ్యాహ్నం నిర్వహించారు. సమావేశంలో గత సమావేశంలో చర్చించిన విషయాలపై తీసుకున్న చర్యలు, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) గా గుర్తించిన 26 ప్రాంతాలలో ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని, 15 రోజులలో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత వాహనాలతో పాటు, మైనింగు రవాణా వాహనాలను నిత్యం పర్యవేక్షించాలని, ఓవర్ లోడు చేస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలుగా గుర్తించిన 26 ప్రాంతాలకు 200 మీటర్లకు ముందుగా హెచ్చరిక బోర్డులను ప్రతి యాబై మీటర్లకు ఏర్పాటుచేయాలని తెలిపారు. ఓవర్ లోడు, అత్యదికవేగం, వ్యతిరేక మార్గంలో ప్రయాణాలపై చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో లంకెలపాలెం నుండి పాయకరావుపేట వరకు జాతీయ రహదారి నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేసారు. ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) గా కొత్తగా గుర్తించిన ప్రాంతాలలో కమిటీ సభ్యులు ఉమ్మడి తనిఖీలు నిర్వహించి, తీసుకోవలసిన చర్యలపై నివేదిక అందించాలన్నారు. బొజ్జన్నకొండ వద్ద భారీ వాహనాలు యుటర్న్ తీసుకోకుండా నిరోదించాలని, వాహనాలు నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణించేలా సిబ్బందిని నియమించి పర్యవేక్షణ చేయాలని రోడ్లు భవనాలు, రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రమాద కేసును ఐ-రాడ్ యాప్ నందు తప్పని నమోదు చేయాలని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులన్ని రిజిస్ట్రేషను చేయించుకోవాలని, యాక్సిడెంటు కేసులను తప్పని సరిగా రిజిస్టరు చేయాలని తెలిపారు. కేసులు నమోదు, యాప్ నిర్వహణపై ఆసుపత్రి సిబ్బందికి శిక్షణ అందించాలని రవాణా, వైద్య శాఖ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, నర్సీపట్నం ఆర్.డి.ఒ. వివి రమణ, జిల్లా రవాణా అదికారి జి.మనోహర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి హైమావతి, రోడ్లుభవనాలశాఖ ఇఇ ఎన్.సాంబశివరావు, డిఇఇ విద్యాసాగరరావు, పోలీసు, మైనింగు, ఆర్.టి.సి. అధికారులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి -రాజకీయ ఐక్య వేదిక సంతకాల సేకరణ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెడికల్ కళాశాలల పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్యం కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలను పి-3 విధానాన్ని వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలో సంతకాల సేకరణ నిర్వహించారు. సంతకాల సేకరణలో దాదాపు మూడు వేల మంది వరకు విద్యార్థులు, ప్రజలు ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా సంతకాలు చేశారు. అనంతరం అబ్దుల్ ఘనీ, నాయకులు శ్రీనివాసులు, శ్యామ్ కిరణ్ లు మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా వైద్య విద్యను పిపిపి పద్ధతిలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నిర్ణయం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విలువైన ప్రజాధనాన్ని ప్రైవేట్ వారికి అతి చౌకగా కట్టబెట్టే పిపిపి విధానం వైద్యరంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించడంలో భాగమేనని విమర్శించారు. ప్రభుత్వ రంగంలో ప్రారంభమైన కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం పిపిపి విధానానికి కొత్త భాష్యం చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం లేదని, ప్రభుత్వ రంగంలోనే ఉంటుందని, కేవలం నిర్మాణాలు మాత్రమే ప్రైవేట్ చేస్తోందని చెప్పి సమర్థించుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం మెడికల్ కాలేజీల భవనాల నిర్మాణాలను కొంత వరకు పూర్తి చేసిందని, వాటిని చూపకుండా ఖాళీ స్థలాలను చూపిస్తూ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. ప్రైవేట్ పరం చేయాలనుకున్న కళాశాలలు 30 నుంచి 50శాతం నిర్మాణం పూర్తయ్యాయని వివరించారు. ప్రజా ధనంతో సేకరించిన స్థలాలను, నిర్మాణాలను కారుచౌకగా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ఈ విధానం ప్రభుత్వ సొమ్మును పెట్టుబడిదారుల పరం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.సంపద సృష్టిస్తాననే నినాదంతో ముందుకొచ్చిన చంద్రబాబు ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రభుత్వ, ప్రజల సంపదను ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. గుజరాత్ లోని పిపిపి పద్ధతిలో ఏ కేటగిరిలో కనీస ఫీజు రూ.8 లక్షలు. బి కేటగిరీలో రూ.16 లక్షలు, సి కేటగిరీలో రూ.30 లక్షలు చొప్పున వసూలు చేస్తున్నారని వివరించారు. ఇలా అయితే డబ్బు ఉంటేనే చదువుకునే పరిస్థితి ఉంటుందన్నారు. ఆర్థిక భారంతో పాటు ప్రగతి కూడా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య సీట్ల కోసం ప్రైవేట్ కళాశాలలు జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసి)కి తప్పుడు లెక్కలు చూపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, వైద్యాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే మానవ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రభుత్వ పి పిపి విధానానికి వ్యతిరేకంగా ప్రజలు, విద్యార్థులు, యువత ముందుకొచ్చి పెద్ద ఎత్తున ఎక్కడిక్కడ ప్రజా ఉద్యమం చేపట్టి ప్రజల ఆస్తిని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ కార్యదర్శి మున్నా, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, జై భారత్ భీమ్ రావు పార్టీ జిల్లా అధ్యక్షులు ఊటుకూరు నాగరాజ్, ఏపీ ఆర్.ఎస్ కార్యదర్శి కోడుమూరు నౌషాద్, సమాజవాది పార్టీ తాసిఫ్, ఆల్ ఇండియా బి.ఎస్.పి పార్టీ జిల్లా అధ్యక్షులు హరికుమార్, ఆర్.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరు నరసింహమూర్తి, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నరసింహమూర్తి, కాంగ్రెస్ పార్టీ జియా తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా ముగ్గురి ఎంపిక

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన పెద్దిరెడ్డి శ్రీనివాసులు, గోరకాటి పురుషోత్తం రెడ్డి, గడ్డం కుళ్లాయప్పలను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా ధర్మవరం ట్రస్టర్ 2 పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపికైన వారు మాట్లాడుతూ, వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి నిరంతరం పోరాటం చేస్తామని,ప్రజా సమస్యల పరిష్కార దిశలో ప్రభుత్వంపై పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివారెడ్డి, కోళ్లమారం కేశవరెడ్డి, చెన్నారెడ్డి,అశోక రెడ్డి,మల్లికార్జున, పెద్దన్న,దేవరపల్లి శ్రీనివాసులు, చింతా శ్రీనివాసులు,తిరుమలరెడ్డి,కు,సాకే శ్రీనివాసులు, ప్రశాంతు,ఆదిరెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, నాగార్జున,దాదు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డిజైనర్ నాగరాజును ఘనంగా సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులుఅధ్యక్షులు సంకారపు జయశ్రీ

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి

పట్టణానికి చెందిన డిజైనర్ నాగరాజ్ చేనేత డిజైన్ డెవలప్మెంట్ నందు జాతీయ అవార్డును కేంద్ర మంత్రుల ద్వారా న్యూఢిల్లీలో భారత్ మండపమునందు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ వారి స్వగృహంలో డిజైనర్ నాగరాజును ఘనంగా సన్మానించారు. అనంతరం జయశ్రీ మాట్లాడుతూ,దేశ, రాష్ట్రస్థాయిలో డిజైనర్ నాగరాజు చేనేత వృత్తికి, పరిశ్రమకు మంచి గుర్తింపును తేవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు.ఇలాంటి వ్యక్తి మన ధర్మవరంలో ఉండడం మరింత సంతోషించదగ్గ విషయమని తెలిపారు. అనంతరం బీసీ సంక్షేమ నాయకులతో కలిసి సంకారపు జయశ్రీ డిజైనర్ నాగరాజును ఘనంగా సన్మానించారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం , 9 అక్టోబర్, 2025


## మంచినీటి పథకం కార్మికుల జీతాలు చెల్లింపు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



సంవత్సర కాలంగా బకాయిగా ఉన్న శ్రీ సత్య సాయి బాబా మంచినీటి పథకం కార్మికుల వేతనాలు పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు చొరవతో విడుదలయ్యాయి. దాదాపు పదినెలలుగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్న కార్మికులకు, ఎమ్మెల్యే కృషితో ప్రభుత్వం స్పందించి వేతనాలు వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ అయ్యాయి. ఈ పరిణామంతో కార్మికులలో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా మంచినీటి పథకం కార్మికులు మంగళవారం పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యే ని కలసి కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు మద్దతు ఇచ్చినందుకు ఎమ్మెల్యే ని ప్రశంసించారు. కార్మికుల సమస్యల పట్ల ఎప్పుడూ స్పందన చూపుతూ, వారి హక్కులు కాపాడటంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయం వల్ల కార్మిక కుటుంబాలకు కొంత ఉపశమనం కలిగిందని ఆయన తెలిపారు. పోలవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో తాగునీటి సదుపాయాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, గతంలో నిలిచిపోయిన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## దశలవారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల క్రతువుని నిరాటంకంగా యజ్ఞంల నిర్వహిస్తాం: బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు



ప్రాధాన్యతాక్రమంలో దశలవారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల క్రతువుని నిరాటంక యజ్ఞంలా నిర్వహిస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. తనను కలిసేందుకు వచ్చేందుకు వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే చంటి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించి, అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. అనంతరం ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజాసమస్యల పరిష్కారానికి కూడా శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలు తొలగించిన వ్యక్తి కి ఆర్థిక సహాయం అందజేత

ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు



కార్పెంటరీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పాలకొల్లు పట్టణంలోని మారుతి థియేటర్ సమీపంలోని సుబ్రమణ్యం అనే వ్యక్తికి కుడికాలుకి ఇన్ఫెక్షన్ సోకి ప్రమాదవశాత్తు కాలు తీసివేశారు. అతి పేదరికంలో ఉన్న సుబ్రమణ్యం పనికి వెళ్ళలేక కొద్ది రోజులపాటు జీవనోపాధి నిమిత్తం మానవతా ద్వారా విరాళాలు సేకరించి,. బుధవారం మాజీ హెూం మంత్రి చేగొండి హర రామ జోగయ్య – చేతులు మీదుగా 12 వేల రూపాయలను సుబ్రమణ్యం కు అందజేశారు. ఈ సందర్భంగా మానవతా సంస్థకు సుబ్రహ్మణ్యం నిమిత్తం డబ్బులు ఇచ్చిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముత్యాల రామారావు, చిలుకూరి ద్రాక్షారామ భీమన్న ముత్యాల శ్రీనివాస్, సురేష్, శ్రీవత్సవ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, సిబ్బంది సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర అవార్డు...

ప్రజాభూమి, బుట్టాయగూడెం.




విద్యార్థులు, సిబ్బంది కృషి, సహకారం వలెనే స్వచ్ఛ ఆంధ్ర వార్డులను సాధించగలిగామని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ మిశ్రా అన్నారు. మండలంలోని విప్పలపాడు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో బుధవారం స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈనెల ఆరవ తేదీన విజయవాడలో అందుకున్నట్లు చెప్పారు. ఈ అవార్డును సాధించడం వెనుక పాఠశాల సిబ్బంది విద్యార్థుల సహకారం, కృషి ఎంతో ఉందన్నారు. ప్రిన్సిపాల్ మిశ్రా పాఠశాలకు చెందిన శాంతి లాల్ ( వార్డెన్), శాంతి కుమారి ( వార్డెన్), సిబ్బంది పద్మ, మల్లేశం, వెంకటేష్, కనకదుర్గమ్మ, తిరుపతమ్మ, దుర్గాభవాని, శ్రీవిద్య, రాజు లను అభినందించి, అవార్డును వారికి అందించారు.

## ప్రతి పంచాయతీ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించాలి

### ఇంచార్జ్ ఎంపీడీవో ఈఎస్ఎస్ శ్రీనివాసరావు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం:



ప్రతి పంచాయతీ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని ఇన్చార్జి మండల అభివృద్ధి అధికారి ఈ ఎస్ ఎస్ శ్రీనివాసరావు అన్నారు. బుట్టాయిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో గత రెండు రోజులుగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు స్థానికీకారణ అనే అంశంపై ప్రజాప్రతినిధులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణా తరగతులకు బుట్టాయగూడెం,కొయ్యలగూడెం,కుక్కునూరు మండలాల మండల పరిషత్ అధ్యక్షులు, ఆయా మండలాల లోని పంచాయితీల సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శి లు హాజరయ్యారు. ఈ శిక్షణా తరగతుల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు , ఎనిమిది థీమ్స్, పంచాయతీ పురోగతి సూచిక, తదితర అంశాలపై టిఓటిలు యు.రాజారావు, జి.వి.దుర్గాప్రసాద్ శిక్షణ అంశాలను విశదీకరించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను రుణగ్రస్తులను చేసింది జగన్

### పాలకొల్లు పట్టణంలో అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి రామానాయుడు.

ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు



జగన్ టిడ్కోఇళ్ల లబ్ధిదారులను రుణ గస్తులను చేసి దగా మోసం చేశారని... టిడిపి ప్రభుత్వ హయాంలో తొంబై ఏనబై శాతం పూర్తయిన టిడ్కో గృహాలను బ్యాంకులో తాకట్టు పెట్టి 5 వేల కోట్ల రూపాయలను పక్కదోవ కు మళ్లించారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.



పాలకొల్లులో కోట్లాది రూపాయలతో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కూటమి నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం, గౌడ శెట్టిబలిజ భవనం, ముస్లిం షాదీ ఖానా, టిడ్కో గృహాలు, కాలువపై బ్రిడ్జి, బస్సు షెల్టర్ ,క్రిస్టియన్ బర్రియల్ గ్రౌండ్, ప్రభుత్వ ఆసుపత్రి భవనం, హిందూ స్మశాన వాటిక, అబ్దుల్ కలాం పార్క్, రామగుండం పార్క్, బొండాడ వెంకటరాజు గుప్తా, ఎన్టీఆర్ కళాక్షేత్రాల్లో జరుగుతున్న పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ టిడ్కో గృహాలకు సంబంధించి మిగిలిన లబ్ధిదారులకు ఇళ్ల పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పూర్తవుగానే అప్పగిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం టిడిపి పూర్తి చేసిన ఇల్లను బ్యాంకులో తాకట్టు వేల కోట్లను మళ్లించడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఈ పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. పాలకొల్లు పట్టణంలో అభివృద్ధి పనులన్నింటినీ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించక పోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతంగా పాలన అందిస్తున్నారని అభివృద్ధి సంక్షేమాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తున్నారని మంచి రామానాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయి అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి వేల కోట్లకు అప్పులపాలు చేసిన జగన్ మళ్లీ అబద్ధాలు ఆ సత్యాలతో రావాలని చూస్తున్నాడని.... అతని మాటలు నమ్మి మరోసారి దగా మోసపోవద్దని తెలిపారు. మంత్రి రామానాయుడు తో పాటు ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, నరసాపురం ఆర్డీవో దాసి రాజు, మున్సిపల్ కమిషనర్ విజయ సారధి వెంకటేశ్వరరావు మహమ్మద్ జానీ ధనాని సూర్యప్రకాష్ అవినాష్ పొట్నూరు శ్రీనివాస్ మల్లంపల్లి పకీర్ బాబు జగ్గోరోత్ రాంబాబు గౌరు నాయుడు కోడి విజయభాస్కర్ పసుపులేటి జేమ్స్ ముక్తబత్తుల దొరబాబు సెటకం సూరి అందే కోటి వీరభద్రం కపర్ది తులా రామలింగేశ్వర రావు మామిడి శెట్టి పెద్దిరాజు పాముల రజిని రఫ్ శిలార్ పీతల శ్రీనివాస్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సుందర్రావుపేటలో పల్లెనిద్ర

### పల్లె నిద్రలో పాల్గొన్న ధర్మాజీగూడెం ఎస్ఐ, సిబ్బంది, చట్టాలపై అవగాహన నిర్వహించిన ధర్మాజీ గృహ ఎస్సై వెంకన్న.

ప్రజా భూమి (లింగపాలెం) ఏలూరు జిల్లా ప్రతినిధి



చింతల పూడి ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ , ధర్మాజీ గూడెం ఎస్ఐ వెంకన్న వారి యొక్క సిబ్బంది తో కలిసి లింగపాలెం మండలం సుందరరావు పేట గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం ను నిర్వహించినారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు. రవిచంద్ర ఆదేశాల పై చింతలపూడి ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ధర్మాజీగూడెం ఎస్ఐ వెంకన్న తమ సిబ్బందితో కలిసి లింగపాలెం మండలం సుందరరావు పేట గ్రామంలో “పల్లె నిద్ర కార్యక్రమం” ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ తో పాటు పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. చింతల పూడి ఇన్స్పెక్టర్ ప్రజల్లో చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా వివిధ అంశాలపై చర్చ కార్యక్రమం నిర్వహించారు. మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు (పి ఓ సి ఎస్ ఓ, ఐపీసీ 354 మొదలైన సెక్షన్లు), సైబర్ నేరాల నుండి రక్షణ. డ్రగ్స్ మరియు మద్యం దుర్వినియోగం పై ప్రభుత్వ చర్యలు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం గురించి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని దాని వలన ఏదైనా ప్రమాదం జరిగినయెడల ప్రాణానికి రక్షణ కలగజేస్తుందని, బాలల హక్కులు మరియు బాల్యవివాహాల నివారణ తదితర అంశాలపై పూర్తి వివరణ అందించారు. ఆసాంఘిక కార్యకలాపాలు కోడిపందాలు, పేకాట,నాటు సారా తయారీ మరియు విక్రయాలు నివారణ కొరకు పోలీస్ సిబ్బంది మారుమూల ప్రాంతాలలో కూడా డ్రోన్ కెమెరా ద్వారా నిఘా చేస్తూ అసాంఘిక కార్యకలాపాల నివారణ కొరకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే దీపావళి పండుగ సందర్భంగా, బాణసంచా అక్రమ తయారీ, నిల్వ లేదా విక్రయాలు జరిపే వారి వివరాలను డయల్ 112 లేదా ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 9440796674కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారుగ్రామస్తులు ఈ పల్లె నిద్ర కార్యక్రమములో పాల్గొని, పోలీసు అధికారులను వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు.

## మఠం గూడెం గ్రామంలో సీఐ వాహన తనిఖీలు

ప్రజా భూమి (లింగపాలెం) ఏలూరు జిల్లా ప్రతినిధి




వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు అన్ని ముందస్తు జాగ్రత్తలు క్రమం తప్పకుండా పాటించాలని చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ అన్నారు. చింతలపూడి సీఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో రహదారి ప్రమాదాల నివారణకు, అక్రమ రవాణా నిర్మూలనకు బుధవారం తెల్లవారుజామున లింగపాలెం మండలం మఠంగూడెం గ్రామంలో ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రాత్రి పూట మరియు తెల్లవారుజామున డ్రైవింగ్ చేసే వాహనదారులు అలసట/నిద్ర మత్తు వలన ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు “ఫేస్ వాష్ కార్యక్రమం” నిర్వహించారు. వాహనదారులకు పలు భద్రత విషయాల పై అవగాహన నిర్వహించారు. వాహనదారులకు నిద్ర మత్తులో డ్రైవింగ్ ఎంత ప్రమాదకరమో వివరించి, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. రహదారి ప్రమాదాల నివారణ కొరకు ప్రజలు పాటించవలసిన ముఖ్య సూచించారు.

నిద్ర మత్తులో డ్రైవింగ్ చేయకూడదు డ్రైవింగ్ ప్రారంభించే ముందు తగిన విశ్రాంతి తీసుకోవాలి వాహన డ్రైవర్లకు తెలియజేశారు. వాహనాలు నడిపే సమయంలో అధిక వేగాన్ని తగ్గించి ప్రమాదాల జరగకుండా ఉంటాయని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి – చిన్న దూరం ప్రయాణమైనా జాగ్రత్త తప్పక పాటించాలని తెలియజేశారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు ఇది కేవలం చట్టపరమైన నేరం కాదు, ప్రాణహాని కలిగిస్తుంది వాహనదారులకు, డ్రైవర్లు వివరించారు. రాత్రివేళల్లో లైట్లు సరిగా వాడాలి హై బీమ్ లైట్లు అవసరమైతే మాత్రమే వాడాలి. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలి. ప్రజల ప్రాణాలు, ఆస్తి రక్షణకు ఏలూరు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉందని తెలిపారు.

## పిపిపి పద్ధతిలో చైతన్య -నారాయణ విద్యాసంస్థలు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను దత్తత తీసుకోవాలి దళిత సేన డిమాండ్

ప్రజాభూమి ఏలూరు.



దళిత సేన రాష్ట్ర కార్యాలయం ఏలూరులో రాష్ట్ర స్థాయిలో వివిధ జిల్లాల అధ్యక్షుల సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవిప్రకాష్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పిపిపి పద్ధతి లో మానవతావాదంతో రాష్ట్రంలో నే అత్యధిక ఆదాయం విద్యా వ్యవస్థ పై అర్జించే విద్యాసంస్థలైన చైతన్య–నారాయణ విద్యాసంస్థలు కు చెందిన అధినేతలు మానవతావాదంతో రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక 100 మంది చొప్పున 26 జిల్లాల్లో 2600 మంది ఫీజు చెల్లించలేని పేద బడుగు బలహీన వర్గాల నిరుపేద విద్యార్థుల ను దత్తత తీసుకొని ఫీజురాయితీ కల్పించిఉచితవిద్యను అందించి వారి జీవితాలను ఉన్నత శిఖరాలకు చేర్చి విద్యావ్యవస్థలో పేదరికాన్ని నిర్మూలించడానికి తోడ్పాటు అవుతుందని తద్వారా పేదబడుగు బలహీన వర్గాల నిరుపేద విద్యార్థుల యొక్క జీవితాల కు వెలుగులు నింపాలని దేవుని ఆశీస్సులు కూడా ఉంటాయని తెలిపి చైతన్య నారాయణ విద్యాసంస్థల యొక్క అధినేతలు వారి యొక్క నిర్ణయాన్ని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యాలను నెరవేర్చాలని రవి ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా దళిత సేన అధ్యక్షులు చీలి మోహనరావు, తూర్పుగోదావరి జిల్లా దళిత సేన అధ్యక్షులు దిరుసుఫాంకృష్ణమూర్తి, కృష్ణాజిల్లా దళిత సేన అధ్యక్షులు భూసే అనిల్ కుమార్ ఏలూరు జిల్లా దళిత సేన అధ్యక్షులు పింగుల ఈదియా పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



ప్రజా భూమి, కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనల మేరకు కళాశాల విద్య డైరెక్టర్ ఉత్తర్వులను అనుసరించి నేడు ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అధ్యక్షతన కామర్స్ విభాగం అధ్వర్యంలో జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాలలో భాగంగా నేడు విద్యార్థులకు “జిఎస్టీ సంస్కరణలు మరియు ప్రాముఖ్యత” అనే అంశంపై వ్యాసరచన పోటీ మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసాపత్రంతో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు మరియు అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, బి రాజు, పి ఏడుకొండలు ఎం విజయ కృష్ణ, అధ్యాపకేతర సిబ్బందితో పాటు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బస్సులపై 18 కేసులు నమోదు



ప్రజాభూమి ఏలూరు

బుధవారంనాడు ఏలూరు జిల్లా వ్యాప్తముగా మోటారు వాహనాల తనిఖీ అధికారులు విద్యా సంస్థల బస్సులను తనిఖీలు చేయడం జరిగింది. దీని ద్వారా వివిధ ఉల్లంఘనలకు గాను 18 కేసులు నమోదు చేసి, రూ.78,230/- అపరాధ రుసుముగా విధించినట్లు ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ తెలిపారు. అన్ని విద్యా సంస్థల బస్సులు ఫిట్నెస్ లేకుండా నడుపరాదని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులు స్కూల్ బస్సులు నడుపరాదని,అటువంటివారిని యాజమాన్యాలు అనుమతించరాదని తెలియచేశారు. విద్యార్థులను సురక్షితముగా తీసుకువెళ్లని డీటీసీ కరీమ్ కోరారు. రహదారి భద్రతా నియమాలను తప్పక పాటించాలన్నారు. విద్యార్థులను తరలించే విషయములో నిబంధనలను పాటించని విద్యా సంస్థల బస్సులను మరియు ప్రైవేటు వాహనాలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

## కొవ్వలిలో మండల స్థాయి క్రీడా ఎంపికలు



దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:

ఎస్ జి ఎఫ్ దెందులూరు మండల స్థాయి క్రీడా ఎంపికలు స్థానిక కొవ్వలి జడ్పీహెచ్ స్కూల్ నందు నిర్వహించారు, ఈ క్రీడ ఎంపిక లకు సుమారు 300 మంది విద్యార్థులు హాజరయ్యారు, ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీమతి ఇంతేటి మధులత ఎస్ ఎం సి చైర్మన్ బీద గణేష్ కుమార్. స్కూల్ కో అప్టేట్ మెంబర్ కసుకుర్తి రామకృష్ణ పాల్గొన్నారు. క్రీడాకారులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ ఎన్ వి జి శర్మ ప్రసంగించారు, ఎంపికలను మండల స్పోర్ట్స్ మండల కోఆర్డినేటర్ గవ్వ శ్రీనివాసరావు పిడి జె. సురేష్ కుమార్ మండల పీడీలు పాల్గొన్నారు.

## హెచ్ఐవి బాధిత పిల్లలకు పౌష్టికాహార సరుకుల పంపిణీ



ప్రజాభూమి ప్రతి నిధి, పాలకొల్లు

హెచ్ఐవి బాధిత పిల్లలకు ప్రతి నెలా పౌష్టికాహార సరుకుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మంతెన రామకృష్ణ రాజు (ఎం ఆ ర్ కే రాజు)ఆర్థిక సహాయం అందించారు. స్థానిక కొత్తపేట అర్బన్ హెల్త్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మానవత కన్వీనర్ ముత్యాల రామారావు ,స్థానిక శాఖ అధ్యక్షుడు బొక్కా రమాకాంత్, కార్యదర్శి ముత్యాల శ్రీవాత్సవ్ ప్రదీప్, సభ్యులు దరిసి శ్రీనివాస గుప్త, చిలుకూరి భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శేఖర్ కు నేతల పరామర్శ

దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తనగల శేఖర్ ను బుధవారం గంగన్నగూడెంలో ఆయన నివాసంలో ఎమ్మార్పీఎస్ నేతలు పరామర్శించారు. ఇటీవల శేఖర్ మాతృమూర్తి కాలం చేసిన సంగతి విధితమే. ఎమ్మార్పీఎస్ ఏలూరు జిల్లా ఇంచార్జ్ కూచిపూడి సత్యం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి మురళీకృష్ణ మాదిగ ,ఎం ఎస్ పి పెదవేగి నాయకులు మద్దాల మిక్కాయలు, పెనుమాక చిట్టయ్య వివిధ రంగాల ప్రతినిధులు పరామర్శించారు.



# ప్రజాభూమి

## కాకినాడ, కోనసీమ 5

**గురువారం , 9 అక్టోబర్, 2025**

## ఆశ వర్కర్ నియామకంను వ్యతిరేకిస్తున్న వి.హేచ్. ఎస్.ఎన్ కమిటీ

**వి,హేచ్, ఎస్,ఎన్ కమిటీ ఏకగ్రీవం చేసిన ఆశ వర్కర్ అభ్యర్ధికి తీవ్ర నిరాశ**

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



రేఖపల్లి పి హేచ్ సి పరిధిలోను కుందులూరు గ్రామానికి చెందిన అభ్యర్ధి ఆశ వర్కర్ జాబ్ ఎన్ కమిటీ ద్వారా గొంది, మంగమ్మ నీ ఏకగ్రీవంగా కమిటీ ద్వారా ఎన్నుకున్నారు. కానీ ఇంటర్వ్యూ లో నలుగురు పేర్లు వచ్చాయి, వి,హెచ్,ఎస్,ఎన్ కమిటీ ఒక్కపేరు ఇస్తే నాలుగు పేర్లు ఎలా వచ్చాయ అని ఏ, డి, ఎమ్ ,హెచ్ ,ఓ ని వివరణ కోరగా అతను ఏ విదమైనా సమాచారం ఇవ్వలేదనీ, ఫైనల్ లిస్ట్ లో గొంది మంగమ్మ గొర్రె కవిత పేర్లు పెండింగ్ లిస్ట్ లో ఉన్నాయ అని చూపించి, గొర్రె కవితకి ఏ విధంగా ఆశ వర్కర్ జాబ్ ఇచ్చారనీ, ఈ విషయం పై కుందులూరు గ్రామస్తులు 60 కుటుంబాలు తీవ్రంగా ఖండించారు. మీకు ఇష్టం వచ్చినట్లు జాబ్ ఇచ్చేటప్పుడు వి,హెచ్,ఎస్,ఎన్ కమిటీ పెట్టడం ఎందుకు వి,హెచ్ ,ఎస్,ఎన్ కమిటీ గొంది మంగమ్మ ను ఎక్కగ్రీవంగా ఎన్నుకున్న ఆమె పేరు లిస్ట్ ఎందుకులేదు అని ప్రశ్నిస్తూ కుందులూరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దివ్యాంగుడు పోసిన వెంకటరమణ కిచార్జింగ్ ట్రై సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.



జగ్గంపేట స్థానిక రావులమ్మ నగర్ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలయం జగ్గంపేటనియోజకవర్గం, గోకవరం గ్రామానికి చెందిన పోసిన వెంకటరమణ అనే దివ్యాంగుడికి చార్జింగ్ ట్రై సైకిల్ అందజేసిన జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుఐన జ్యోతుల నెహ్రూ., ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గం లోని విభిన్న ప్రతిభవంతులందరికీ హాలీంకో సంస్థ ద్వారా అన్ని రకాల దివ్యాంగుల పరికరాలు అందించామని కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అనేక పథకాలు తీసుకొచ్చిందని ముఖ్యంగా పెన్షన్ 3000 నుండి 6000, 10000, 15000 అందిస్తూ దివ్యాంగుల కుటుంబాలకు అండగా ఉందని బ్యాక్లాగ్ పోస్టులు, సబ్సిడీ రుణాలు అందిస్తూ వారి సంక్షేమానికి అహర్నిశలు పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్ బాబు, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, భూపాలపట్నం ప్రసాద్, గోక వరం మండల తెలుగు యువత అధ్యక్షులు పల్లేల బాబి, పాలకుర్తి ఆదినారాయణ, పులపర్తి బుజ్జి, పైల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సొసైటీ కార్యాలయం ఎందుకు..

**ఎరువులు వ్యవసాయ పరికరాలు అసలే ఉండవు....**

**వ్యవసాయ అధికారి అసలే కనపడరు.....**

కూనవరం ప్రజాభూమి ప్రతినిది




మండలంలోని వ్యవసాయ శాఖకు సంబంధించి సొసైటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అది కూడా మండల కేంద్రానికి సుదూర ప్రాంతంలో ఉండటంతో అక్కడికి ఏ రైతైనా వెళ్లాలంటే సుమారు వంద రూపాయలు ఖర్చుపెట్టుకుని అక్కడికి వెళ్లాలి వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు కానీ లేదా ఎరువులు గాని ఏమైనా ఉన్నాయా అని అడగటానికి వెళితే అక్కడ ఉన్న సిబ్బంది ప్రస్తుతం ఏమీ రాలేదు రావడానికి కొంత సమయం పడుతుంది అని సమాధానం చెప్పడం తప్ప వేరే ఒకటి లేదు సరేలే అనుకుని వ్యవసాయ శాఖ అధికారికి ఫోన్ చేస్తే ఆ ఫోను అందుబాటులో ఉండదు ఇది ఇక్కడ సొసైటీ పరిస్థితి సొసైటీ చైర్మన్ వివరణ కోరగా వారు మాట్లాడుతూ మేము డబ్బులు కడతాము మాకు ఎరువులు ఇప్పించండి అని వ్యవసాయ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఒక్కసారి కూడా ఎరువులు వ్యవసాయ పనిముట్లు పురుగుమందులు అందించడంలో వ్యవసాయ అధికారి పట్టించుకోవడంలేదని వారు ఆ పోయారు కనుక ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని సొసైటీ లోకి ఎరువులు పురుగుమందులు వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉండే విధంగా అలాగే వ్యవసాయ అధికారి రైతులకు అందుబాటులో వారి ఫోన్ పనిచేసే విధంగా చూడాలని మండల రైతును కోరుకుంటున్నారు.

## బీజేపీ నాయకుడి ఇంటి పై దాడి ఖండిస్తున్నాం (అఖిల పక్షం)

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల రాంబాబు ఇంటిపై కొందరు చేసిన దాడిని ఖండిస్తూన్నామని, మండల అఖిల పక్షం నాయకులు ఒక ప్రకటనలో ఖండించారు. బిజెపి మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు వారి కుటుంబం, స్థానిక మండల నాయకులు ఉయిక రత్తయ్యలపై ఒక పార్టీకి చెందిన సుమారు 30 మంది దౌర్జన్యంగా ఇంటిలోకి ప్రవేశించి తీవ్ర పదజాలంతో దూషించి నటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని బుధవారం జరిగిన అఖిలపక్ష నాయకులు సమావేశంలో ఖండించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు( మాజీ జెడ్పిటిసి ) ముత్యాల రామారావు, బొర్రా నరసింహారావు, బొర్రా నరేష్, ఆచంట శ్రీను, శేఖర్, ఆది మరియు వైసిపి నాయకులు పెట్ట రాజు, మాచర్ల గంగయ్య, మేడం నరేష్, మెంతుల నాగరాజు, మెంతుల వెంకటనారాయణ, చిక్కాల బాలకృష్ణ, బొడ్డు సత్యనారాయణ, మరియు జనసేన నాయకులు ములకాల సాయి కృష్ణ, బాగుల ప్రమీల, బాగుల అంజన్ రావు, బిజెపి నాయకులు డివిఎస్ రమణారెడ్డి( డివిజన్ మాజీ అధ్యక్షులు/ కో కన్వీనర్ ), కారం ధరయ్య, సీనియర్ నాయకులు కడుపు వెంకటరమణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉయిక రత్తయ్య, గిరిజన మోర్చా డివిజన్ నాయకులు సొంది నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి పాల్గొని ఈ సమావేశాన్నీ జిల్లా మాజీ కార్యదర్శి పాయం వెంకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పోలవరం నిరసితుల భూములపై జండాలు గుచ్చినవారు వారిని ప్రోత్సహిస్తున్న వారు, అందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని సబ్ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను అమలు జరిపి రైతులకు న్యాయం చేయాలని, అఖిలపక్ష నాయకులు పోలీస్ మరియు రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఆదివాసి హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయడం కోసమే మహాధర్నా

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగ రిజర్వేషన్ కోసం, ఏజెన్సీ లో ప్రత్యేక డిఎస్సీ ప్రకటించడం కోసం, ఆదివాసి హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయడం కోసం, అక్టోబర్ 13వ తేదీన చింతూరులో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఆదివాసి కొండరెడ్ల సంఘం చింతూరు డివిజన్ అధ్యక్షులు ముర్ల కనకా రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని జీడిగుప్పా గ్రామంలో కథల కొండారెడ్డి అధ్యక్షతన ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం చింతూరు డివిజన్ అధ్యక్షులు ముర్ల కనకా రెడ్డి హాజరై మాసిపోయిన 3 జీవో బదులుగా ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం కొత్త జీవో ఇచ్చే వరకు ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగాలు ఆదివాసులకే ఇవ్వాలని, 13 అక్టోబర్ 2005 నాడు చింతూరు డివిజన్ నిరుద్యోగుల సంఘం తలపెట్టిన చింతూరు ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి పూర్తి మద్దతునిస్తూ అలానే కునవరం వి ఆర్ పురం చింతూరు ఎటపాక మండలాల నుంచి వేల సంఖ్యలో ఆదివాసులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిరంతరం అలుపెరగని పోరాటం చేసినప్పుడే ప్రభుత్వం దిగివచ్చి జీవో ఇస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వల్ల గణపతి రెడ్డి, కనుగుల పెద్ద శ్రీనివాస్ రెడ్డి, కెచ్చేల హరినాథ్ రెడ్డి, కోట్ల విజయ శంకర్ రెడ్డి, మాడి తేజేశ్వర్ రెడ్డి, మురళి శివ శంకర్ రెడ్డి, కనుగుల స్వాతి, అందేలా భాగ్యలక్ష్మి, నిరుద్యోగుల నుండి కథల ముత్యాల రెడ్డి విశ్వ పాల్గొన్నారు.

## 12నమామిడాడలో స్వర్గీయ శ్రీ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపన.

**ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పోలవరం ఈఈ శ్రీనివాసులు.**

ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట.



కాకినాడజిల్లా జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో మూడు కోట్ల 49 లక్షల రూపాయలతో స్వర్గీయ శ్రీ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపన మహోత్సవం అక్టోబర్ 12వ తేదీ న భారీ మధ్య తరహా, చిన్న నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన మహోత్సవం జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. బుధవారం మామిడాడలో శంకుస్థాపన చేసే ప్రాంతాన్ని పోలవరం ఈ ఈ శ్రీనివాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇర్రిపాక, మామిడాడ, నరేంద్ర పట్నం, కాండ్రేగుల, గొల్లలగుంట, మర్రిపాక గ్రామాలకు సంబంధించిన 3500 ఎకరాల ఆయికట్టుకు సాగునీరు అందించేందుకు ఈ నీటి పారుదల పథకం ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారని అక్టోబర్ 12వ తేదీ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేసి ఈ ప్రాంత రైతులతో సభ నిర్వహిస్తామని అన్నారు. ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పోలవరం డి. ఈ ప్రసాదరావు, పోలవరం ఏఈ సంతోష్, బోదిరెడ్ల సుబ్బారావు, మండపాక అప్పన్న దొర, వేగి రామకృష్ణ, పెంటకోట సత్యనారాయణ, బొడ్డేటి సుమన్, వేగి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## స్పార్క్ ఫౌండేషన్ సీఈవో సాయి ప్రదీప్ సత్కరించిన ప్రత్తిపాడు నియోజకవర్గం వై సి పి ఇంచార్జి ముద్రగడ గిరి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ శాఖ కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ సమక్షంలో నిర్వహించిన జాతీయ స్థాయి హ్యాకథాన్‌లో ప్రశంసా పత్రాని అందుకున్న స్పార్క్ ఫౌండేషన్ సీఈఓ సాయి ప్రదీప్ ను నాయకులు సత్కరించారు ఆంధ్ర రాష్ట్ర పేరునుభారతదేశ వ్యాప్తంగా తెలిపిన యర్రవరం గ్రామానికి చెందిన సాయి ప్రదీప్ ను ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరి బాబు, వైసిపి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ తదితరులు ప్రదీప్ ను శాలువా కప్పి పుష్ప గుచ్చంతో సత్కరించారు. ఈ సందర్భంగా సాయి ప్రదీప్ కు అభినందలు తెలిపారు. తెలుగు విద్యార్థుల ప్రతిభకు జాతీయ గుర్తింపు దక్కడంపై ఆనందం వ్యక్తం చేశారు. వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా మీట్ లో ప్రాజెక్టు త్రినేత్ర, (పోలీస్ ఫైర్ ఫారెస్ట్) సాంకేతికత తో అడవుల సంరక్షణ, వైల్డ్ అనిమల్ ప్రొటెక్షన్, నార్కోటిక్స్ వంటి వాటిని అరికట్టి క్రైమ్ రేట్ ని అదుపులో ఉంచే దిశగా ప్రజెంటేషన్ ఇచ్చిన స్పార్క్ సీఈవో ప్రదీప్ ను కొనియాడారు. భారత ప్రభుత్వం దీనిపై ఆలోచన కొనసాగించడం ఈ ప్రాంత ప్రజలకే గొప్ప విషయమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సిడగం వెంకటేశ్వరరావు, సుంకర రాంబాబు, దలే కిషోర్, సఖిరెడ్డి బుజ్జి,జువ్విన వీర్రాజు,లోగీసుశేఖర్,సిరిపురపు రాజేష్ దత్తి రాజా, పాల్గొన్నారు

## జీఎస్టీ టు ఓ పై ఏలేశ్వరం డిగ్రీ కళాశాలలో అవగాహనసదస్సు.

**వాణిజ్య శాఖ విభాగ అధిపతి వి.రామారావు.**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




జి. ఎస్. టి 2.ఓ పై అవగాహన సదస్సు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం నందు వాణిజ్య శాఖ ఆద్వర్యంలో జి. ఎస్. టి 2.ఓ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె వేంకటేశ్వర రావు అధ్యక్షత వహించి జి. ఎస్. టి 2.ఓ అనేది వస్తువులు మరియు సేవల పన్ను (జి ఎస్ టీ ) వ్యవస్థలో 2025 సెప్టెంబర్ 22న భారతదేశంలో ప్రవేశపెట్టబడిన నూతన సంస్కరణలని ఇది పన్ను రేట్లను సరళీకృతం



చేసి, అనేక వస్తువుల ధరలను తగ్గించడం ద్వారా వ్యాపారాలు మరియు వినియోగదారులకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలియజేశారు. వాణిజ్య శాఖ విభాగ అధిపతి వి. రామ రావు మాట్లాడుతూ గతంలో ఉన్న 5 శాతం 12 శాతం , 18 శాతం 28శాతం పన్ను స్లాబులను కేవలం రెండు ప్రధాన స్లాబులకు (5 శాతం మరియు 18శాతం ) తగ్గించారని 5% స్లాబ్: ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలు, సబ్బులు, టూత్‌పేస్ట్, మందులు వంటి నిత్యావసర వస్తువులపై ఈ రేటు వర్తిస్తుందని 18శాతం స్లాబ్: ఏసీలు, టీవీలు, కార్లు, సిమెంట్, ఎలక్ట్రానిక్స్ వంటి వస్తువులపై ఈ పన్ను వర్తిస్తుందని .విలాసవంతమైన, హానికలిగించే వస్తువులైన పొగాకు, పాన్ మసాలా, ఖరీదైన కార్లు మొదలైన వాటిపై 40 శాతం పన్ను రేటు విధించబడుతుందని తెలియజేశారు. వాణిజ్య శాఖ అధ్యాపకులు డా. బంగార్రాజు విద్యార్థులకు పిపిటి ద్వారా జిఎస్టి గూర్చి విపులంగా వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు వివరించారు ప్యాకేజ్డ్ ఫుడ్, ఎలక్ట్రానిక్స్, సిమెంట్ వంటి అనేక వస్తువుల ధరలు తగ్గాయని. వైద్యం మరియు విద్యలో కొన్ని ప్రాణరక్షక మందులపై జి ఎస్ టీ ని తగ్గించడం మరియు తొలగించడం అదే విదంగా విద్యా సామాగ్రిని జి ఎస్ టీ నుంచి మినహాయించారని, వ్యక్తిగత ఆరోగ్య, జీవిత బీమా పాలసీలకు జి ఎస్ టీ నుంచి పూర్తి మినహాయింపు లభించిందని, పన్ను విధానం సరళీకృతం అవ్వడం వల్ల రిజిస్ట్రేషన్, రిటర్న్ ఫైలింగ్ సులభమవుతుందని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మరియు స్టార్టప్‌లకు కంప్లైయన్స్ ఖర్చులు తగ్గాయని దీనివల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థను మరింత పారదర్శకంగా, సరళీకృతం చేసి, ప్రజలకు జీవన వ్యయాన్ని తగ్గించాలని లక్ష్యంగా ఉందని తెలియజేశారు. జి. ఎస్. టి 2.ఓ అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి అవగాహన కలిగించారు కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డా. ప్రయాగ మూర్తి ప్రగడ అధ్యాపకులు కె సురేశ్ , డా. మదీనా, డా. శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, వీరభద్ర రావు, డా. బంగార్రాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ అధ్యాపకేతర సిబ్బంది సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై జరిగిన దాడిని ఖండించిన బి.ఎస్.పి



అమలాపురం, ప్రజాభూమి,

అమలాపురం స్థానిక ఎర్ర వంతెన దగ్గర బీఎస్పీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శి గెడ్డం సంపద రావు ఇంటి దగ్గర ఏర్పాటుచేసిన సమావేశంలో సుప్రీంకోర్టు జడ్జిపై దాడి జరగటం భారత "రాజ్యాంగంపై " దాడి జరిగినట్లుగా చూడాలని అలాగే పేట్రేగిపోతున్న మను వాదులను ప్రభుత్వం కట్టడి చేయాలని. జస్టిస్ గవై పై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోనాల ప్రకాష్ అమలాపురం నియోజ కవర్గ ఇన్చార్జ్ పోల మూరిమోహన్ బాబు వాకపల్లి హరీష్ నియోజకవర్గ అధ్యక్షులు పెయ్యల ప్రతాప్ ఉపాధ్యక్షులు జిడిఎస్ రాజు ట్రెజరర్ చంద్ర రావు గణపతి, వీరాస్వామి, ఏడుకొండలు మొదలగు వారు పాల్గొన్నారు.

## రవణం రాంబాబు ఐదో వర్ధంతి



అమలాపురం ప్రజా భూమి ప్రతినిధి

అమలాపురం సివి రామన్ పాఠశాలలో సివి రామన్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు దివంగత రవణం రాంబాబు ఐదవ వర్ధంతి కార్యక్రమం బుధవారం జరిగింది. టిడిపి పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ. పాఠశాల అధ్యాపకులు రాంబాబు కుటుంబ సభ్యులు రాంబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతాజీ మాట్లాడుతూ విద్యారంగంపై ఎనలేని ప్రేమను రాంబాబు చూపించే వారిని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో పైకి రావాలని పదేపదే తనతో చెబుతూ ఉండేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రవణం వేణుగోపాలరావు. సత్య కుమార్.సూర్య. అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోనేరు వద్ద పార్క్ నిర్మాణ పనులు పరిశీలించిన జ్యోతుల నవీన్



ప్రజాభూమిప్రతినిధి.జగ్గంపేట.

జగ్గంపేట, స్థానిక కాకినాడ రోడ్డులోగ్రామ శివారు కోనేటి వద్ద గల చెరువును పార్కు, వాకింగ్ ట్రాక్, బోట్ షికారు పనులు శరవేగంగా సాగుతున్నాయి. బుధవారం జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ జగ్గంపేట పురప్రజల సౌకర్యార్థం ఇక్కడ పార్కు వాకింగ్ ట్రాక్ బోట్ షికారు చిన్నపిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, భూపాలపట్నం ప్రసాద్, రాయి సాయి, నలమాటి ఆనంద్, హరి గోపాల్, తోట అనిల్ పాల్గొన్నారు.

## ఏ జీ హెచ్ ఎస్ లో వీర్ గాథ 5.0 కార్యక్రమం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని సోములగూడెం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వీర్ గాథ 5.0 కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థి స్థాయి నుంచే దేశభక్తిని పెంపొదించడానికి దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల గాథలు తెలియజేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పోటీలను నిర్వహిస్తుంది. భారత రక్షణ, విద్యా మంత్రిత్వ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో 2025%-%2026 విద్యా సంవత్సరానికి "వీర్ గాథ 5.0 పేరుతో వీటిని నిర్వహిస్తుంది. ఈ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాలలో గ్యాలెంట్రీ అవార్డు పొందిన వారు దేశం కోసం చేసిన త్యాగం గురించి వివరిస్తూ వ్యాసాలు పద్యాలు, డ్రాయింగ్, మల్టీమీడియా మరియు క్విజ్ పోటీలలో విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శనను ఇచ్చారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## భద్రవరం లో జి ఎస్ టీ పై అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం (కూటమి ప్రభుత్వం)తగ్గించిన జిఎస్టి పన్నులు వలన నిత్యవసర వస్తువులు నుండి అన్ని రకాల వస్తువులపై జీఎస్టీ భారీగా తగ్గించడం వల్ల పేద ప్రజలకు ఏ విధంగా లబ్ధి కలుగుతుందో ఆయా అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు గ్రామ సర్పంచ్ కోనపు రెడ్డి సుబ్బారావు భద్రవరం తెలుగుదేశం అధ్యక్షులు జిగటపు సూరిబాబు మరియు కూటమి నాయకులు సచివాలయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ సాయంతో పేదలకు ఎంతో ఊరట

### చెక్కు పంపిణీ చేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి, అనంతపురము



అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు ఎంతో ఊరట ఇస్తుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.61,635 చెక్కును జిల్లాలోని తాడిపత్రి మండలం పరిధి కొనగుంటపల్లి గ్రామ వాసి వై.శిరీషకు వారి కుటుంబ సభ్యుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా తమకు సీఎం చేసిన ఆర్థిక సహాయం ఎప్పటికీ మరువలేని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏడిసిసి బ్యాంక్ మాజీ మేనేజర్ వీరయ్య మృతికి ఎంపీ సంతాపం

ప్రజాభూమి, అనంతపురము



ఆకస్మికంగా మృతి చెందిన ఏడిసిసి బ్యాంక్ మాజీ మేనేజర్, వాల్మీకి ఎంప్లాయిస్ యూనియన్ మాజీ సెక్రటరీ వీరయ్య భౌతికాయానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఘనంగా నివాళు లర్పించారు. బుధవారం నగరంలోని విద్యుత్ నగర్ లోని మృతుడి నివాసంలో వీరయ్య భౌతికకాయాన్ని సందర్శించి సంతాపం తెలియజేశారు. ఆకస్మాత్తుగా మరణించిన వీరయ్య కుటుంబానికి ఎంపీ తన ప్రగాఢ సానుభూతిని తెలిపి ధైర్యం చెప్పారు.

## ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని గాంధీ సర్కిల్ లో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి దాతలు రూ.2,01,116/- వితరణ గావించారు. ఆలయ కమిటీ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు పట్టణానికి చెందిన రమణ, షీలా దంపతుల కుమారుడు డాక్టర్ నిహాల్ బుధవారం ఈ మేరకు వితరణను ఆలయ కమిటీ ప్రతినిధులకు శాశ్వత సభ్యత్వం కింద అందజేశారు. ఆలయ నిర్మాణానికి దాతలు విరివిగా ముందుకు వచ్చి సహకారం అందించాలని కమిటీ ప్రతినిధులు కోరారు. వితరణ అందించడం పట్ల డాక్టర్ నిహాల్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, నిమ్మకాయల రాము, అమర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అండ్ రెస్టారెంట్ అనుమతి రద్దు చేయాలి

### -రెవెన్యూ అధికారికి విన్నవించిన విద్యార్థి సంఘాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని రైల్వే రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బార్ అండ్ రెస్టారెంట్ అనుమతి రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ యూ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థి సంఘాల నాయకులు నరసింహమూర్తి, బాబావలి మాట్లాడుతూ, పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో పల్లా లాడ్జ్ పక్కన నూతనంగా బార అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ఆ బార్ అండ్ రెస్టారెంట్ సమీపంలోని సువర్ణ భారతి కళాశాల, గోశాలలు ఉన్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం విద్యాసంస్థలు, దేవాలయాల సమీపంలో బార్ అండ్ రెస్టారెంట్ల కు అనుమతులు ఇవ్వకూడదని, అయితే అధికారులు అనుమతులు ఇవ్వడం తగదన్నారు. బార్ అండ్ రెస్టారెంట్ అక్కడ ఏర్పాటయితే విద్యార్థులు, మహిళలు, ప్రజలకు అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే అనుమతులను రద్దు చేయాలని, లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు తేజ, గౌరీ శంకర్, నాజీర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా భావాలను అలవర్చుకోవాలి

### -ఘనంగా బిట్ కళాశాల చైర్మన్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థి దశ నుండే సేవా భావాలను అలవర్చు కోవాలని బిట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. బుధవారం బిట్ కళాశాల చైర్మన్ డాక్టర్ చంద్రమోహన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. హిందూపురం పట్టణంలోని రూపశ్రీ వృద్ధాశ్రమం, శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమం, నిర్మలా వృద్ధాశ్రమంలలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులకు అవసరమైన వస్తువులు, ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసి, వారితో అధ్యాపకులు, విద్యార్థులు స్నేహపూర్వకంగా మాట్లాడి ఉల్లాసంగా గడిపారు. ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, చంద్రమోహన్ సేవా దృక్పథం, విద్యారంగంపై అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు నామమాత్రపు ఫీజులతో సాంకేతిక విద్యను అందిస్తుండడం ఒక్క చంద్రమోహన్ కే దక్కుతుందని ప్రశంసించారు. విద్యార్థి దశ నుండే సేవాభావాలను అలవర్చుకొని ముందుకెళ్లాలన్నారు. సేవలో లభించే సంతృప్తి మరెక్కడ ఉండదన్నారు. అందుకు అనుగుణంగా బిట్ కళాశాల చైర్మన్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారతదేశంలో మొదటిసారి ధరలు తగ్గించాం

### - రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ పేరుతో భారతదేశంలో మొదటిసారి ధరలు తగ్గించామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జిల్లాలోని ఉరవకొండ పట్టణంనందు గుంతకల్ రోడ్ లో ఉన్న శ్రీ శిరిడి సాయి సూపర్ మార్కెట్ ను "సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్" ప్రచార కార్యక్రమంలో భాగంగా మంత్రి పయ్యావుల కేశవ్ ఆకస్మికంగా తనిఖీ చేసి ధరల తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ పేరుతో భారతదేశం మొత్తం మీద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నడుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం సామాన్యుడి కుటుంబ భారాన్ని, ఖర్చులను తగ్గించే విధంగా ప్రతి వస్తువు మీద ట్యాక్సులను తగ్గించడం జరిగిందన్నారు. 28 శాతం నుంచి 18 శాతం, 12 శాతం, 5 శాతం వంటి వివిధ రకాల శ్లాబులలో ఉన్న వాటిని 2 శ్లాబులకు తగ్గించడం, ఆ రెండు శ్లాబులలో ఉన్నటువంటి అనేక వస్తువులను అతి తక్కువ ధరలకు తగ్గించడం, ప్రతి కుటుంబం కూడా సంవత్సరంలో వేల రూపాయలను ఆదా చేసే రకంగా ఈ పన్నుల భారాన్ని తగ్గించడం జరిగిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పనిచేసేటువంటిది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృతంలోని డబల్ ఇంజన్ సర్కార్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ హేమ, డిప్యూటీ కమిషనర్ భాస్కర్ వల్లి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన సదస్సు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జీఎస్టీ పన్నులు తగ్గింపుపై పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం అధ్వర్యంలో బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి, సేల్ టాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ లు మాట్లాడుతూ, జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. నాలుగు స్లాబులుగా ఉండే జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం రెండు స్లాబులుగా సంస్కరించిందని, నిత్యావసర వస్తువులు, మందులపై జీరో శాతం జీఎస్టీ అమల్లోకి తెచ్చిందన్నారు. రైతులకు మేలు చేసే పరికరాలపై 8 నుంచి 5 శాతానికి తగ్గించారన్నారు. సులభతరమైన జీఎస్టీ వ్యవసాయ యంత్రాలపై 12 శాతం ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించడం, ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ గిఫ్ట్ గా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ బెనిఫిట్స్ కల్పించిందన్నారు. ఎంఎస్ఎంలపై ఉన్న 28 శాతాన్ని 12 శాతానికి తగ్గించి మేలు చేశారన్నారు. చిరు వ్యాపారులకు, వ్యవసాయ, విద్యా రంగాలకు మేలు జరిగేలా జీఎస్టీ తగ్గించారని, మనం తయారు చేసిన వస్తువులు మనమే కొనుక్కునే విధంగా ఉండాలని, దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. అనంతరం జీఎస్టీ పై ఎంతో అవగాహన కల్పించిన డిపూటీ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ ను కామర్స్ విభాగం తరపున కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. అదే విధంగా విద్యార్థుల్లో జీఎస్టీపై అవగాహన కల్పించడానికి కళాశాల వాణిజ్య విభాగం నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చే శారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకటేసులు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఇ. శ్రీధర్, కామర్స్ విభాగం అధ్యాపకులు యన్. బాలరెడ్డి , జి. గోపాల్, యు. సంజీవరాయ, కే.జే. నందిని, సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

### రీ సర్వే, భూసేకరణ పనులపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ సమీక్ష

ప్రజాభూమి, అనంతపురము




జిల్లాలో రీసర్వే మూడో విడత పనులు, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు.

బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఆర్ డి ఓలు, మండల తహసీల్దార్లు, మండల గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ సర్వే అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ పెండింగ్ లో ఉన్న పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి భూ సమస్యలపై వినతులను స్వీకరించిన నేపథ్యంలో వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ విషయంలో సంబంధిత రైతులు రెవెన్యూ, సర్వే అధికారులను సహకరించాలని తెలిపారు. రెవెన్యూ సమావేశాలలోవచ్చిన దరఖస్తులతో పాటు పెండింగ్ లో ఉన్నఅన్నిమ్యుటేషన్ దరఖాస్తులను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ సమస్యల పరిష్కారంలో విలేజ్ సెక్రటరీల నుంచి విఆర్వోలు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలన్నారు. రీ సర్వేలో భాగంగా కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. ప్రభుత్వ భూములను, అసైన్డ్ భూములను గుర్తించాలని ఆదేశించారు. అనంతరం భూసేకరణకు సంబంధించి రైల్వే ప్రాజెక్టు, సోలార్ ప్రాజెక్టులు నేషనల్ హైవేలకు సంబంధించి భూసేకరణ పనులపై జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. నేషనల్ హైవే 54 4 డి మొదటి విడత, ఎన్ హెచ్ 42, ఎన్హెచ్67లలో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులను సత్వరమే పూర్తి చేయాలని, అలాగే పెండింగ్లో ఉన్న నష్ట పరిహారం చెల్లింపులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు తమ పరిధిలో ఉన్న భూసేకరణ పనులకు సంబంధించి సంబంధితతాసిల్దారులతో సర్వేయర్లతోసమావేశాలు నిర్వహించినివేదికలు సమర్పించాలన్నారు. అర్బన్ లింక్ ఎన్ హెచ్ 42 కు సంబంధించి పెండింగ్ లో ఉన్న కోర్టు పనులను పూర్తి చేయాలని తాసిల్దారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## రికార్డు అసిస్టెంట్ ఆంజనేయులు సేవలు మరవలేనివి

### – ఐ అండ్ పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య

ప్రజాభూమి, అనంతపురము



రికార్డు అసిస్టెంట్ ఆంజనేయులు సేవలు మరవలేనివని ఐ అండ్ పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని రైతుబజార్ వద్దనున్న జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఐ అండ్ పీఆర్ డిఐపిఆర్ఓ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా పని చేస్తున్న ఆంజనేయులు జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయానికి వెళ్తున్న సందర్భంగా డిఐపిఆర్ఓ, కార్యాలయ సిబ్బంది ఘనంగాసన్మానించారు.ఈ సందర్భంగా డిఐపిఆర్ఓ మాట్లాడుతూ, డిఐపిఆర్ఓ కార్యాలయంలో 32 సంవత్సరాలుగా రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఆంజనేయులు సేవలు పెద్ద గొప్పవన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ఎంతో చురుకైన పాత్ర వహించి అంకితభావంతో విధులు నిర్వర్తించి ఆంజనేయులు అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. అలాగే, ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగ సిబ్బందితో పాటు పాత్రికేయులతో సమన్వయ సహకారాలు అందించి ఈ కార్యాలయానికి మంచి వన్నె తెచ్చారని ప్రశంసించారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదోన్నతి సహజమేనని పదోన్నతి పొందిన ఉద్యోగులు ఆయా హెూదాలో అంకిత భావంతో విధులు నిర్వర్తించి ఆయా శాఖలకు మంచి పేరు తీసుకురావాలని డి ఐ పి ఆర్ సూచించారు. అనంతరం కార్యాలయ అధికారులు ఉద్యోగసిబ్బంది ఆధ్వర్యంలో పదోన్నతి పై వెళ్తున్న ఆంజనేయులుకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో సూర్యనారాయణరెడ్డి, ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ ప్రభావతి, జూనియర్ అసిస్టెంట్ చాంద్ బాషా టైపిస్ట్ సుహాసిని, టెక్నీషియన్ కమల్ , కాసిం రాజారావు, తాజుద్దీన్, నజీర్, రామాంజనేయులుతదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను పరిశీలించిన అధికారులు!

### నూతన ఉపాధ్యాయులతో ముఖాముఖి

ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి



గత ఐదు రోజులుగా బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న 2025 డియస్సి నూతన ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ తరగతులను బుధవారం యసిఇర్ టి రాష్ట్ర పరిశీలకులు వాగోలు వెంకటేశ్వర్లు , మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, భారత్ విద్యా సొసైటీ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పరిశీలించారు. ఈ సంధర్బంగా శిక్షణ తరగతులు ఏ విధంగా జరుగుతున్నాయి... సదుపాయాలు, సౌకర్యాల తీరు తెన్నులపట్ల వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతికి వెళ్లి నూతన ఉపాధ్యాయులతో ముఖాముఖిగా మాట్లాడారు. అదేవిధంగా శిక్షణ తరగతులను శ్రద్దగా అవగాహన చేసుకోవాలన్నారు. గతంలో ఏ డియస్సి నూతన ఉపాధ్యాయులకు ఇలాంటి సదా వకాశం రాలేదన్నారు. విధుల్లోకి చేరక మునుపే, ఉత్తర్వులు అందుకోకనే శిక్షణ శిభిరాలు నిర్వహిస్తుండటం మొదటి సారన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమయినది, మీకు ఈ అవకాశం లభించడం అదృష్టమన్నారు. ఎంతో కష్టపడి ఎంపిక అయ్యారని, విధుల్లోకి చేరిన తరువాత అలాగే అంకిత భావంతో పనిచేసి విద్యాభివృద్ధికి, సమాజ సమాజ శ్రేయస్సుకు దోహద పడాలన్నారు. ఈ కార్య క్రమాల్లో సమన్వయ కమిటీ సభ్యులు ఈశ్వర్ రెడ్డి, నాగవేణి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం అరికట్టాలని వైసీపీ యువజన, మహిళా విభాగం డిమాండ్

### అనంతపురంలోని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన

ప్రజాభూమి, అనంతపురము



రాష్ట్రంలో నారావారి కల్తీ మద్యం ఏరులై పారుతోందని, తక్షణం కల్తీ మద్యం అరికట్టాలని వైసీపీ అనంతపురం జిల్లా యువజన, మహిళా విభాగం డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఆ విభాగాల నేతలు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగామద్యం బాటిళ్లను కార్యాలయం ఎదుట పగులగొట్టి, కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత, మహిళలు నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వ తీరుపై యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి మండిపడ్డారు. రాష్ట్రంలో నారా వారి కల్తీ మద్యం రాజ్యమేలుతోందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. "ఏ పల్లెలో చూసినా బెల్ట్‌షాపులు దర్శనమిస్తున్నాయి. అధికారుల ప్రోత్సాహంతో మద్యం దుకాణదారులు రెచ్చపోతున్నారు. వైఎస్ జగన్‌హయాంలో వేలాది బెల్ట్‌షాపులను తొలగించారు. ప్రభుత్వమే మద్యం దుకాణాలు నిర్వహించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యేలు సిండికేట్ కింగ్‌లుగా మారిపోయారు. కల్తీ మద్యంపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం" అని వారు హెచ్చరించారు.

## అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మండల విద్యాశాఖ అధికారి గంగప్పకు ఇటీవల తెలుగు మాధురి, గుర్రం జాషువా అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి -2 ప్రసన్న లక్ష్మీ ఆధ్వర్యంలో గంగప్పను ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా వక్తలు మాట్లాడుతూ, గంగప్ప ఓ వైపు విద్యాభివృద్ధికి కృషి చేస్తూ మరోవైపు సాహిత్యం, సంగీత రంగాల్లో కూడా సేవలందిస్తూ అవార్డు పొందడం ఎంతో గర్వకారణమన్నారు. 20 ఏళ్ల పాటు విద్యాభివృద్ధికి గంగప్ప ఎనలేని సేవలందించారని కొనియాడారు. అనంతరం ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది, తదితరులు గంగప్పను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తౌసిఫ్అలీ ఖాన్, నందిని, లక్ష్మణ్, ప్రవీణ్, రాజశేఖర్, రేణుక, పైరోజా, ముస్తఫా, లక్ష్మీనరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు జీఎస్టీ ఫలాలు అందాలి

### - అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

ప్రజాభూమి, అనంతపురము

పేద ప్రజలకు జీఎస్టీ ఫలాలు అందాలని అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జిల్లాలోని శింగనమల మండలంలోని నాయనపల్లిక్రాస్ లో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ ఆగ్రో ఏజెన్సీస్ షాపును ఎంపీ, ఎమ్మెల్యేలు సందర్శించి, సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న జిఎస్టిపై అవగాహన కల్పించాలని, ప్రజలకు తెలియజేయాలని వారు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటింటికి కూడా సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ పేరుతో ట్యాక్సుల భారాన్ని తగ్గించాం అనేది తెలపాలని, జీఎస్టీ తగ్గింపు అనేది ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికి కూడా లబ్ధి చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

గురువారం , 9 అక్టోబర్, 2025


## దాతల దాతృత్వ సహకారం ఎనలేనిది

**- ఎంఇఓ స్టాలిన్ ఐజాక్ - దివ్యాంగ చిన్నారులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ**



ప్రజాభూమి, వేంపల్లె

దాతల దాతృత్వ సహకారం ఎనలేనిదని ఎంఇఓ స్టాలిన్ ఐజాక్ అన్నారు. బుధవారం రిటైర్డ్ ఉపాధ్యాయుడు సింగారెడ్డి నరసింహారెడ్డి, సుకన్య దంపతుల 40వ పెళ్లి రోజు వేడుకలను స్థానిక భవిత దివ్యాంగుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు దుప్పట్లు, స్కూల్ టైలు, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ఎంపిపి పాఠశాల విధ్యార్థులందరికీ స్కూల్ టైలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ పెళ్లి రోజు వేడుకలను దివ్యాంగ చిన్నారుల మధ్య నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు మరవలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హెచ్ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు సులోచన, చంద్రకళావతి, భవిత కేంద్ర సిబ్బంది యశోద, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు మెడికల్ కళాశాలు ముద్దు-పేదలకు,విద్య,వైద్యం వద్దు అనే దూరాలోచన మానుకోవాలి.

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు గమనిస్తే, పేదలకు ప్రభుత్వ విద్యా, వైద్యం వద్దు- ప్రయివేటు మెడికల్ కాలేజీలు ముద్దు అనే విధంగా ఉన్నదని వై యస్ ఆర్ సీ పీ పార్టీ నాయకులు కడప రమణా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జగనన్న,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ప్రభుత్వాలు పేద పిల్లల్ని విద్యా,వైద్య డాక్టర్లు గా తయారుచేసి ,భవిష్యత్ లో రాష్ట్రప్రజలకు ఉచిత వైద్యం అంద చేయాలన్న దూర దృష్టి తో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలు మంజూరు చేయించి నిర్మాణాలు చేసిన వాటిని తుంగలో తొక్కి, ప్రయివేటీకరణ చేయాలన్న ఆలోచన ప్రభుత్వ పెద్దలు చేయడం చాలా హేయమైన చర్య .ఈ రోజుల్లో విచ్చల విడిగా కల్తీ మద్యం తయారీలో అధికార పార్టీ బడానాయకులు ,మండల స్థాయి బ్రాంది షాపులునిర్వహణ, చోట,మోట నాయకులకు, రాష్ట్రమంతా, గ్రామ, గ్రామాన, వీధి, వీధిన బెల్ట్ షాపుల నిర్వహణ కార్యకర్తలకు అప్పగింత,సంపద సృష్టిలో భాగమే.గతకూటమి ప్రభుత్వం లో నీరు చెట్టు పనుల కింద తమ కార్య కర్తలకు జన్మ భూమీ కమిటీల పేరున దోచి పెట్టినట్లు,ఇప్పుడు కల్తీ లిక్కర్ కిక్కుతో మద్యం ప్రియుల ప్రాణాలతో తమ కార్య కర్త లకు సంపద సృష్టించిన ఘనత అధికార కూటమి ప్రభుత్వాలదే

## మోటాకు గిట్టుబాటు ధర లేక రైతన్న ఆర్తనాదాలు

**టమోటా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి తులసి రెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక టమోటాలు రోడ్ల పక్కన పడేస్తున్నారని, టమోటో రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం అంబకపల్లె దొరిగిల్లు రోడ్డు సమీపంలో పారబోసిన టమోటాల ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టమోటా రైతులను ప్రభు త్వము ఆదుకోవాలని అన్నారు. టమోటా పంటకు పెట్టిన పెట్టుబడులు కూడా రైతులకు రాలేదన్నారు. పంట బాగా పండి చేతికి వచ్చే సమయానికి టమోటా ధరలు పతనం కావడంతో టమోటా రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ప్రభుత్వం వెంటనే టమోటా రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి హేయమైన చర్య

**అడ్వకేట్ మీద కఠినమైన చర్యలు తీసుకోవాలి**

**దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్**

ప్రజాభూమి, పులివెందుల



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సీజే ఐ జస్టిస్ బి ఆర్ గవామ్ ఒక అడ్వకేట్ దాడి చేయడం అధ్యక్షుడు డాక్టర్ కోలాప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ పై దాడి చేయడం కుల మదానికి పరాకాష్ట అని, అడ్వకేట్ మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని, అలాగే బార్ కౌన్సిల్ మెంబర్ షిప్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి అడ్వకేట్లు వల్ల మిగతావారికి కూడా చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇలాంటి వారిని వెంటనే కఠినంగాశిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిది

## పేద విద్యార్థులకు దాతలచే సైకిళ్ల పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



పాఠశాల అభివృద్ధికి మరియు పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం ఎనలేనిదని ఎంఈఓ ఎస్.మస్తాన్ వలి,ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు.ఇటీవల జడ్పీ హైస్కూల్ గా అప్గ్రేడ్ చెందిన తెల్లపాడు హై స్కూల్ నందు చదువుతున్న కొండపేట గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులకు గ్రామంలోని యువ నాయకుడు దేవసాని మోహన్ రెడ్డి,సాఫ్ట్ వేర్ ఇంజనీర్ బొంత రమణయ్య లు సైకిళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి హాజరైన మస్తాన్ వలి,రమణారెడ్డి మాట్లాడుతూ గతంలో ముగ్గురు విద్యార్థులకు సైకిళ్ళతోపాటు ఆట వస్తువులు,ప్రస్తుతం ఇద్దరు విద్యార్థులకు సైకిళ్ళు అందజేసిన దాతలు మోహన్ రెడ్డి, రమణయ్యల దాతృత్వం వెలకట్టలేనిదన్నారు. వారికి,వారి తల్లిదండ్రులైన దేవసాని నారాయణమ్మ,బొంత సుబ్బయ్యలకు అభినందనలు తెలియజేశారు ఇదే స్ఫూర్తితో గ్రామంలోని నాయకులు యువకులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. పాఠశాలలో తరగతు గదుల కొరత,ఫర్నిచర్ కొరత తీవ్రంగా ఉందన్నారు. ఈ వసతులపై తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు కూడా దాతలు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా బాగా చదివి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. జోజిరావు,ఉపాధ్యాయులు బి.ఎన్.వి ప్రసాద్,మస్తాన్వలి, దాతల కుటుంబ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డులలో సమస్యలను అధికారులతో కలిసి పరిశీలించిన వైఎస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పలు వార్డులలో తలెత్తిన సమస్యలను అధికారులతో కలిసి బుధవారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీ, రాజీవ్ గాంధీ కాలనీ సమీపంలో నీళ్ల ట్యాంకు, జయమ్మ కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్యను అధికారులతో కలిసి పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మోట రాజశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముడి ఆలయ నిర్మాణానికి సహకరిస్తాం :వేలూరు శ్రీనివాస్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని బాకరాపురం జయమ్మ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరాముడి గుడిని వేలూరు శ్రీనివాస్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయమ్మ కాలనీలో శ్రీరాముడు భక్తులు శ్రీరాముని గుడిని నిర్మిస్తుండటం శుభ పరిణామముఅని ఆ శ్రీరాము డు ఆశీస్సులతో కాలనీ వాసులందరికీ మంచి జరుగుతుందని అన్నారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీరాముడి గుడి నిర్మాణ బాధ్యతలు చూస్తున్న నరసింహులు అభి నందించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక కన్వీనర్ కొప్పల శ్రీనివాస్ రెడ్డి, హిందూ ఐక్యవేదిక నాయకుడు అనిమెల రామ్మోహన్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంపార్నపల్లి రోడ్డు సమీపాన కోతి సమాధి వద్ద కొలువై ఉన్న అయ్యప్ప ఆల యంలో బుధవారం హరిహర పుత్రునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగం గా బుధవారం ఉదయాస్తమాన ప్రధాన అర్చకులు గురుస్వామి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అయ్య ప్ప స్వామికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, కర్పూర హారతు లు, అయ్యప్ప నామస్మరణ, తదితర పూజ కైంకర్యాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా గురుస్వామి వెంకటస్వామి రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ప్రతి బుధవారం అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని, రానున్న కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మాల ధారణ ధరించే స్వాములకు ఆలయంలో కావల సిన అన్న ప్రసాదాలు సదుపాయాలను భక్తుల సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం లాగే యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన పులివెందుల డిఎస్పి మురళి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలో నియోజకవర్గంలోని రౌడీషీటర్లకు బుధవారం డిఎస్పి మురళి నాయక్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోఘర్షణకు పాల్పడుతూ , ప్రజలకు జనజీవనానికి ఇబ్బంది కలిగిస్తూ ఘర్షణలకు పాల్పడుతున్న వారిని ఉపేక్షించేది లేదన్నారు.ఎలాంటి అవాంఛనీ సంఘటనకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.ప్రశాంతమైన వాతావర ణంలో జీవనం కొనసాగించాలని భవిష్యత్తును నాశనం చేసుకోకుండా శాంతి వైపు నడుస్తూ పల్లెలను ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు జీవించేలా జీవనం సాగించాలన్నారు.ఈ కార్యక్ర మంలో రూరల్ సీఐ రమణ, తొండూరు ఎస్సై గణ మద్దిలేటి, వేముల ఎస్సై ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## సిగ్గు, ఎగ్గు లేకుండా వీధిన పడ్డ వైసిపి నాయకులు

**కొమరా వెంకట నరసయ్య తీవ్ర వ్యాఖ్యలు**

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ములకలచెరువు చీప్ లిక్కర్ ఘటనను బూతద్దంలో చూపిస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిగ్గు, ఎగ్గు లేకుండా వీధిన పడి టిడిపి నాయకులపై అవాస్తవ ఆరోపణలు చేస్తుండటం హాస్యాస్పదం అని ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి సీనియర్ నేత, రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య విమర్శించారు ఒంటిమిట్టలో విలేకరులతో మాట్లాడుతూ, 3,500 కోట్ల రూపాయల లిక్కర్ స్కాంలో వైసిపి ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు బుక్కై జైళ్లకు వెళ్లడం, ప్రజా దృష్టిని మళ్లించేందుకు చిన్నచిన్న ఘటనలను పెద్దదిగా చూపించడమే వైసిపి లక్ష్యమవుతోందని ఆరోపించారు టిడిపి అధిష్టానం ఇప్పటికే చీప్ లిక్కర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తంబళ్లపల్లె ఇన్చార్జిని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇది పార్టీకి ఉన్న నైతిక ప్రమాణాలను చూపిస్తుందని చెప్పారు. అయినా కూడా ఆ కేసుతో సంబంధం లేని నాయకులకు మరకలు అంటించే ప్రయత్నం చేయడం అసహ్యం కరమైన రాజకీయం అన్నారు వైసిపి నాయకులు గతంలో తమతో కలిసి పనిచేసిన కొందరి సహకారంతోనే చీప్ లిక్కర్ కేసును వెలుగులోకి తీసుకొచ్చిన సంగతి విస్మరించరాదు. కానీ ఇప్పుడు అదే ఘటనను టిడిపి మీదకి తిప్పే ప్రయత్నం చేయడం చులకన చర్య అని వ్యాఖ్యానించారు ముఖ్యంగా, మిథున్ రెడ్డి, చెవిరెడ్డి, తదితర వైసిపి కీలక నేతలు 3,500 కోట్ల లిక్కర్ స్కాంలో తమ ప్రమేయంపై ఎందుకు మౌనంగా ఉన్నారు?, అని ఆయన ప్రశ్నించారు. “వాస్తవంగా వైసిపి నైతిక రాజకీయాలు చేస్తే, ఈ స్కాంలోని అసలైన లబ్ధిదారులను బహిరంగంగా వెల్లడించాలి,” అని డిమాండ్ చేశారు.

## ఒంటిమిట్ట సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడిగా మాడ జయకృష్ణ ఎంపిక

ప్రజా భూమి ఒంటిమిట్ట



ఒంటిమిట్ట మండలం, ఒంటిమిట్ట గ్రామ పంచాయతీకి చెందిన జనసేన పార్టీ నిబద్ధతగల కార్యకర్త మాడ జయకృష్ణ ఒంటిమిట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) బ్యాంక్ అధ్యక్షుడిగా ఎంపిక అయ్యారు. ఈ ఎన్నికలో జనసేన పార్టీ అధిష్ఠానం, రాజంపేట నియోజకవర్గ సమన్వయకర్త అతికారి కృష్ణ నాయకత్వంలో కూటమి పార్టీల మధ్య సమన్వయం ముఖ్య పాత్ర పోషించిందని నాయకులు తెలిపారు ఈ సందర్భంగా అధ్యక్షుడిగా నియమితుడైన మాడ జయకృష్ణ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే మా లక్ష్యం. బ్యాంక్ ద్వారా రైతులకు అవసరమైన రుణాలు, సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలు సులభంగా అందేలా కృషి చేస్తాం. అభివృద్ధి పారదర్శకంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూస్తాం. పార్టీ నాపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు.” అని అన్నారుఈ ఎంపికతో ఒంటిమిట్ట మండల జనసేన కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది స్థానిక టిడిపి, బిజెపి, జనసేన కూటమి నాయకులు మాడ జయకృష్ణకు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా జై కృష్ణ తండ్రి మాడ జయరాం, మామ డాక్టర్ కృష్ణ అభినందనలు తెలిపారు రైతుల సమస్యలను అర్థం చేసుకుని సమర్థవంతంగా పరిష్కరించే నాయకుడిగా ఆయన రాబోయే రోజుల్లో నిలుస్తారని కూటమి నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కొత్త నాయకత్వం ద్వారా ఒంటిమిట్ట సొసైటీ అభివృద్ధి దిశగా కొత్త ఉత్సాహం, దిశానిర్దేశం లభిస్తుందన్నది గ్రామస్థుల అభిప్రాయం.

## ఒంటిమిట్ట పీఎస్ఐగా జి. ప్రణయ్ కుమార్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



చాలా రోజులుగా పోలీస్ శాఖలో స్థిరత లేని పరిస్థితుల్లో ఉన్న ఏకశిలా నగరం ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్లో, తాజాగా జి. ప్రణయ్ కుమార్ రెడ్డి గారు కొత్తగా పీఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు ఆంధ్రప్రదేశ్లో భద్రతా పరంగా ప్రాధాన్యం ఉన్న ప్రాంతాల్లో ఒకటిగా పేరొందిన ఒంటిమిట్టలో పోలీస్ నిర్వహణ మరింత పటిష్టంగా ఉండేలా చిత్తశుద్ధితో పనిచేస్తానని ప్రణయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇంతకుముందు ఆయన చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్లో ట్రైనీ ఎస్సైగా విధులు నిర్వహించారు. ఇప్పుడు కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఒంటిమిట్టకు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట సీఐ బాబు మాట్లాడుతూ, “ఒంటిమిట్ట ప్రాంత ప్రజలకు న్యాయం చేయడంలో, శాంతిభద్రతలు కాపాడడంలో ప్రణయ్ కుమార్ రెడ్డి పాత్ర కీలకంగా ఉంటుందని విశ్వసిస్తున్నాం” అని తెలిపారు గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు పి ఎస్ ఐ జి. ప్రణయ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.పౌరులు శాంతియుత వాతావరణాన్ని మెరుగుపరచడంలో పోలీసులు తీసుకుంటున్న బాధ్యతను అభినందించారు.

## అన్యాయం జరిగింది మాకు న్యాయం చేయండి

## డీఎస్పీని ఆశ్రయిస్తున్న బాధితులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందులలోని స్థానిక ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు బుధవారం పులివెందులడిఎస్పీ మురళి నాయక్ ను కలిశారు. ఈ సందర్భంగా కొంతమంది మహిళలు మాకు అన్యాయం జరిగింది న్యాయం చేయండి అంటూ ఆయనను కలిశారు. వారి సమస్యను సావధానంగా విని సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని వారికి తెలిపారు. రెండు మూడు రోజుల్లో మీ సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు.ఎన్నో రోజుల నుంచి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న పని కావడం లేదంటూ తమ ఆవేదన ఆయనకు తెలిపారు. తప్పకుండా వెంటనే మీ సమస్య పరిష్కారం అవు తుందని వారికి ఆయన హామీ ఇవ్వడంతో బాధిత మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డిఎస్పి తో పాటు, రూరల్ సి ఐ ఎన్ వి రమణ పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 పై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పోరుమామిళ్ల లో ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 పైన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం చేపట్టిన జిఎస్టి 2.0 కార్యక్రమం పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగకరమని కళాశాల ప్రిన్సిపాల్ కె రామిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పురాణ ఇతిహాసాలు మన సంస్కృతికి ప్రతిరూపాలు: ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంత నిలయాలు

## భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శనిఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉన్నప్పటికీ అశాంతితో అలమటిస్తున్నాడని, అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతిని కలిగిస్తాయని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం అనంతపురంలో భాగవత సప్తాహం కార్యక్రమంలో పాల్గొంటూ రామాయణం ,మహాభారతం ,మహా భాగవతం ఈ పురాణ ఇతిహాసాలు భారతీయ సంస్కృతి సాంప్ర దాయాలకు ప్రతిరూపమన్నారు.ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో రామాయణం చెబుతుంది .ధర్మార్థ కామమోక్షాలను తెలియజేసే ధర్మ శాస్త్రము ,నీతి శాస్త్రము మహాభారతం .మహా భాగవతం మోక్ష శాస్త్రం . ధ్రువుడు, ప్రహ్లాదుడు , ముచికుందుడు, అంబరీష్యుడు మొదలగు భాగవతోత్తముల కథల ద్వారా విజ్ఞానాన్ని అందించే మోక్ష శాస్త్రమే భాగవతం .భాగవతాన్ని చదివినా,విన్నా ,భాగవత సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహించినా మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి. అనేకమంది భాగవతులు నిరంతరము భాగవత సప్తాహ కార్యక్రమంలో పాల్గొంటూ సమాజాన్ని మంచి బాటలో నడిపిం చాలని చూస్తున్నారు. వీరిలో



చాలామంది ఆర్థిక పరిస్థితి బాగా ఉండదు . అటువంటి భాగవతులకు కళాకారుల పింఛను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు .ఈ భాగవత సప్తాహం కార్యక్రమంలో భాగవతులు చాగంటి బాలకృష్ణారెడ్డి, అమర్నాథ్, రాజ మునీంద్ర,రామకృష్ణారెడ్డి, చిన్నసుబ్బయ్య ,నాగేశ్వర్ రెడ్డి,రాజీవ్ రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి ,పూలనజీర్, బ్రహ్మానంద రెడ్డి, అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న ,బండారు వెంకటేశు, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 09, అక్టోబర్ 2025

# ఎయిడ్స్ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ...

- డాక్టర్ సి.ఆర్.రెడ్డి పేరు మీద ఆరోగ్య సంజీవని కార్యక్రమం
- ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సద్వినియోగం చేసుకున్న గూడూరు పేద ప్రజలు



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్ :

గూడూరులోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం డా సి ఆర్ రెడ్డి ఆరోగ్య సంజీవని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పేద ప్రజలందరికీ వైద్య నారాయణుడిగా పేరొందిన డాక్టర్ సి.ఆర్.రెడ్డి స్ఫూర్తిగా, ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు..ఈ సందర్భంగా డాక్టర్ జనార్ధన్ రెడ్డి, డాక్టర్ రోహిణిల సంపూర్ణ సహకారంతో 30 మంది ఎయిడ్స్ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి నెలా క్రమం తప్పకుండా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేస్తున్నాం. ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్ జనార్ధన్ రెడ్డి, డాక్టర్ రోహిణి లకు కృతజ్ఞతలు, అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న, ప్రగతి సేవా సంస్థ ట్రెజరర్ కాటూరిశ్రీనివాసులు, కుటుంబ సభ్యులు వాకాటి రామ్మోహనరావు, రిటైర్డ్ ఎస్సై ప్రభాకర్, పిల్లిల శ్రీనివాసులు, డీఎంసీ సభ్యులు వెంకటేశ్వరరావు, వాచ్ షాప్ రాము, కుమార్ నాయుడు, కేఆర్ఎం, శ్యామ్,వెంకట్రావు, హాస్పిటల్ సిబ్బంది సాయి తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పద భూముల రీసర్వే



ప్రజభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలం రంగనాథ పురం రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 5లో వివాదాస్పద భూము ల్లో జిల్లా సర్వేయర్ మంగ ళవారం సర్వే చేపట్టారు. బాధితులు వెంకటేశ్వర్లు అందించిన సమాచారం మేరకు 2023 లో జరిగిన రీసర్వేలో తనకు చెందిన సర్వే నంబర్ 5/1బిలో 1.11 సెంట్లు గాను0 0.99 సెంట్లు నమోదు చేయడంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడుసార్లు ఫిర్యాదు చేయడంతో జిల్లా సర్వేయర్ మంగళవారం సర్వే చేపట్టారన్నారు.సర్వేలో స్థానికులు పిట్టి పరంధామయ్యకు చెందిన సర్వేనెంబర్ 5/1ఏలో 2.22 సెంట్లు గాను 2.44 సెంట్లుగా నమోదై ఉన్నట్లు గుర్తించారన్నారు. రీసర్వేలో పిట్టిపరంధామయ్యకు ఎక్కువగా నమోదైన0.22 సెంట్లలో 0.12 సెంట్లు తనకు చెందిందిగా జిల్లా సర్వేయర్ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.


# "సమగ్ర ఆరోగ్య ప్రచార రథం" ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహనలిలి



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో నవజీవన్ ఆర్గనైజేషన్ –సి.సి– పి.యు– ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో " ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం లో భాగంగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు "సమగ్ర ఆరోగ్య ప్రచార రథం" ద్వారా నిర్వహించారు. నాయుడుపేట మండలం లోని " తుమ్మూరు, తిమ్మాజికండ్రిగ గ్రామాలలో మరియు మరియు నాయుడుపేట లోని రైల్వేస్టేషన్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ కె. బాలాజి మాట్లాడుతూ "సమగ్ర ఆరోగ్య ప్రచార రథం" ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతున్నామని, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. కార్యక్రమాలన్నింటిలో ప్రాజెక్టు మేనేజర్ కె. బాలాజి, ఓ.ఆర్.డబ్ల్యూలు యమ్. సాయి లక్ష్మి, టి. శ్రావణి, పి.ఇ లు, 350 మంది ప్రజలు పాల్గొన్నారు.

# చిట్టమూరు మండలంలో భారీ వర్షం



ప్రజభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలంలో బుధ వారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం దంచి కొట్టింది. మండల వ్యాప్తంగా మధ్యాహ్నం వరకు ఎండ అధికంగా కాసినప్పటికి సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారింది. అనంతరం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది పలు గ్రామాల్లో ఉరుములతో కూడిన భారీ గాలులు వీస్తుండడంతో పిడుగులు పడే అవకాశం ఉంది అని అన్నారు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు తెలిపారు.వరినట్లు వేసుకునేందుకు సరైన సమయంలో వర్షం పడుతుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# జి ఎస్ టి పై అవగాహన సదస్సు

- కార్యక్రమంలో ఆర్ ఎం ఓ సివిల్ సర్జన్ డా. రామ నారాయణ రెడ్డి
- ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ప్రమీల దేవి





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్ పై మంగళగిరి, గుంటూరు, డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కమీషనర్ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాలు మేరకు కార్యక్రమంలో ఆర్ ఎం ఓ సివిల్ సర్జన్ డా. రామ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పేషెంట్, అటెండర్ లకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ప్రమీల దేవి పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా డా. రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మేరకు ప్రతి కుటుంబానికి రూ 15000/– వరకు ఆదా అవుతుందని, రోజు వారీ ఉపయోగించే చాలా వస్తువులపై, జి ఎస్ టి 0 లేదా 5 శాతం ఇప్పుడు, ప్రధానంగా 2 పన్ను స్లాబ్ లు మాత్రమే, 99 శాతం వస్తువులు మరియు పన్ను రహితంగా ఉన్నాయు లేదా 5 లేదా 18 శాతం జి ఎస్ టి ని కలిగి ఉన్నాయన్నారు. ఆరోగ్యం మరియు జీవిత భీమా గతంలో 18 శాతం వున్నది ఇప్పుడు పూర్తిగా లేదు, దానివలన 18 శాతం వరకు డబ్బులు ప్రజలకు ఆదాయం సమకూరు తున్నదని, అలాగే మందులు విషయమై గతంలో 12 శాతం వన్నది, ఇప్పుడు కొన్ని మందులు పై పూర్తిగా జీరోపన్ను 32 రకాల వ్యాధుల కొరకురోజు వారి వాడే మందులపై (ప్రాణాంతక వ్యాదులు, కాన్సర్, తీవ్రమైన వైరస్ –టీబీ, హెచ్ఐవి / ఎయిడ్స్, మొదలుగునవి )పూర్తి స్థాయి లో పన్ను లేనందున, ప్రజలకు ఆర్ఠిక%శీ%గా చాలా వారు మిగులు ఉంటుందని, తద్వారా వ్యక్తి గతంగాను, కుటుంబ పరంగా ఆదాయం కలిగి కుటుంబము ఆరోగ్యంగా ను, సంతోషం గా ను, ఆర్ధికంగా కలిగి ఉంటారని, ప్రభుత్వం ప్రజలకు కల్పించిన ఈ మంచి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని, సకుటుంబ పరంగా ఆరోగ్యంగా వుండాలని, ఆసుపత్రి లో కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డా. ఆర్ ఆర్ రెడ్డి సి ఎస్ ఆర్ ఎం ఓ గర్భవతులు, వారి కుటుంబ సభ్యులకు మాతా శిశు ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. డా. అనంత నిర్మలమ్మ, లెక్చరర్ ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు వ్యక్తి గత ఆరోగ్యం,బాలింత సమయంలో తీసుకోవలసిన పరిశుభ్రత, పోషక ఆహారం, తల్లి పాలు ప్రాముఖ్యత, వ్యాధి నిరోధక టీకాలు పై అవగాహన కల్పించడం జరిగింది. తద్వారా ప్రభుత్వం సప్లై చేసిన సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ పత్రికలను ను అధికారులు తో కలసి ప్రారంభోత్సవం చేసి, అవగాహన కొరకు తల్లులకు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. ఠాగూర్, డా. శ్రీనివాసులు, డా. శ్రీకర్ రాజు, శ్రీ మతి కళావతి ఇంచార్జి నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ –2 హెడ్ నర్స్, స్టాఫ్ నర్సస్ లు సెక్యూరిటీ ఆఫీసర్ చంద్రశేఖర్, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిట్టమూరు మండలంలో అడ్డగోలుగా చెట్లు నరికివేత

- నామమాత్రంగా అపరాధ రుసుములు విధిస్తున్న అధికారులు
- సుప్రీంకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతున్న అధికార యంత్రాంగం
- చూసి చూడనట్టు పట్టి పట్టనట్టు ఉంటున్న అధికారులు
- వాల్టా"చట్టానికి తూట్లు పొడుస్తున్న అధికారులు
- "కట్టే" కొనుగోలు దారులకు... అధికారులకు మధ్య ములాఖాత్ ఏమిటి..?



ప్రజభూమి రిపోర్టర్ – చిట్టమూరు

"పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు".... "మొక్కలను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం" ఇలాంటి నినాదాలు అన్ని కాగితాలకే పరిమితం అవుతున్నాయి. పర్యావరణ దినోత్సవం, వన మహోత్సవం వంటి ప్రత్యేక సందర్భాలలోనే అందరికీ ప్రకృతిపై ప్రేమ పుట్టుకొస్తుంది. మిగిలిన రోజులలో యద్దేచ్ఛగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. తిరుపతి జిల్లా చిట్టమూరు మండలంలోని ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేట్ స్థలాలలో ఉన్న చెట్లను కూడా నరికేస్తున్నారు. కనీస అనుమతులు తీసుకోకుండా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. చిట్టమూరు మండలంలో పచ్చదనం పరిరక్షణకు కట్టుబడి ఉండాల్సిన అధికారులే నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేకుండా చెట్ల నరికివేత నిర్బంధం లేకుండా సాగిపోతుండగా, సంబంధిత శాఖలు మాత్రం కళ్లుమూసుకుని ఉన్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**చట్టం ఉన్నా, అమలు ఎక్కడ..?**

వాల్టా చట్టం ప్రకారం చెట్ల నరికివేత, రవాణా రెండింటికీ అనుమతులు తప్పనిసరి. కానీ చిట్టమూరు మండలంలో ఈ నియమాలు అమలు అవుతున్నట్లు కనబడటం లేదు. చెట్లు నరికినా, కట్టెలు అమ్ముడైనా ఎవరూ ఆపడం లేదు. "ఇది అధికారుల కనుసన్నలు లేకుండా ఎలా సాధ్యమవుతుంది?"

**చట్టం ఏం చెబుతుందంటే...**

వాల్టా ప్రకారం ప్రైవేటు భూమిలో పెంచుకున్న చెట్లను నరికేయాలంటే ముందుగా తహసీల్దారుకు దరఖాస్తు చేసుకోవాలి. వారు అనుమతించాక వాటిని కొట్టాలి. అనుమతుల్లేకుండా ఎవరైనా చెట్టను నరికితే దాని విలువ ఆధారంగా ఒకటి నుంచి అయిదు రెట్లు అదనంగా జరిమానా విధిస్తారు. దీంతో పాటు ఒక చెట్టును కొట్టేయాలనుకునేవారు ముందుగా రెండు మొక్కలను నాటాలి. అప్పుడే తొలగించేందుకు అనుమతినిస్తారు. పట్టాభూములు, పొలం గట్లపై పెంచిన వాటిపై హక్కు రైతులు తమకే ఉంటుందని అనుకుంటారు. కానీ రైతులు వారి పొలాల్లోని చెట్లను తొలగించాలన్నా నిబంధనలు పాటించాల్సిందే. చిట్టమూరు మండలంలో వాల్టా చట్టం అమలు విఫలమవుతుండటంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యాన్ని వదిలి కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఈ ప్రాంతం తీవ్రమైన పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

**భారతదేశ అత్యున్నత ధర్మాసనం ఏం చెబుతుంది..?**

చెట్లను నరికి వేయడం మనుషులను చంపడం కంటే దారుణమైన ప్రక్రియ అని సుప్రీంకోర్టు పేర్కొంది, అక్రమంగా నరికిన ప్రతి చెట్టుకు ఒక వ్యక్తికి రూ.లక్ష జరిమానా విధించింది. సుప్రీం కోర్టు యొక్క ఈ వ్యాఖ్యలు 2025 మార్చి 26న ఆగ్రాలో జరిగిన ఒక కేసులో వెలువడినవి, అక్కడ 454 చెట్లను అనుమతులు లేకుండా నరికివేశారు. ఈ సందర్భంలో కోర్టు చెట్లను నరికివేయడం వల్ల పచ్చదనాన్ని తిరిగి పొందడానికి వందేళ్ల వరకు పడుతుందని ' అభయ్ ఎస్ ఓక , ఉజ్జల్ భుయాన్ తో కూడిన ధర్మాసము ఈ వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ విషయంలో దయ చూపకూడదు.పెద్ద సంఖ్యలో చెట్లు నరికి వేయడం మనిషిని చంపడం కంటే దారుణం"అని ధర్మాసనం పేర్కొంది.

**తూ..తూ మంత్రంగా తనిఖీలు..**

ఇష్టానుసారం చెట్లను నరికివేయకుండా అడ్డుకునేందుకు, అక్రమ రవాణా నియంత్రణకు మండల, డివిజన్, నియంత్రణ విభాగాలుంటాయి. ఆయా కమిటీలకు మండల స్థాయిలో తహసీల్దారు, డివిజన్లో రెవెన్యూ అధికారి అధ్యక్షులుగా వ్యవహరిస్తుంటారు. వారి ఆదేశాల మేరకు అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. వాల్టా నిబంధనలను తుంగలో తొక్కి చెట్లను నరికేసినా.. అక్రమంగా తరలిస్తున్నా పట్టుకోవాలి. క్షేత్రస్థాయిలో అదేమీ జరగట్లేదు. తనిఖీలను సైతం తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారు. అప్పుడప్పుడు పట్టుబడిన వారికి నామమాత్రంగా అపరాధ రుసుం విధించి వదిలేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

# రాహుల్ గాంధీ కి మద్దతుగా ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

పట్టణంలోని ఏఐసీసీ పిలుపుమేరకు పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం రేణిగుంట మండలం, మామండూరు పంచాయితీ నందు ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం పై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు విచ్చేసి భారతదేశంలో ఓట్ల పై జరుగుతున్నటువంటి అవకతవకలను ఎండగడుతూ రాహుల్ గాంధీ గారికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుల వలె అండగా ఉంటారని తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం కు ప్రజలలో పూర్తి మద్దతు లభిస్తుందని రాబోవు రోజుల్లో రాహుల్ గాంధీ తెలిపిన విధంగా ఈ ఓట్ల కుంభకోణంపై ప్రజలు సరైన రీతిలో తీర్పునిస్తారని మార్పు తథ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, గుణశేఖర్, షేక్ ఆసిఫ్, తేజ, నగేష్,బద్రి,ప్రశాంత్, యువరాజ్, ప్రతాప్,చరణ్ తదితరులు పాల్గొన్నారు



# సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన సదస్సు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతిలోని యూత్ హాస్టల్ లో ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం విభాగం వారు సమాచార హక్కు చట్టం– 2005 పైన సహాయక సంఘ సభ్యులు, మహిళలకు, రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విభాగంలో ఉన్నటువంటి ఎలాంటి సమాచారం అయినా తెలుసుకోవాలి అనుకున్న వారు సమాచార హక్కు చట్టం – 2005 నిబంధనల ప్రకారం వారు చలానా కట్టి తగు సమాచార నిమిత్తం అప్లికేషన్ దాకల్ చేసుకున్న వారికి 30 రోజులలోపు వారికి కావాల్సిన సమాచారాన్ని వారికి పోస్ట్ ద్వారా గాని లేదా సంబంధిత డాక్యుమెంట్స్ ద్వారా గాని సమాచారం అందించడం జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎ. షణ్ముగం గారు వివరించడం జరిగింది. ఈ సమాచార హక్కు చట్టం – 2005 ప్రకారం ఎలాంటి సమాచారం అయినా కూడా సంబంధిత డిపార్ట్మెంట్స్ లలో మనం చలనా కట్టి మనకు కావలసిన సమాచారాన్ని 30 రోజుల లోపు తెలుసుకోవచ్చు అని ఈ చట్టం ప్రాముఖ్యత గురించి డ్వాక్రా మహిళలకు, రైతులకు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కూడా సమాచార హక్కు చట్టం 2005 పైన ఒక రోజు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వారికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ అవగాహన సదస్సు సహాయ సంఘ సభ్యులు, మహిళలు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# తిరుపతిలో జాతీయ స్థాయి సహకార వర్క్ షాప్

- రాష్ట్ర సహకార కమీషనర్, సహకార సంఘాల రిజిస్ట్రార్ ఎ. బాబు
- ప్రభుత్వ సహకార మంత్రిత్వశాఖ కార్యదర్శి డా. అశీష్ కుమార్ భూటాని
- సహకార రంగం అభివృద్ధి -డిజిటలైజేషన్, గ్రైన్ స్టోరేజ్





ప్రజాభూమి ప్రతినిధి- తిరుపతి: భారత ప్రభుత్వం సహకార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకార శాఖతో కలిసి, "సహకార రంగం అభివృద్ధి – డిజిటలైజేషన్, గ్రైన్ స్టోరేజ్, ఎం-పాక్స్ విస్తరణ, కోఆపరేటివ్ బ్యాంకింగ్ బలపరిచే దిశగా" అనే అంశంపై జాతీయ స్థాయి రెండు రోజుల వర్క్ షాప్ బుధవారం ఉదయం తిరుపతి తాజ్ హోటల్ లో ప్రారంభ మైంది. ఈ సందర్భంగా రెండు రోజుల సదస్సును రాష్ట్ర సహకార కమీషనర్ మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్ ఎ. బాబు, భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వశాఖ కార్యదర్శి డా. శ్రీ అశీష్ కుమార్ భూటాని, అదనపు కార్యదర్శులు పంకజ్ కుమార్ బన్సాల్, రవీంద్ర కుమార్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులు ఆనంద్ కుమార్ ఝా, రమణ్ కుమార్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం వారికి పుష్పగుచ్చాలను అందించి శ్రీవారి ప్రతిమలను కానుకగా సమర్పించారు. సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి డా. అశీష్ కుమార్ భూటాని, ఐఏఎస్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహిస్తున్న శ్రేణిలో నేడు ఐదవ వర్క్‌షాప్ ను తిరుపతి పట్టణంలో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలను క్రమం తప్పకుండా, నిరంతరం నిర్వహిస్తున్నామని, ఇది మన అందరి విజయానికి నిదర్శనమన్నారు. ఈ పవిత్ర నగరమైన తిరుపతికి మీ అందరినీ సాదరంగా స్వాగతిస్తున్నానన్నారు. ఈ నగరాన్ని ఎన్నుకోవడంలో ఎంతో ఆలోచన, ప్రణాళిక ఉందని మీలో కొంతమంది ఇక్కడి చారిత్రక ప్రదేశాలు, ఆలయాలను సందర్శించాలని నేను ఆశిస్తున్నానన్నారు. గత సదస్సులో చెప్పినట్లు గా, ఈ సమావేశాలను ఒక కొత్త దిశలో తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈసారి తాము నిర్వహిస్తున్న కార్యక్రమంలో మంత్రిత్వ శాఖ యొక్క ప్రధాన కార్యాచరణలను చర్చించనున్నామన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న రాష్ట్రాలు తమ ప్రెజెంటేషన్ లు ఇవ్వనున్నాయని, మరికొన్ని సంస్థలు ఆన్లైన్ ద్వారా పాల్గొనబోతున్నాయని అన్నారు. అంత ర్జాతీయ సహకార దినోత్సవానికి సంబంధించిన ఈ సంవత్సరం ముగింపు దశలో ఉన్నామని, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాష్ట్రాల సహకారంతో ఇవి విజయవంతంగా నిర్వహించబడ్డాయని, ఏ రాష్ట్రంలో ఏమి జరిగిందీ, ఇంకా ఏమి చేయాల్సి ఉందీ అన్న దానిపై సమీక్ష ఉంటుందన్నారు. ఇందులో బెంచ్‌మార్కింగ్, నేర్చుకున్న పాఠాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరుగుతుందన్నారు. సహకార బ్యాంకింగ్ రంగంలో రాష్ట్రాల నుండి మరింత లోతైన ఆలోచనలు రావలసిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై ప్రత్యేక సెషన్ ఉ ంటుందన్నారు. మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు తీసుకున్న చర్యలు మరియు రాష్ట్రాలతో కలిసి తీసుకోవాల్సిన చర్యలను ఇందులో చర్చిస్తామన్నారు. ఇటీవల జూలైలో ప్రారంభించిన జాతీయ సహకార విధానం గురించి కూడా మాట్లాడతామని, మేము ఇప్పటికే రాష్ట్రాలకు లేఖలు రాసామన్నారు. గత మిస్సోరీలో జరిగిన సహకార మంత్రుల సమావేశంలో చర్చించిన విషయాలను మరియు విధానాలపై అమలు స్థితిని కూడా సమీక్షిస్తామన్నారు. కొత్త రంగాల్లో తాము చేస్తున్న ప్రయత్నాలపై కూడా చర్చ జరుగుతుందన్నారు. సహకార టాక్సీలు, ఇన్సూరెన్స్ రంగం మొదలైన వాటిలో రాష్ట్రాల భాగస్వామ్యం ఎలా ఉండాలో పరిశీలించడం జరుగుతుం దన్నారు. త్రిభువన్ శేఖర్ విశ్వవిద్యాలయం ప్రారంభమై సెప్టెంబర్ 1 నుంచి తరగతులు మొదలయ్యాయని, రాష్ట్రాలలో సహకార విద్యా వ్యవస్థను ఎలా అనుసంధానించాలో, పాఠశాలలు ఎలా స్థాపించాలో ఈ విషయాలపై చర్చించనున్నామన్నారు. పాలు మరియు డైరీ రంగంలో కొన్ని రాష్ట్రాలు అమూల్ మోడల్‌ను అనుసరిస్తూ మంచి కార్యక్రమాలు చేపట్టాయని, వాటిని ప్రెజెంటేషన్ల రూపంలో చూడడం జరుగుతుందని, కేంద్రం కంటే రాష్ట్రాల గొంతుకను ఎక్కువగా వినాలన్నదే ఈ వర్క్‌షాప్ ఉద్దేశమ న్నారు. ఇటీవల మంత్రుల బృందం బనస్కాంతా లో రెండు రోజులు గడిపి అక్కడి డైరీ రంగ అభివృద్ధిని ప్రత్యక్షంగా చూడడం జరిగిందన్నారు. ఇతర రాష్ట్రాల్లోనూ అద్భుతమైన కార్యక్రమాలు జరుగుతున్నాయని, వాటిని ఎలా అనుకరించాలో కూడా చర్చిస్తామన్నారు. ఈ వర్క్‌షాప్ అనంతరం మీ అందరికీ ఒక డాక్యుమెంట్ పంపిస్తామన్నారు. ఇందులో వచ్చే మూడు నెలల కార్యాచరణకు మార్గదర్శకంగా ముఖ్యమైన అంశాలు ఉంటాయన్నారు. రాష్ట్ర సహకార కమీషనర్ మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్ ఎ. బాబు ఇ.ఏ.ఎస్.వారి మాట్లాడుతూ 2021లో భారత ప్రభుత్వం సహకార మంత్రిత్వశాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం ద్వారా దేశవ్యాప్తంగా సహకార రంగం విస్తరిం చిందన్నారు. ఇది సహకార ఉద్యమాన్ని బలపరిచే పరిపాలనా, చట్టపర, విధానపరమైన ప్రత్యేక వ్యవస్థను అందించిందని, "సహకార్ సే సమృద్ధి" సహకారాల ద్వారా అభ్యున్నతి అనే దృష్టితో భారత ప్రభుత్వం అనేక పథకా లను అమలు చేస్తోందన్నారు. గ్రామీణ స్థాయి సంఘాల నుండి అగ్రశ్రేణి సంస్థల వరకు ప్రతి సహకారం ఒకే గొడుగు క్రిందకు వచ్చి, అంతర్జాతీ య సహకార సంవత్సరం సందర్భంగా ప్రకటించిన జాతీయ సహకార విధాన స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందన్నారు. సహకారాల పుట్టుక వెనుక ఉన్న భావన చాలా సులభమైనదైనా ఇది చాలా శక్తివంతమైనదని, సంఘాల సామూహిక అవసరాలను కలిసి తీర్చుకోవడం, వ్యక్తులందరూ ఒకరినొకరు గుర్తించి, పరస్పర సహకారంతో సాధించలేనిదాన్ని సాధించగలగడం సహకారం యొక్క మూలసారం అన్నారు. అయితే కాలక్రమంలో, గ్లోబలైజేషన్ మరియు సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా మలుచుకోలేక, అనేక సహకార సంస్థలు తమ ప్రాముఖ్యత కోల్పోయా యన్నారు. ఉదాహరణకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు సంవత్సరాలుగా పాత విధానాలే కొనసాగిస్తూ, పరిమిత వనరులతో, సభ్యులను ఆకర్షించలేక కష్టంగా నిలబడిందని, సాంకేతికతను పరిష్కారంగా భావించినా, అప్పటి ప్రయత్నాలు అసంపూర్ణంగా మిగిలిపోయాయి లేదా విస్తృత స్థాయిలో అమలు కాలేకపోయా యన్నారు. అయితే, ఇటీవల కేంద్ర ప్రభుత్వ పునరుద్ధరించిన బడ్జెట్ మద్దతు పై దృష్టి సహకార రంగానికి నూతన ఉత్సాహాన్ని తెచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 2021 పాక్స్ లు ఇప్పుడు ఈ పాక్స్ లుగా మారి, పాక్స్ కంప్యూటరైజేషన్ ప్రాజెక్టు కింద డిజిటల్ పద్ధతిలో రియల్ టైమ్ లావాదేవీ లు నిర్వహిస్తున్నాయన్నారు. పాక్స్ లు ఇప్పుడు పెట్రోల్ బంక్‌లు వంటి కొత్త రంగాల్లోకి అడుగుపెడుతున్నాయని, దాదాపు 90 శాతం పాక్స్ లు సి ఎస్ సి లుగా నమోదు అయ్యాయన్నారు. గ్రెయిన్ స్టోరేజ్ ప్రాజెక్ట్ కింద నిర్మిస్తున్న గోదాములు గ్రామీణ నిల్వ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నాయన్నారు. సహకార సంస్థలు ఇకపై కేవలం రైతుల రుణ అవసరాలను మాత్రమే తీర్చడం కాదని, అవి ఆరోగ్య సేవలు (జన ఔషధి కేంద్రాలు), ఆహార ప్రాసెసింగ్, డ్రోన్ ఆధారిత ఎరువుల పంపిణీ మరియు ఇతర నూతన రంగాల్లోకి విస్తరిస్తున్నా యన్నారు. ఈ మార్పు కేవలం సాంకేతికం లేదా సంస్థాగతం మాత్రమే కాదని, ఇది మానవ స్పర్శతో కూడినదన్నారు. సహకార సంస్థలు మరియు రైతుల మధ్య బంధాన్ని మరింత బలపరుస్తుందని, ప్రతి రైతు కుటుం బానికి ప్రభుత్వ పథకాల లబ్దిని అందిస్తుం దన్నారు. ఈ వర్క్‌షాప్ లో మనం ఈ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, చర్చించడా నికి ఇక్కడ చేరామన్నారు. సహకార ఉద్యమం చేసిన ఈ ప్రయాణంపై గర్వపడుతూ, భవిష్య త్తులో కూడా సహకారాలు నిరంతరం అభివృద్ధి చెందుతూ, గ్రామీణ సమగ్ర అభివృద్ధికి శక్తిగా నిలవాలన్న మన నిబద్ధతను పునరుద్ఘాటిద్దా మన్నారు. ఈ కార్యక్రమంలో దేశంలోని అన్ని రాష్ట్రాల సహకార సంఘాల కార్యదర్శులు, రిజిస్ట్రార్లు, సహకార మంత్రిత్వశాఖ, నాబార్డ్, ఎన్‌సీడీసీ మరియు ఇతర అగ్రశ్రేణి సంస్థల ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, అడిషనల్ రిజిస్ట్రార్లు ఎన్.వి.ఆర్.ఆనందబాబు, గౌరీ శంకర్, జాయింట్ రిజిస్ట్రార్ లు శ్రీలక్ష్మి, చిత్తూరు, తిరుపతి డి.సి.ఓ లు లక్ష్మీ, నాగవర్ధన, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్ ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్ చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ రైతు బజార్ ను బుధవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ఈ రైతు బజార్ వ్యయం 50 లక్షలు రూపాయలతో రైతులకు సంబంధించి 54 స్టాల్స్ , నాలుగు రూములు, అదేవిధంగా వాటర్ ప్లాంట్ రైతులకు మెరుగైన సౌకర్యాలతో రైతు బజార్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెప్పిన విధంగానే రైతులకు మెరుగైన సౌకర్యాలతో రైతు బజారును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రైతు బజార్లో సరసమైన ధరలకు నాణ్యత గల కూరగాయలు అందుబాటులో ఉం టాయన్నారు. తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మౌనిక మునిశేఖర్ మాట్లాడుతూ తమ మీద బాధ్యతతో తనకు పదవి ఇచ్చినందుకు ముందుగా చంద్రగిరి ఎమ్మెల్యే నాని కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. తిరుచానూరు వ్యవసాయం మార్కెట్ యార్డ్ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అలాగే స్థానిక ప్రజలు రైతు బజార్‌లో ఉపయోగపడే స్వచ్ఛమైన , నాణ్యమైన కూరగాయలను కొనుగోలు చేయ వచ్చును అన్నారు. రామచంద్రపురం, తిరుపతి రూరల్ మండలం రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, మధు, బడి సుధా యాదవ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు ముని కృష్ణారెడ్డి, సభ్యులు పుష్ప, బేబీ సరోజ, లలితమ్మ, సిద్ధారెడ్డి, శ్రీహరి, జమున ,ఆశ, ముంతాజ్ బేగం, విజయ్ కుమార్,రాదేష్ విజయ్ కుమార్ నాయక్, ప్రసన్న, సాంబశివయ్య, శేఖర్, మార్కెటింగ్ డిపార్ట్మెంట్ డి ఈ జి ఎస్ వినోద్, ఏడి సురేంద్రబాబు, సెక్రటరీ జానకిరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు... ప్రజలకు ఊరట

**- ప్రధానమంత్రి మోడీ, సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక ప్రజానుకూల నిర్ణయం**





ప్రజా భూమి ప్రతినిధి - తిరుచానూరు : దేశవ్యాప్తంగా ప్రజలకు ఊరట కలిగించే మరో ముఖ్య నిర్ణయం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దూరదృష్టి నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక పునరుద్ధరణ దిశగా చేపట్టిన సంస్కరణల ఫలితంగా, 99 శాతం వస్తువులపై జీఎస్టీ తగ్గింపు ప్రకటించడంతో ప్రజలు, వ్యాపార వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కిరాణా సామాను, దుస్తులు, మందులు, స్టేషనరీ, విద్యా అవసరాలపై గరిష్టంగా 5% లోపు మాత్రమే జీఎస్టీ విధించగా, ఇంతకుముందు ఉన్న 18% వరకు పన్ను తగ్గించడం ప్రజలకు పెద్ద లాభమని వ్యాపారులు చెబుతున్నారు. ఆరోగ్య బీమా, రోగనిరోధక సేవలపై కూడా గణనీయమైన తగ్గింపు చోటు చేసుకుంది. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ తీసుకున్న ఈ జీఎస్టీ తగ్గింపు నిర్ణయం చరిత్రాత్మకమైంది. అదే దిశగా సీఎం చంద్రబాబు ప్రజానుకూల పాలనకు కట్టుబడి పనిచేస్తున్నారు. ఈ నిర్ణయం చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలకు పెద్ద స్థాయిలో ఊరట ఇస్తుంది అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు వ్యాపారం, విద్య, ఆరోగ్య రంగాల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు ఈ విధమైన కేంద్ర రాష్ట్ర నిర్ణయాలు బలాన్నిస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే పులివర్తి నాని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సి.ఆర్. రాజన్, తిరుచానూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, చిత్తూరు పార్లమెంట్ సెక్రటరీ హరే రామ్ రెడ్డి, తిరుచానూరు జనరల్ సెక్రటరీ సాయి రాయల్ తదితరులు పాల్గొన్నారు. జీఎస్టీ తగ్గింపు నేపథ్యంలో ప్రజలు, వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి క్షమించరానిది

**చట్టపరమైన చర్యలు తప్పనిసరి : న్యాయవాది గజేంద్ర**



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు : దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై కోర్టు లోపలే ఒక న్యాయవాది దాడి యత్నం చేసిన ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. ఈ సంఘటనను న్యాయవాది గజేంద్ర తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీస్తాయని, భవిష్యత్తులో మళ్లీ జరగకుండా ఉండేందుకు కఠినమైన చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వ్యక్తిని తక్షణం అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అతనిని బార్ కౌన్సిల్ నుండి తప్పించివేసి రాజ్యాంగ విలువలను కాపాడాలని గజేంద్ర విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్ తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, చిన్నగొట్టుగల్లు, యర్రావారిపాలెం మండలాలకు సంబంధించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 26 లక్షల 29వేల 766 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే గారు.తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీజడైరీ పాలమిత్రులకు మిక్సీల పంపిణీ




ప్రజాభూమి ప్రతినిధి – యర్రావారిపాలెం : మండలం లోని ఉదయమాణిక్యంలో ఉన్నశ్రీజ బి ఎమ్ సిలో బుధవారం శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో యర్రావారిపాలెం, ఉదయమాణిక్యం పరిధిలోని పాలమిత్రులకు దీపావళి కానుకగా మిక్సీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాకరపేట ఏరియా మేనేజర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీజ ఆర్గనైజేషన్ తమ పాలమిత్రుల సంక్షేమం కోసం ప్రత్యేక బహుమతులను అందజేస్తుందని, ఈ సంవత్సరం కూడా మిక్సీని అందజేయడం జరుగుతోందని తెలిపారు. అలాగే ఆయన చిత్రావతి ఫోడర్ ఆర్గనైజేషన్లో సభ్యత్వం పొందడం ద్వారా పాలసభ్యులకు భవిష్యత్తులో లభించే ప్రయోజనాలను వివరించారు.శ్రీజ పశువైద్య నిపుణులు డా. జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పశువులలో ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. శ్రీజ పిఐబి అధికారి కేశవ మాట్లాడుతూ, "జైకా సంస్థ సపోర్ట్‌తో శ్రీజ సంస్థ గ్రామ మరియు మండల స్థాయిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పాలమిత్రులకు పరిచయం చేశారు. కార్యక్రమం అనంతరం దీపావళి కానుకగా పాలమిత్రులకు మిక్సీలు, సాప్ కిట్లు, క్యారీ బ్యాగ్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పాలమిత్రులతో పాటు సూపర్వైజర్లు చిరంజీవి, దిలీప్, శివ ప్రసాద్, ల్యాబ్ కెమిస్ట్ చరణ్, వెటర్నరీ అసిస్టెంట్ యాదగిరి పాల్గొన్నారు.

# భక్తులకు అందుబాటులో టిటిడి 2026 డైరీలు, క్యాలెండర్లు



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యార్థం టీటీడీ 2026 సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆఫ్ లైన్ లో ఎంపిక చేసిన ప్రాంతాలలోనూ, టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్‌లో భక్తులకు విక్రయిస్తోంది. 2026 సంవత్సరానికి సంబంధించి 12- పేజీలు, 6- పేజీలు, టేబుల్–టాప్–క్యాలెండర్‌లు, డీలెక్స్ డైరీలు, చిన్న డైరీలను, శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి పెద్దసైజు, శ్రీవారి, శ్రీపద్మావతి అమ్మవారు ఇరువురు ఉన్న కేలండర్లను టిటిడి అందుబాటులో ఉంచింది. ముఖ్యంగా తిరుమల, తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం ఎదురుగా సేల్స్ సెంటర్, శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయం సమీపంలోని ధ్యానమందిరం, శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాల్లోనూ, తిరుచానూరులో ఉన్న టిటిడి పబ్లికేషన్ స్టాల్స్‌లలో అందుబాటులో ఉన్నాయి. అంతేకాక విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, హైదరాబాద్ లోని హిమయత్ నగర్ లోని ఎస్వీ ఆలయం, జూబ్లీహిల్స్ లోని ఎస్వీ ఆలయం, బెంగళూరు, న్యూఢిల్లీ, ముంబై, వేలూరులతో పాటు రాజమండ్రి, కర్నూలు, కాకినాడ, నెల్లూరులోని కళ్యాణమండపాల్లో 2026 సంవత్సరం క్యాలెండర్‌లు, డైరీలను భక్తులకు అందుబాటులో ఉంచింది. టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో బుకింగ్ చేసుకున్న వారికి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా వారి ఇంటి వద్దే టిటిడి డైరీలు, క్యాలండర్లను పొందే సౌలభ్యం గతంలో లాగానే ఉంది.

# రహదారుల మరమ్మత్తులకై ఈ.ఎన్.సీకి నల్లపరెడ్డి వినతి



ప్రజాభూమి ప్రతినిధి – కోట తిరుపతి జిల్లా కోట మండలం కోట పంచాయతీ పరిధిలోని పలు ఆర్ అండ్ బీ రహదారుల మరమ్మత్తుల కోసం విజయవాడలో బుధవారం ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ చీఫ్ ఈ.ఎన్.సీ రామచంద్ర రావుకు తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. కోటలోని దళితవాడ నుండి సుబ్రహ్మణ్యం రెడ్డి ఇంటి వరకు దాదరాయిగుంట నుండి ఆర్ ఆర్ టీ థియేటర్ వరకు దాదరాయిగుంట నుండి తిమ్మనాయుడుపాళెం మార్గంలో కోట కొత్త చెరువు వరకు రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వివరించి మరమ్మత్తులు చేయాలని కోరారు. వినోద్ రెడ్డి వినతికి తక్షణమే స్పందించిన ఈ.ఎన్.సీ రామచంద్ర రావు ఈఈ వీరాంజనేయులుతో ఫోన్ లో మాట్లాడారు. సదరు రోడ్లకు నిధులు మంజూరైనందున కాంట్రాక్టర్ తో మాట్లాడి సత్వరమే రోడ్ల మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ.ఎన్.సీ రాంచంద్ర రావుకు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు...

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

గురువారం 09, అక్టోబర్ 2025

# జిల్లాలో మాతృ మరణాలను నివారించేందుకు వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ నియ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు, క్రిమినల్ కేసులు తప్పవు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి

జిల్లాలో మాతృ మరణాలను నివారించేందుకు వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నియ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు, క్రిమినల్ కేసులు ఉంటాయని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కల్లెక్టరేట్ లో ని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారితో కలిసి జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు మరియు చిల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించి సి.ఆర్. రెడ్డి హాస్పిటల్, గూడూరు లో చోటుచేసుకున్న మాతృ మరణంపై స్పందిస్తూ, హాస్పిటల్‌లో ముఖ్యంగా జనరల్ మెడిసిన్ విభాగంలో అనుభవగ్నునలైన వైద్య నిపుణులను, గైనకాలజిస్ట్ లను, అనస్తీసియా, ఆసుపత్రికి తగినంత వైద్య సిబ్బందిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా నియమించుకోవాలని ఆదేశించారు. ఇకపై సిఆర్ రెడ్డి ఆసుపత్రి నందు మాతృ మరణాలు చోటుచేసుకుంటే హాస్పిటల్‌ను సీజ్ చేస్తామని, అలాగే, సదరు ఆసుపత్రి యాజమాన్యంపై రూ. 3 లక్షల జరిమానా విధిస్తూ జిల్లా వైద్య అధికారికి ఆదేశాలు జారీ చేయాలని. అదేవిధంగా, జిజిహెచ్ నెల్లూరు లో జరిగిన మాతృ మరణంపై ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ను వివరణ రాతపూర్వకంగా సమర్పించవలసిందిగా ఆదేశించారు. సంబంధిత ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారుల నుండి మరణాల కారణాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాతృ మరణాలకు గల కారణాలను ప్రాధామిక ఆరోగ్య వైద్యాధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇకపై మాతృ మరణాలు జరగకుండా, ప్రతి గర్భిణీ స్త్రీని హై రిస్క్ ప్రెగ్నెన్సీగా ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు, సహకారాలు సమయానికి అందించాలంటూ ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలను ఆదేశించి రాబోవు కాలంలో ఇలాంటి సంఘటనలు జరిగితే సంబందిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. బాలకృష్ణనాయక్, డిఐఒ డాక్టర్ శాంతకుమారి, డిఎల్ఎటిఒ డాక్టర్ శైలజ, గూడూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పద్మ, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్, ఐసిడిఎస్ పీడీ వసుందర భాయి, సిడిపీఓలు, ఆర్.ఎం.ఓ బ్లడ్ బ్యాంక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, గూడూరు ఏరియా హాస్పిటల్, నెల్లూరు జిజిహెచ్ వైద్యాధికారులు, గూడూరు సి.ఆర్. రెడ్డి హాస్పిటల్ వైద్యులు మరియు యాజమాన్యం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు, మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్.ఆర్. శంకరన్ జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయండి

### -తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతినగరం



ఎస్.ఆర్. శంకరన్ జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యల పరిష్కారంలో భాగంగా బుధవారం అధికారులతో కలసి జర్నలిస్ట్ కాలనిలో పర్యటించారు. జర్నలిస్ట్ కాలనిలో నెలకొన్న సమస్యలను పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, పాత్రికేయులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లడుతూ ఎస్.ఆర్. శంకరన్ జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించామని తెలిపారు. పెద్ద కాలువలో ఎక్కువ చెత్త నిలిచిపోవడం వలన ఇబ్బందిగా ఉందని ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి, డి.ఈలు రమణ, శిల్ప ,శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# సామాన్యులపై భారం తగ్గించడం జీఎస్టీ 2.0 లక్ష్యం

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి: నాగలాపురం



సామాన్యులపై భారం తగ్గించడం జీఎస్టీ 2.0 లక్ష్యమని నాగలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత అన్నారు. బుధవారం ఉదయం కళాశాలలో సూపర్ జీఎస్టీపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. జీఎస్టీ 2.0తో మరింత ప్రయోజనం చేకూరుతుందన్నారు. 22వ తేదీ నుంచి జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు అమల్లోకి వస్తాయని చెప్పారు. దేశంలోని ప్రతి పౌరుడికి వర్తించే ఏకైక పన్ను వస్తు సేవల పన్ను (జీఎస్టీ) అన్నారు. కొత్త జీఎస్టీ 2.0 లో రేట్లు గణనీయంగా తగ్గుతాయని ప్రిన్సిపాల్ అన్నారు. ప్రస్తుత నాలుగు స్లాబ్‌లకు 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతానికి బదులుగా ఇకపై దేశంలో జీఎస్టీ 2.0 కింద రెండు స్లాబ్‌లు 5శాతం, 18 శాతం మాత్రమే ఉంటాయని ఆమె చెప్పారు. ఇది సాధారణ వినియోగ వస్తువులకు ఐదు శాతం, వేరేవాటికి 18శాతం ఉంటుందన్నారు.

# సాధ్యమైనంత త్వరగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తా

### - పార్టీలకు అతీతంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతిరూరల్



ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తునట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. చంద్రగిరి నియో జకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్‌లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా దర్బార్ నిర్వహిం చారు. ఆరు మండలాల నుంచి వచ్చిన ప్రజలు నుండి అర్జీలు స్వీకరించి ఎదుర్కొంటున్న సమస్యను విన్న ఎమ్మెల్యే .ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందజేస్తా అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్, తహసిల్దార్ కార్యాలయలలో ప్రజా వేదిక నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన వారి సమస్యను విన్న ఎమ్మెల్యే . సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తా అని తెలిపిన ఎమ్మెల్యే .ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కూటమి పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బాధ్యతగా పనిచేస్తా

### - పాపకన్ను మధుసూదన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – రాపూరు

మండలం పరిధిలోనే పాపకన్ను మధు రెడ్డి గార్డెన్స్ నందు బుధవారం నిర్వహించిన సమావేశంలో పాపకన్ను మధు రెడ్డి మాట్లాడుతూ.నన్ను నమ్మి నాకు పదవి బాధ్యతలు అప్పగించినందుకు.జగన్మోహన్ రెడ్డి కి అలాగే నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కృతజ్ఞుడై ఋణపడి ఉండటం తో పాటు శక్తి వంచన లేకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేసి రాబోయే కాలంలో వెంకటగిరి నియోజకవర్గం నుండి మన రామన్న ను గెలిపించుకోవడం తో పాటు జగన్ మోహన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.




# తిరుపతి జిల్లాలో ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా స్థాయి క్రమశిక్షణా కమిటీ నిర్వహణ

- ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులందు వైద్యసేవలో పారదర్శకత, సమయానుకూల సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి





తిరుపతి జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా స్థాయి క్రమశిక్షణా కమిటీ నిర్వహించి, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులందు వైద్యసేవలో పారదర్శకత, సమయానుకూల సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా సమన్వయ అధికారి డా. రాజశేఖర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి క్రమశిక్షణా కమిటీని నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద ఐవిఆర్ఎస్ కాల్స్, మెడికల్ ఆడిట్లు, పిజిఆర్ఎస్ (గ్రీవెన్స్) వ్యవస్థలు సమయానికి, సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా, ఆసుపత్రులకు వచ్చే రోగులు, బంధువులకు సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. రోగికి చికిత్స మాత్రమే కాకుండా,వైద్య పరికరాలు, మందులు తదితర వైద్యపరికరాలపై అతనికి లభించే ప్రభుత్వ ప్రయోజనాలపై కూడా అవగాహన కల్పించడం ఆసుపత్రుల బాధ్యత" అని పేర్కొన్నారు. జిల్లాలోని స్విమ్స్, ఎస్వీ ఆర్ఆర్జీ జీహెచ్, టాటా క్యాన్సర్ హాస్పిటల్, పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి మరియు ఎస్వీ అరవింద్ హాస్పిటల్ వంటి సంస్థలు అత్యుత్తమ సేవలు అందిస్తున్నాయని అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా సమన్వయ అధికారి డా. రాజశేఖర్ రెడ్డి జిల్లా మేనేజర్ శివకుమార్ టీం లీడర్లు సంకల్ప హాస్పిటల్ ఎం.డి. డా. అనంత నాగ్ సాయి సుధా హాస్పిటల్ ఎం.డి. డా. సుకుమార్, ఎం.ఎస్. హాస్పిటల్ ఎం.డి. డా. శ్రీధర్, రమాదేవి హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. కిషోర్, ఎస్వీ ఆర్ఆర్జీ జీహెచ్ నుండి డా. గోపి, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్లు, సూపరింటెండెంట్లు ఇతర ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాగలాపురంలో అరకొర బస్సులతో విద్యార్థుల అవస్థలు

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి,



నాగలాపురం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి నాగలాపురంలో పాఠశాల విద్యార్థులు సాయంత్రం వేళ పాఠశాల వదలి ఇంటికి వెళ్లే సమయంలో కావలసిన బస్సులు లేక అవస్థలు పడుతున్నారు. తిరుపతి నుండి సత్యవేడుకు వెళ్లే ప్రతి బస్సు ప్రయాణికుల రద్దీతో వస్తున్నాయి. కనీసం నిలుచుకోవడానికి కూడా స్థలం లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నాగలాపురం నుండి ఊతుకోట వైపు ఇంటికి వెళ్లాల్సిన విద్యార్థులు బస్సుల్లో స్థలం లేకపోవడంతో గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. విద్యార్థులు ప్రయాణికులు పై వేలాడుతూ ప్రయాణించడం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. విద్యార్థులు బస్సు ఎక్కుతున్నా డ్రైవరు బస్సును ఆపకుండా వెళుతూ ఉండడం పై ప్రజలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాలు జారితే ప్రమాదం తప్పదని జనం చర్చించుకుంటున్నారు. పాఠశాల వదిలే సాయంత్రం సమయంలో అదనపు బస్సులు నడపాలని ప్రయాణికులు, విద్యార్థులు కోరుతున్నారు.

# పారిశుద్ధ కార్మికులకు వస్త్రాలు స్వీట్లు పంపిణీ



ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేట

జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు. ఆంధ్రప్రదేశ్ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాలతో బుధ వారం సూళ్లూరుపేట జన సేన పార్టీ నాయకులు శంకు సురేష్ సహకారంతో మునిసిపల్ కమిషనర్ చిన్నయ్య చేతుల మీదగా మునిసిపల్ పారిశుద్ధ కార్మికులలో సుమారు 200 మంది మహిళలకు చీరలు, పురుషులకు పంచెలు స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమలో రాయలసీమ జోనల్ కమిటీ సభ్యులు మా బాషా, సూళ్లూరుపేట మండల అధ్యక్షులు ఆవుల రమణ, నక్కా హరి బాబు, ఆవుల దాసు,కోటి యాదవ్, సాకి హరి,సూరి, జనసేన వీర మహిళలు పద్మజ, సుజాత పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించిన నేదురుమల్లి,మేరిగ మురళీధర్




ప్రజాభూమి ప్రతినిధి – రాపూరు:మండలం

పరిధిలోని పాపకన్ను గార్డెన్స్ లోనేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్,ఎస్ఈసీ సభ్యులు పాపకన్ను మధుసూదన్ రెడ్డి,బొలిగర్ల మస్తాన్ యాదవ్,పాపకన్ను దయాకర్ రెడ్డి, తదితరులు డిజిటల్ బుక్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామకుమార్ రెడ్డి మాట్లాడుతూ.తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హింసా రాజకీయాలకు పాల్పడిన నేతలతో పాటు అక్రమ కేసులు బనాయించిన అధికారులందరినీ చట్టం ముందు దోషులుగా నిలబెట్టి,న్యాయపోరాటం సాగిస్తామన్నారు.అన్యాయానికి గురైన పార్టీ కార్యకర్తలకు డిజిటల్ బుక్ భరోసా లాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్ఈసీ సభ్యులు మస్తాన్ యాదవ్,పాపకన్ను మధుసూదన్ రెడ్డి,వైస్ ఎంపీపీ పెంచల్ రెడ్డి,పాపకన్ను దయాకర్ రెడ్డి,మండల కన్వీనర్ బొడ్డు మధుసూదన్ రెడ్డి,దందోలు నారాయణ రెడ్డి,డాక్టర్ ఖాదర్ బాషా,దుగ్గిరెడ్డి నరసింహ రెడ్డి పిచ్చిరెడ్డి,రాధాకృష్ణ రెడ్డి,మనోహర్ స్వామి,బండి రత్నాకర్ రెడ్డి,పిట్టబోయిన వెంకటసుబ్బయ్య యాదవ్ వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ర్యాలీ



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

పట్టణంలోని నాలుగు వీధుల్లో జీఎస్టీ అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్.ర్యాలీలో శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ప్రారంభించారు ర్యాలీలో కూటమి నాయకులతో కలిసి నేతలు దుకాణదారులు, వినియోగదారులను కలుసి జీఎస్టీ సరళీకరణతో లభించే ప్రయోజనాలను వివరించారు. కొనుగోలుదారులు వ్యాపారులలో అవగాహన పెంపు కోసం ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ అమలుతో వ్యాపార వ్యవస్థలో పారదర్శకత పెరిగింది. ప్రతి పౌరుడు చెల్లించే పన్ను మళ్లీ ప్రజలకే అభివృద్ధి రూపంలో వస్తోంది అని పేర్కొన్నారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ.ప్రతి వ్యాపారి డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించి, పన్ను చెల్లింపులో భాగస్వామ్యాన్ని పెంచాలి అని సూచించారు. ర్యాలీలో శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సీనియర్ టిడిపి నాయకులు చెంచయ్య నాయుడు, పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, కాసరం రమేష్, సుబ్బయ్య, కార్యదర్శి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

గురువారం 09, అక్టోబర్ 2025

# సమాన పనికి సమాన వేతనము ఇవ్వాలి: జేఏసీ

## • ఎస్పీడీసీఎల్ కార్యాలయం నందు జేఏసీ మహా ధర్నా కార్యక్రమం
## • కార్యక్రమంలో డిస్కం పవర్ జేఏసీ కో చైర్మన్ జయమని

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: తిరుపతి ఎస్పీడీసీఎల్ లోని కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం లేక జీతాలు పెరగక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని డిస్కం పవర్ జేఏసీ కో చైర్మన్ జయమని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తిరుపతి ఎస్పీడీసీఎల్ కార్యాలయం ముందు వివిధ జిల్లాల ఉద్యోగ కార్మికులందరికీ తో ఏపీ పవర్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహా ధర్నా కార్యక్రమని నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్కం పవర్ జేఏసీ కో చైర్మన్ జయమని మాట్లాడుతూ ఎస్పీడీసీఎల్ పరిధిలో గత 25 సంవత్సరాల నుంచి డ్రైవర్లు కంప్యూటర్ ఆపరేటర్లు షిఫ్ట్ ఆపరేటర్లు అదేవిధంగా పీస్ వర్క్ గా పనిచేస్తున్నారు, వీళ్ళందరూ కూడా రెగ్యులర్ ఎంప్లాయిస్ కు సమానంగా పనిచేస్తున్నటువంటి వాళ్ళు కనీసం




రూ.12000 నుంచి రూ.27000 వరకు జీతం తీసుకుంటున్నారన్నారు. ఇదే రెగ్యులర్ ఎంప్లాయిస్ ఇన్ని 25 సంవత్సరాలు సర్వీస్ చేసి ఉంటే దాదాపు లక్ష నుంచి లక్ష 50 వేల వరకు జీతలు ఉండేది కానీ ఈ రోజు కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం లేక జీతాలు పెరగక కనీసము 2022 పి ఆర్ సి అరియర్స్ కూడా ఇవ్వలేని పరిస్థితి మేనేజ్మెంట్ ఉందన్నారు. 25 సంవత్సరాలుగా తక్కువ జీతం పనిచేస్తున్నారు, ఏదో ఒక రోజు సంస్థలో విలీనం కాకపోతామా అనే ఆశతో ఎదురు చుస్తున్నారన్నారు. రెగ్యులర్ చేయకపోవడం పక్కన పెట్టి కనీస వేతనము అదే సమాన పనికి సమాన వేతనము ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పవర్ జేఏసీ కాంట్రాక్టు కార్మికుల పక్షాన పక్షాన నిలబడి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరిని కూడా రెగ్యులర్ చేస్తానని ఆనాడు నారా లోకేష్ హామీ ఇవ్వడం జరిగినదన్నారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అధికారం వచ్చిన తర్వాత ఈ ఇరువురు కూడా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను గురించి మాట్లాడే ప్రసక్తే లేకుండా పోయిందన్నారు. కాబట్టి కాంట్రాక్ట్ కార్మికులకు రెగ్యులర్ చేసేంతవరకు కూడా వాళ్ళ న్యాయమైన సమస్యలు పరిష్కాయంత వరకు పవర్ జేఏసీగా ముకుముడిగా పోరాడి సాధించేంతవరకు కూడా కాంట్రాక్ట్ కార్మికుల పరిరక్షణ వేమందరం ఉంటామని కూడా తెలియజేస్తున్నామన్నారు.

# పరిపాలనలో మీడియా పాత్ర కీలకం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

## ప్రజాభూమి తిరుపతి నూతన ఎడిషన్ ప్రారంభం అవ్వడం సంతోషకరం
## శ్రీకాళహస్తిలో ప్రజా భూమి దినపత్రికను తన అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

ప్రజాభూమి ఆర్సిఇంచార్జ్ (రఘు) – శ్రీకాళహస్తి

విజయదశమి సందర్భంగా 12 పేజీలతో నూతన తిరుపతి ఎడిషన్ ప్రింటింగ్ తో తిరుపతి అలిపిరిలో ప్రారంభం అయినా ప్రజాభూమి దినపత్రికకు శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ప్రజా భూమి రీజనల్ బ్యూరో వల్లిపి విద్యాసాగర్ ఆధ్వర్యంలోని శ్రీకాళహస్తి ఆర్సి పరిధిలోని ప్రతినిధులు బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం పరిపాలనలో ప్రజల సంక్షేమం కోసం మీడియా పాత్ర ముఖ్యమైనది అని అన్నారు. బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహం నందు ప్రత్యేకంగా ప్రజా భూమి ప్రతినిధులతో మాట్లాడుతూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక ఎప్పుడు మొదలైంది పత్రిక వివరాలను రీజనల్ బ్యూరో ఇన్చార్జ్ వల్లిపి విద్యాసాగర్ ను అడిగి తెలుసుకున్నారు. అలిపిరి శ్రీవారి పాదాల చెంత ప్రారంభమైన తిరుపతి ఎడిషన్ ను దినదిన అభివృద్ధి చెంది తిరుపతి జిల్లా పరిధిలో పత్రికా రంగంలో ఉన్నత స్థానంలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు శ్రీకాళహస్తి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, శ్రీకాళహస్తి ప్రజా భూమి ఆర్ సి పరిధిలోని ఆర్సిఇంచార్జ్ పెరిమిడి రఘు, తొట్టంబేడు సుధీర్, ఏర్పేడు పాండులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధిలో కార్యదర్శి, వీఆర్ఓల పాత్ర కీలకం - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి అందరికీ అందాలి
- ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి
- సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం :

గ్రామాల అభివృద్ధిలో పంచాయితీల కార్యదర్శి, వీఆర్ఓ ల పాత్ర కీలకమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. బుధవారం వరదయ్యపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయితీల కార్యదర్శి, వీఆర్ఓ లతో పాటు అన్నీ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి విజన్ను అధికారులు అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే కోనేటి అదిమూలం సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. నిధుల సద్వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికి ఉపయోగపడేలా చూడాలని ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. గ్రామాభివృద్ధిలో అధికారుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. ప్రజల సమస్యల



పరిష్కారం కోసం తాను ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఎమ్మెల్యే అదిమూలం స్పష్టం చేశారు. అందుకు అధికారుల సంపూర్ణ సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం పంచాయితీ వారీగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పై పంచాయితీ కార్యదర్శులు విఆర్ఓ లతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నీ శాఖలకు చెందిన అధికారులు, పంచాయితీల కార్యదర్శిలు, వీఆర్ఓలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు

- చోద్యం చూస్తున్న అధికారులు - పట్టించుకోని అధికారులు
- పక్కాగా నిర్మాణాలు చేపడుతున్న అక్రమార్కులు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు

ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి:–

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న ఆక్రమణదారుల పనితీరు. ఓజిలి ఆర్టీసీ బస్టాండ్ ప్రధాన రహదారి ని ఆనుకుని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. పలువురు ఆర్అండ్బీకి చెందిన స్థలాల్లో నిర్మాణాలు నిర్మిస్తున్నారు. మెయిన్ రోడ్డు ఇరుకుగా వుండడం, దీనికితోడు వ్యాపారులు ఆక్రమిస్తుండడంతో సమస్య పెరిగిపోతున్నది. ఆర్అండ్బీ, పంచాయతీ అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు ఓజిలి బస్టాండ్ రోడ్డు ఇరువైపులా ఆర్ అండ్ బి రహదారి భరించులు దర్జాగా అక్రమ నిర్మాణ చేపట్టి ఆక్రమిస్తున్నారు. రహదారిని ఆక్రమించి రేకుల షెడ్ , భవనాలు నిర్మించిన పట్టించుకునే వారే కరువయ్యారు. ప్రభుత్వ స్థలాలను అక్రమార్కులు దౌర్జన్యంగా కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు .సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు పెట్రేగిపోతున్నారన్న వాదన వినిపిస్తోంది.సంబంధిత అధికారులు అధికారులుపట్టించుకోకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో ఆక్రమణలకు అడ్డుచెప్పేవారు లేరు. దీనితో రహదారి ఇరు వైపులా ఆక్రమణలతో కుచించుకుపోయింది. విశాలంగా రహదారులు ప్రస్తుతం ఇరుకు రోడ్లుగా మారిపోయాయి. భూముల విలువ అమాంతం పెరిగిపోవడంతతో ఎక్కడ ఖాళీ స్థలం కనపించినా పాగా వేసేస్తున్నారు. రోడ్లు ఇరుకుగా ఉండటంతో పెద్ద వాహనాలు ఎదురెదురుగా వస్తే తప్పుకునే అవకాశంలేకప్రమాదాలకుగురవుతున్నాయి.వాహనదారులు, ప్రయాణికులు సైతం ప్రమాదాలకు గురవుతున్నారు. అండ్ బీ రోడ్డును ఆక్రమించి శాశ్వతంగా



రేకుల ఇల్లు, భవనాలు నిర్మించారు. ఆర్ అండ్ బి రోడ్డు స్థలం ఆక్రమించి రేకులు షెడ్ నిర్మించినా పట్టించుకునే వారే కరువయ్యారు అధికారులు స్పందించి ఆర్ అండ్ బి రోడ్ల ఆక్రమణలను తొలగించి రోడ్లను పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.

# తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులును కలిసిన కళాకారులు

ప్రజాభూమిప్రతినిది – తిరుపతి

తిరుపతిలో ఉన్నటువంటి కళాకారులందరూ తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనువాసులు ను కలిశారు. తిరుపతిలో ఉన్న కళాకారులు 18 గ్రూపులుగా ఉన్న వారందరూ కూడా ఏకమై బుధవారం రోజున ఎమ్మెల్యే అరణి శ్రీనువాసులు ఆధ్వర్యంలో అందరూ కలవడం రేపు తిరుపతిలో జరగబోయే కార్యక్రమాలన్నీ కూడా కలిసిమెలిసి చేసుకోవడం కొత్త కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది వీటన్నింటినీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మరియు ఈవో సమక్షంలో కొత్త కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతున్నది తిరుపతి కళాకారులు తిరుపతి కళాకారుల కమిటీని జరగబోయే కార్యక్రమంలో అందరూ కలిసిమెలిసి తమ కలలను ప్రదర్శించాలని తిరుపతి ప్రతిష్టను కాపాడేందుకు ప్రతి కళాకారుడు కృషిచేయాలని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు వి. జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు. కళాకారుల ఐక్యత వర్ధిల్లాలి ఈ కార్యక్రమంలో తిరుపతి అధికారుల కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.



# నేడు తొట్టంబేడులో పోషణ మాసోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు :

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం తొట్టంబేడులో పోషణ మాసోత్సవం కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి హాజరవునున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి రూరల్, అర్బన్, తొట్టంబేడు మండలాలకు చెందిన ఐసీడీఎస్ సిబ్బంది, మహిళలు, గ్రామ ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది తొట్టంబేడు ఐసీడీఎస్ కార్యాలయంలో హాజరుకావాలని కోరారు...

# సత్యవేడులో వ్యవసాయ భూముల రిసర్వ్

## -రైతులు సర్వేకు హాజరు కావాలని కోరుతున్న విలేజ్ సర్వేయర్ సతీష్

ప్రజాభూమి ప్రతినిధి–తిరుపతి కలెక్టరేట్: సత్యవేడు మండల కేంద్రంలోనీ వ్యవసాయ భూములకు బుధవారం సర్వేయర్ సతీష్, వీఆర్వో సుధా బృందంతో కలిసి రిసర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా వీఆర్వో సుధా మాట్లాడుతూ రైతులు సర్వే సమయంలో నోటీసుల తారీక్



ప్రకారం వారి వారి వ్యవసాయం పొలం వద్దకు హాజరు కావాలన్నారు. రైతు సర్వే సమయంలో హాజరు కాకపోతే సరిహద్దులు తారుమారయ్యే అవకాశం ఉందన్నారు. సత్యవేడు పట్టణంలోని శివాలయ పరిసర ప్రాంతాల్లో సర్వేను ప్రారంభించి హాజరైన రైతులకు మొదటగా సర్వే పై అవగాహన కల్పించడం జరిగినదన్నారు. ఈ నేపథ్యంలో సర్వేయర్ సతీష్ మీడియాతో మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు వారి డాక్యుమెంట్లతో సహా వారి పొలాల వద్దకు హాజరుకావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, సురేష్, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దులు దాటుతున్న రెండు ఇసుక టిప్పల్లు

## -సీఐ మురళి నాయుడు సూచనలతో టిప్పల్లు స్వాధీనం

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని ఊతుకోట మార్గంలో ఎన్ఎం కండ్రిగ క్రాస్ వద్ద తమిళనాడుకు అక్రమంగా తరలిపోతున్న రెండు ఇసుక టిప్పలను స్థానిక పోలీస్ అధికారులు స్వాధీన పరుచుకోవడం జరిగింది. బుధవారం ఎస్సై రామ స్వామి వివరాలు తెలుపుతూ ఇసుక సరిహద్దులు దాటకుండా కట్టడి




చేయాలన్న ఉద్దేశంతో రెండు బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించామన్నారు. పుత్తూరు డిఎస్పి రవికుమార్ ఆదేశాల మేరకు సీఐ మురళి నాయుడు సూచనల మేరకు మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. ఈ నేపథ్యంలో ఎన్ఎం కండ్రిగ మలుపు వద్ద రెండు టిప్పలను ఆపి తనిఖీ చేయగా ఇసుక బయటపడింది. ఇందుకు సంబంధించి ఎటువంటి రికార్డులు లేకపోవడంతో రెండు ఇసుక టిప్పలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి రాజంపేటకు చెందిన టిప్పర్ల డ్రైవర్లు వెంకటేశులు, రహంతులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మురళి నాయుడు మాట్లాడుతూ స్వాధీనం చేసుకున్న ఇసుక టిప్పల్ల యజమానులు రాజంపేటకు చెందిన రాజారెడ్డి, ప్రభాకర్ రెడ్డిగా గుర్తించినట్టు చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవన్నారు. ఇసుక సరిహద్దులు దాటకుండా నిఘా ఉంచిడం జరిగినదన్నారు.

# అక్రమ వెంచర్‌కు నోటీసులు అందజేసిన మండల ఇంచార్జ్ ఇవోపిఆర్డి!

- బండరాళ్లపై వేసిన అనధికారిక వెంచర్
- డి.ఎల్.డి.వో కార్యాలయానికి పక్కనే వెలసిన అక్రమ వెంచర్!

ప్రజాభూమిప్రతినిధి – తొట్టంబేడు

మండలంలో గత వైసివి ప్రభుత్వంలో భారీగా అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. మండలంలోని శివనాథపాలెం, రామచంద్రాపురం, కన్నలి, సింగమాల, బసవయ్య పాలెం,తొట్టంబేడు పంచాయతీలలో ప్రభుత్వ భూములను గ్రామ కంతాలుగా మార్పులు చేర్పులు చేసి, ఫ్రీ హెూల్డ్ భూములను సైతం వెంచర్ల ఏర్పాటు చేసి,వ్యవసాయ భూములను ల్యాండ్ కన్వర్షన్ చేయకుండానే అక్రమ వెంచర్లను వేయడం జరిగింది.ఇవన్నీ గత




వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో తొట్టంబేడు ఇన్చార్జ్ తాహసిల్దారుగా పనిచేస్తున్నటువంటి ఎర్రమరెడ్డి. సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో రికార్డులను తారుమారు చేయడం జరిగిందని మండలంలో విమర్శలు ఉన్నాయి. ఇందులో భాగంగా తొట్టంబేడు రెవెన్యూ పరిధిలో గ్రామ లెక్కల దాఖలలో సర్వేనెంబర్ 269/4 నందు బీడీ కాలనీ వద్ద 1.50 ఎకరముల విస్తీర్ణంలో సుచిత్ర గార్డెన్ అను పేరిట అనధికారికంగా వేసిన లే–అవుట్‌ను తొలగించవలసిందిగా మండల ఇన్చార్జిఒపిఆర్డి, తొట్టంబేడు పంచాయతీ సెక్రెటరీ భార్గవ్ నోటీసులు అందజేశారు. కొసమెరుపు ఏమిటంటే గత ప్రభుత్వంలో ఈ సుచిత్ర గార్డెన్ ప్రధాన ద్వారము బ్లూ రంగును వేశారు.అయితే కూటమీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రధాన ద్వారాన్ని పసుపు రంగు మార్చడం జరిగింది. పెద్ద పెద్ద బండ రాళ్లు,కొండ గుట్టలు క్వారీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న ఉన్న ప్రదేశంలో పైన బండరాళ్ళను మాత్రమే తొలగించి ఎర్ర మట్టి గ్రావెల్‌తో చదును చేసి పైపైన మెరుగులు వేసి తారు రోడ్లు, అందమైన విద్యుత్ దీపాలు అలంకరించి ఈ సుచిత్ర వెంచర్ ను మెరుగుల దిద్దడం జరిగింది.అయితే ఈ వెంచర్లో ఫ్లాట్ కొన్న వాళ్ళ పరిస్థితి ఏంటి అనేది సందిగ్ధంలో పడింది.కూటమీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలాంటి అవినీతికి అక్రమాలకు, తావివ్వకుండా అడ్డుకట్ట వేస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలో ఈ తాహసిల్దార్ ఆధ్వర్యంలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకొని ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోతున్న సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ప్రజాభూమి



గురువారం , 9 అక్టోబర్, 2025

## నూతనంగా ఏర్పాటైన ఆత్మ కమిటీ ఛైర్మెన్, సభ్యులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే బండారు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – కొత్తపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మన్, సభ్యులుగా నియమితులైన వారందరికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందనలు తెలియజేశారు. కొత్తపేట నియోజకవర్గం ఆత్మ కమిటీ ఛైర్మన్ గా రావులపాలెం మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కంపూడి సీతారామకృష్ణ బాలాజీ, ఆత్మ కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా అంకంపాలెం మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కుడప కృష్ణమూర్తి నియమితులయ్యారు. సభ్యులుగా పొడగట్లపల్లికి చెందిన జనిపిరెడ్డి తాతారావు, రావులపాడుకు చెందిన బొక్కా శ్రీనివాసరావు రావులపాలెంకి చెందిన పసుపులేటి రాధాకృష్ణ, ఈతకోటకు చెందిన మట్టా వెంకటరమణ, వెదిరేశ్వరంకు చెందిన నామాల దుర్గా, లక్ష్మీపోలవరానికి చెందిన చల్లాబత్తుల సత్యవతి, దేవరపల్లి కి చెందిన కట్టా శ్రీనివాసరావు, పొడగట్లపల్లికి చెందిన సకినాల నాగజ్యోతి, అవిడికి చెందిన సూర్యవరపు వీర వెంకటేశ్వరరావు, వాడపాలెంకు చెందిన గని శెట్టి పుల్లయ్య, వానపల్లికి చెందిన దునబోయిన పల్లంరాజు గంటికి చెందిన కొల్లపు సుధీర్, పలివెలకు చెందిన తోట కళ్యాణ చక్రవర్తి, కొత్తపేటకు చెందిన బూసి మరియమ్మ,మోడేకుర్రుకు చెందిన గొలకోటి ఈశ్వరరావు, బిల్లకుర్రుకు చెందిన యెలిశెట్టి శివప్రసాద్, వానపల్లికి చెందిన బల్ల సుధారాణి వెలిచేరుకు చెందిన అంగర శ్రీను, పులిదిండికి చెందిన కుడిపూడి సుబ్బారావు, వాడపల్లికి చెందిన ఏపుగంటి వెంకటేశ్వరరావు, అంకంపాలెంకు చెందిన కరుటూరి శ్యామలాదేవి, పేరవరానికి చెందిన చిటికెన భవాని, పేరవరానికి చెందిన తలారి రమేష్, వద్దిపర్రుకు చెందిన జుజ్జువరపు బుచ్చి వెంకటరాయుడు, ర్యాలికి చెందిన బందెల ప్రసాద్, లొల్ల కు చెందిన కల్లూరి భాస్కరరావు, ఉచ్చిలికి చెందిన మట్టాలక్ష్మి నియమితులయ్యారు. ఎమ్మెల్యే బండారు వీరందరికీ అభినందనలు తెలియజేశారు.తమకు ఈ అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు ఛైర్మన్, సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడికి నిరసన

ప్రజాభూమి,రామచంద్రపురం.




సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడికి నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు.భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై మతోన్మాదుల దాడిని ఖండిస్తూ, బుధవారం రామచంద్రపురం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాలు, దళిత నాయకుల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిల్లి మురళీ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు బి. సిద్ధూ, ఎం. రాము, వెంటపల్లి భీమశంకరం తదితరులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం రాజ్యాంగ విలువలపై దాడి చేసినట్టేఅని దాడికి పాల్పడిన నిందితుడు రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి. అతనిని న్యాయవాద హోదా నుండి భర్తరఫ్ చేయాలని ప్రభుత్వంపై, బార్ కౌన్సిల్‌పై డిమాండ్ చేస్తున్నాం. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.ధర్నాకు ముందుగా నేతలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ, దళిత నాయకులు వెంటపల్లి రామకృష్ణ, పైన సుధాకర్, మైనార్టీ నాయకులు జుల్పి, షఫీ, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాజా రెడ్డి, అంబటి కృష్ణ వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## ఘనంగా వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ పుట్టినరోజు వేడుకలు

### ఐ-క్యాంపు ద్వారా సుమారు 80మంది పేదవారికి సేవలు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆత్రేయపురం – మండలంలో ర్యాలి గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి కి ప్రధాన అనుచరుడు, మాజీ అప్కాస్ డైరెక్టర్, ప్రస్తుతం అంబేద్కర్ కోనసీమ జిల్లా అధికార ప్రతినిధి అయిన కప్పల శ్రీధర్ జన్మదిన వేడుకలు స్వగ్రామంలో



అభిమానులు, కుటుంబ సభ్యులు మధ్య ఘనంగా నిర్వహించారు. అయన జన్మదినం సందర్బంగా ర్యాలి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా రాజమండ్రి వారి బుద్ధుడు కంటి వైద్య నిపుణులు ద్వారా పరీక్షలు నిర్వహించి, సుమారు 80 మందికి పైగా కళ్లజోళ్లు, మందులు ఉచితంగా అందించడం జరిగింది. అదేవిధంగా సుమారు 150 మంది వృద్ధులకు చీరలు, పళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్బంగా మండలంలోని పార్టీ నాయకులు మాట్లాడుతూ విలువలకు, విశ్వాసనీయతకు, నిలువెత్తు నిదర్శనం, ప్రేమ దయ, జాలి కు నిలువెత్తు రూపం, ఆప్యాయత అనురాగాలకు పెట్టింది పేరు, ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ చేయుతనిచ్చే ఆపద్బాంధవుడు కప్పల శ్రీధర్ అని అంతటి గొప్ప మనసున్న వ్యక్తి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, రాజకీయ ప్రయాణంలో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కనుమూరి శ్రీనిరాజు, జడ్పీటీసీ బోనం సాయిబాబు, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ విభాగం జాయింట్ సెక్రటరీ పీఎస్ఆర్ జయపాల్ రెడ్డి ,,ఎక్స్ వాడపల్లి దేవస్థానం మెంబర్ మెర్ల వెంకటేశ్వర్లు, పువ్వుల వరప్రసాద్, యడ్ల రాయుడు, వీరవల్లి సంపతరావు, రాము మిత్తిరెడ్డి చిన్ని , ఉండ్రు నాగరాజు, గూడపాటి రాజేంద్ర, ఇర్లపాటి శాస్త్రి, గూడపాటి శేఖర్, పాలింగి చిట్టిరాజ్, కప్పల దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛఆంధ్ర పురస్కార గ్రహీతలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

### కొత్తపేట ను స్వచ్ఛ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలి

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – ప్రతీ ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు, మంచి ఆహారం ఎంత అవసరమో, మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా అంతే ముఖ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. పరిసరాలనూ పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే స్వచ్ఛాంధ్ర సాధ్యమవుతుందని, స్వచ్ఛాంధ్ర ద్వారానే స్వర్ణాంధ్ర సాకారం అవుతుందని



మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాల గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ స్వచ్ఛ పంచాయతీగా రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, కె.ఎస్ కృష్ణమాచార్యులు, రావులపాలెం డిపో మేనేజర్ వై వి వి ఎమ్ కుమార్ ను జిల్లా స్థాయిలో పురస్కారాలు అందుకున్న కొత్తపేట ఎంపీడీవో నరేష్ కుమార్, కొత్తపేట సీహెచ్సీ డా. జి దుర్గాప్రసాద్, గోపాలపురం గవర్నమెంట్ హోమియో డిస్పెన్సరీ డా.అలుగుల రవి రాజశేఖర్, అవంతి ప్రోజన్ ఫుడ్స్ తరపున చిదంబరం, ఈతకోట ఎన్ఏసీఎల్ ఇండస్ట్రీస్ నుంచి భారతీకుమార్, మడికి ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ సుహాసినీ రాణి, ఆలమూరు జీహెచ్ఎస్ బి.అప్పాజీ, జొన్నాడ అంగన్వాడీ కార్యకర్త గెద్దాడ ఆదిలక్ష్మి, ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు 596 మార్కులు సాధించిన కలవచర్లకు చెందిన విద్యార్థి పి మోహనకృష్ణ, విద్యార్థి సోదరి 590 మార్కులు సాధించిన కావ్యశ్రీ దుర్గలను ఘనంగా సత్కరించారు. స్వచ్ఛ పురస్కారాలను అందుకున్నవారిని మిగిలిన వారు ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది నియోజకవర్గం నుంచి మరిన్ని పురస్కారాలు సాధించాలని అన్నారు. స్వచ్ఛ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రతి గ్రామపంచాయతీ మొదలుకొని ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), గుత్తుల రాంబాబు, కేతా శ్రీను, ఈదాల సత్యనారాయణ మూర్తి, కొప్పిశెట్టి ప్రసాద్, గనిశెట్టి వీరేష్, కుసంపూడి రామకృష్ణంరాజు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లపాలెం -కుయ్యేరు రోడ్డు పనులు చేపట్టాలని విద్యార్థులు మానవహారం.

### ప్లేకార్డులుతో నిరసన, ఆందోళనలు.ప్రభుత్వం స్పందించి వెంటనే పనులు పునః ప్రారంభించాలి.

ప్రజాభూమి,కాజులూరు.



గొల్లపాలెం–కుయ్యేరు ప్రధాన రహదారి పునః నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని,విద్యార్థిని,విద్యార్థులు ఆధ్వర్యంలో గొల్లపాలెంలో కాజులూరు రోడ్డు సెంటర్లో విద్యార్థులు మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇక్కడికి హాజరైన కదలి రాంపండు, మాధవరపు నానాజీ, షాజహాన్,ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష,, కార్యదర్శులు, ఎం.రాజశేఖర్,ఒల్లు రాజబాబు మాట్లాడుతూ గత 2012 నుంచి ఈరోడ్డు పాడైందని,గొల్లపాలెం నుంచి కుయ్యేరు రోడ్లో ఉన్న చేదువాడ పంట కాలవ వంతెన, కాజులూరులో అండ్రంగి డ్రైయిన్ ఈరెండు చోట్ల వంతెనలు పాడై ప్రయాణం కష్ట భరితం అయిందని అన్నారు.గ్రామాల్లో ఉన్న లింకు రోడ్లు పాడైనప్పటికీ గత ప్రభుత్వం ఈ రోడ్లు వేయలేదని, మొదలు పెట్టినప్పటికీ పూర్తి చేయలేదని, కూటమి ప్రభుత్వం అయినా ఈ పనులు పూర్తి చేస్తారని ప్రజలందరూ ఆశించి ఓట్లు వేశారని అన్నారు. నేటికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటినప్పటికీ ఏ పనులు పూర్తి కాలేదన్నారు. ఈరహదారి విషయంలో మంత్రి సుభాష్ ఇచ్చిన హామీ సైతం అమలులోకి రాలేదని అన్నారు.ఈ రోడ్డు బాగాలేని కారణంగా మండలానికి వచ్చే ఉద్యోగులు,ఉపాధ్యాయులు తోపాటు ఇతర పనులు కోసం ప్రజలు అలాగే మండలం నుంచి ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాగే మండలకేంద్రానికి ఆర్టీసీ కను మరుగైందనిఅన్నారు .ఉచిత బస్సు పథకం మహిళలకు దూరమైందని అన్నారు.ఇప్పటికే దశలవారీగా అనేక రూపాల్లో ఈ రోడ్డు కోసం కార్యక్రమాలు చేస్తున్నామని అయినా ప్రభుత్వంలో చలనం లేని కారణంగా ఈరోజు విద్యార్థులతో ఈ మానవహారం నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ తాము కాలేజీకి సైకిల్, స్కూటర్లుపై రావాలంటే వాహనాలు పాడవుతున్నాయని, అలసట ఎక్కువ అవుతుందని వాపోయారు. సంవత్సరాలు తరబడి నిర్లక్ష్యం కొనసాగుతుందని అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరియు వంతెన నిర్మాణాలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులుప్లే కార్డులు చేతబుని నినాదాలు చేసారు.మానవాహారంగా నిలబడి నిరసన వ్యక్తం చేశారు.

## సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి.

### లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ రావు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.




సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి. బుధవారం ఏలేశ్వరం మండలం బద్రవరం గ్రామంలో లిబరేషన్ మహాసభలు విజయవంతం చేయాలని ప్రచారం జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ రావు , జిల్లా కమిటీ సభ్యులు జక్కంపూడి రాజు నాయకత్వంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వారు కార్పోరేట్ – మతతత్వ– మనవాద శక్తులను ప్రతిఘటిద్దాం! సమానత్వం సౌభ్రాతృత్వం ప్రజాస్వామ్యం వర్ధిల్లే ఆధునిక ఆంధ్రప్రదేశ్ ను నిర్మిద్దాం ! అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కూడా పూర్తిగా అమలు చేయటం లేదని వారు అన్నారు.హామీలు అమలు చేయడంలో ఈ ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ఈ జిల్లా లో వనరులు మైనింగ్ మాఫియాలకు, భూమాఫియాలకు అడ్డాగా మారాయిని వారి సందర్భంగా అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి నిధులను పాలకవర్గ పార్టీల నాయకులు స్వాహా చేస్తున్నారని అవినీతి విపరీతంగా పెరిగిందని వారి సందర్భంగా అన్నారు. పీపుల్ సిక్స్ డిమాడ్లను అమలు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోమ్ముకురి ఏలియ , సిల్లా నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఫుడ్ కమిషన్ సభ్యుడు ఈ. లక్ష్మీ రెడ్డి ఆకస్మిక తనిఖీలు

### ఆహార నాణ్యత లోపాలపై హెడ్ మాస్టర్‌కు షోకాజ్ నోటీసు జారీకి ఆదేశాలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు ఈ. లక్ష్మీ రెడ్డి ( ఈ లక్ష్మి రెడ్డి ) బుధవారం తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని కోరుకొండ, గోకవరం, రాజమండ్రి రూరల్ , రాజమండ్రి అర్బన్ మండలాల్లోని పలు సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, ప్రజా ఆహార పంపిణీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కోరుకొండ, గోకవరం, రాజమండ్రి రూరల్ మండలాల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలను, ఆశ్రమ పాఠశాలలు సందర్శించిన ఆయన, అక్కడ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడడం జరిగింది, ఈ సందర్భంగా అందిస్తున్న ఆహార నాణ్యత తగిన ప్రమాణాల్లో లేనట్లు విద్యార్థుల ఫిర్యాదు మేరకు పరిశీలన చేసి, లోపాల్ని గుర్తించారు. ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.

గోకవరం జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం ( మిడ్ డే మీల్స్ ) అమలును పరిశీలించిన ఆయన, పిల్లల నుండి నేరుగా వివరాలు తెలుసుకున్నారు. కూరలు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఇవ్వడం లేదని విద్యార్థులు ఫిర్యాదు చేయడంతో, ఆ పాఠశాల హెడ్ మాస్టర్‌పై షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా ఉన్నతాధికారులను




ఆదేశించారు.తదనంతరం, గోకవరం మండలంలోని గుమ్మళ్ళ దొడ్డి రేషన్ దుకాణాన్ని సందర్శించి బియ్యం నాణ్యత, కోడిగుడ్డు బరువు, ఆహార పదార్థాలు పంపిణీ విధానాలను పరిశీలించారు. అనంతరం ఐసీడీఎస్ అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, శుభ్రత, పిల్లలకు అందించే ఆహారం, రికార్డుల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. సాయంత్రం సమయంలో కోటిపల్లి బస్టాండ్ వద్ద బ్లైండ్ స్కూల్ మరియు బిసి హాస్టల్‌లను కూడా ఆయన సందర్శించారు. అక్కడి వసతులు, ఆహార సదుపాయాలను పరిశీలించి తక్షణం మెరుగులు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

జిల్లాలో ఫుడ్ కమిషన్ సభ్యులు విస్తృత పర్యటన తొలి రోజు సాఫీగా సాగింది. ఈ పర్యటనలో ఇచ్చిన ఆదేశాలు అమలు విషయంలో అన్ని విభాగాధిపతులు ఖచ్చితత్వంతో వ్యవహరించాలని సూచించారు. తొలిరోజు రాజమహేంద్రవరం డివిజన్ లో పర్యటన చేశామని, గురువారం కొవ్వూరు డివిజన్ లో పర్యటన చేయనున్నట్లు తెలిపారు.

ఈ పర్యటనలో డీఎస్వో వి. పార్వతి, బిసి బి. శశాంక, డీఎం గణేష్ కుమార్, ఏఏఎస్వో ఎం. నాగంజనేయులు, ఏజీపీవో ఎం. రంగప్రసాద్, ఫుడ్ సేఫ్టీ అధికారి సుప్రియ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నూతన సంస్కరణలు కోసం పేర్రాజు పంతులు కళాశాలలో అవగాహన



ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురంలో గల కృతి వెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జిఎస్టీ 2.0 లో వచ్చిన నూతన సంస్కరణలు,వాటి ద్వారా ప్రజలు పొందే ప్రయోజనాల్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు తోపాటు ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ఎకనామిక్స్, కామర్స్ విభాగం తరపున ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కె.వి. ఆర్. రాజు పాల్గొని ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ నూతన సంస్కరణల వల్ల ప్రజలకు అనేక రకాల ప్రయోజనాలు చేకూర్తున్నాయని, ధరలు తగ్గడం వల్ల మధ్యతరగతి కుటుంబసభ్యులు అధికంగా లాభాన్ని పొందడానికి అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనగా పోటీల్లో మొదటి స్థానంలో బి. నవ్య, రెండవ స్థానంలో పి. భవాని, మూడో స్థానంలో పి.సాయి రోహిత్ పోటీల్లో గెలుపొందారు. మున్సిపల్ కమిషనర్ రాజు ,కళాశాల ప్రిన్సిపల్ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు ఈసంధర్బంగా అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో జిఎస్టీ వల్ల ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి ఆర్థిక స్వాలంబన తీసుకువచ్చిందనే విషయాలను వివరించారు.

## అగ్ని ప్రమాదం పట్ల మంత్రి సుభాష్ దిగ్బ్రాంతి

ప్రజాభూమి,రామచంద్రపురం.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు . ఈసందర్భంగా ఆయనమృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లాకలెక్టర్ ను ఆదేశించినట్లు పేర్కొన్నారు . ఈ ఘటనకు సంబంధించిన వివరాలు చరవాణి ద్వారా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్న ఆయన తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్లు పేర్కొన్నారు.బాణాసంచా తయారీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సుభాష్ హితవు పలికారు.అనుమతులు లేని బాణాసంచా తయారీదారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి సుభాష్ ఈసంధర్బంగా పేర్కొన్నారు.మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందనిఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి సుభాష్ కార్యాలయం విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## జెవిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం

### ప్రారంభించిన వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరి,బదిరెడ్డి గోవింద్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం పట్టణంలో జెవిఆర్ ట్రస్ట్ అధినేతలు జువ్విన వీర్రాజు వీర్రాఘవమ్మల ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా దేవి మండపం వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరి,రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ చేతుల మీదుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదానం చేపడుతున్నామని నిర్వాహకులు అన్నారు.దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా జెవిఆర్ ట్రస్ట్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని జువ్విన వీరాజు,వీరరాఘవమ్మ తెలిపారు.భక్తులు భారీ సంఖ్యలో ఈ అన్నదానంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శిడగం వెంకటేశ్వరరావు,సుంకర రాంబాబు,కర్రోతు రాంబాబు,సఖిరెడ్డి బుజ్జి,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677